



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

పెట్టుబడుల ఆకర్షణే ప్రభుత్వం ఫోకస్

హైదరాబాద్ మెట్రోకు గ్రేట్ ప్లేస్ టు వర్క్‌గా గుర్తింపు

సవాళ్ల నేపథ్యంలో గ్రేట్ బ్రిటన్ ఎన్నికలు (లోపలపేజీలో)

సంపుటి 07, సంచిక: 197 | మంగళవారం | 18-06-2024 | ఖమ్మం | Published from: Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar | పేజీలు: 8+8 | వెల రూ. 5.00



## వాయనాడ్ బరిలో ప్రియాంక

ఈ స్థానంలో ఎంపి పదవికి రాజీనామా చేయనున్న రాహుల్

కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే వెల్లడి

**న్యూఢిల్లీ :** వాయనాడ్ నుండి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా పోటీ చేయనున్నారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కేరళలోని వాయనాడ్, ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ నియోజకవర్గాల నుండి కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ గెలుపొందారు. రెండిట్లో ఒకస్థానాన్ని వదులకోవాల్సిన పరిస్థితి నేపథ్యంలో వాయనాడ్ స్థానానికి రాహుల్‌గాంధీ రాజీనామా చేస్తారని, అక్కడి నుండి ఉప ఎన్నికలో ఆయన సోదరి ప్రియాంక పోటీ చేస్తుందని ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే ప్రకటించారు. ఢిల్లీలోని మల్లిఖార్జున ఖర్గే నివాసంలో ఆయనతో పాటు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకురాలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏ స్థానం వదులుకోవాలనే అంశంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ తరువాయి 2లో

# రెండు రైళ్లు ఢీ

## 15 మంది మృత్యువాత, మరో 60 మందికి గాయాలు

పశ్చిమ బెంగాల్‌లో కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్‌ను వెనుకనుంచి ఢీకొట్టిన గూడ్స్ రైలు

పట్టాలు తప్పిన మూడు ఎక్స్‌ప్రెస్ రైలు బోగీలు

అమాంతం గాలిలోకి లేచిన బోగీ





**న్యూజల్‌పైగురి/కోల్‌కతా :** పశ్చిమబెంగాల్‌లో ఘోర రైలు ప్రమాదం జరిగింది. డార్జిలింగ్ జిల్లాలో సోమవారం ఉదయం సీల్దా–కంచన్ జంగ్ ఎక్స్‌ప్రెస్‌ను ఓ గూడ్స్ రైలు ఢీకొట్టింది. దీంతో ఎక్స్‌ప్రెస్‌కు చెందిన వెనుకబోగీలు మూడు పట్టాలు తప్పాయి. ఒక బోగీ అమాంతం గాలిలోకి లేచింది. ఈ ఘటనలో15 మంది ప్రయాణికులు మృత్యువాత పడ్డారు. మరో 60 మందికి గాయాలైనట్లు అధికారులు పేర్కొన్నారు. అయితే మృతుల సంఖ్య పెరిగే అవకాశముంది. బోగీలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు స్థానిలతో పాటు కేంద్ర, రాష్ట్రాలకు చెందిన బహుళ ఏజెన్సీలు కలిసి యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టారన్నారు. మృతుల్లో గూడ్స్ రైలుకు చెందిన పైలట్, కో పైలట్, ప్రయాణికుల రైలుకు చెందిన గార్డ్ కూడా ఉన్నట్లు ఓ సీనియర్ రైల్వే అధికారి పేర్కొన్నారు. క్షతాగ్రతులకు ఉత్తర బెంగాల్ వైద్య కాలేజీ, ఆసుపత్రికి తలించినట్లు పోలీసులు పేర్కొన్నారు. అసోంలోని సిల్చార్ నుంచి కోల్‌కతాలోని సీల్దాకు బయల్దేరిన కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్ మధ్యలో న్యూజల్‌పాయ్‌గురి వద్ద ఆగింది. అక్కడి నుంచి బయల్దేరిన కాసేపటికే రంగపాని స్టేషన్ సమీపంలో ఎక్స్‌ప్రెస్‌ను వెనుక నుంచి ఓ గూడ్స్ రైలు బలంగా ఢీకొట్టింది. దీంతో గూడ్స్ రైలు బోగీలు చెల్లాచెదురుగా పడిపోగా, ఎక్స్‌ప్రైస్ రైలు రెండు బోగీలు పట్టాలు తప్పాయి. ఓ బోగీ ఏకంగా గాల్లోకి లేచింది. ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలపై ఉండగానే గూడ్స్ రైలు వెనుక నుంచి వచ్చి ఢీకొట్టినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలినట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. సిగ్నల్ జంప్ కారణంగానే తరువాయి 2లో

### మోదీ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రైలు ప్రమాదాలు : రాహుల్

**న్యూఢిల్లీ :** పశ్చిమ బెంగాల్‌లో కంచన్ జంగ్ రైలు ప్రమాదంపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ సోమవారం స్పందించారు. ఈ రైలు ప్రమాదంలో చాలా మంది మరణించారనే వార్త తనను కలచి వేసిందన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని చెప్పారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. బాధిత కుటుంబాలకు పూర్తి స్థాయిలో నష్ట పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన డిమాండ చేశారు. రైలు ప్రమాద ఘటన స్థలంలో సహాయక చర్యలు చేపట్టాలని తరువాయి 2లో

## ఛత్తీస్‌గఢ్ విద్యుత్తుతో రూ.6 వేలకోట్ల నష్టం


2017–2022 వరకు పడిన అదనపు భారం రూ.2083 కోట్లు

వడ్డించిన ఛార్జీలతో దాదాపు రూ.3110 కోట్ల అదనపు భారం

ఇప్పటివరకు చెల్లించింది రూ.7719 కోట్లు.. కేవలం రూ.1081 కోట్ల బకాయిలున్నాయంటున్న తెలంగాణ

రూ.1715 కోట్ల ఇవ్వాలంటున్న చెప్పిన ఛత్తీస్‌గఢ్ విద్యుత్తు సంస్థలు

ప్రజాపక్షం / హైదరాబాద్



ఛత్తీస్‌గడ్ విద్యుత్తుతో తెలంగాణ విద్యుత్తు సంస్థలు అంచనాలకు మించినంత నష్టపోయాయి. ఛత్తీస్‌గడ్ నుంచి విద్యుత్ కొనుగోలు ఒప్పందం ప్రకారం ఒక్కయూనిట్ ధర రూ.3.90 మాత్రమే అని చెబుతున్నప్పటికీ ఈ విద్యుత్తు కొనుగోలుతో రాష్ట్ర విద్యుత్తు సంస్థల నడ్డి విరిగినంత పనైంది. ఛత్తీస్‌గడ్ నుంచి ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్ర కొనుగోలు చేసిన విద్యుత్తు 17,996 మిలియన్ యూనిట్లు. ఇప్పటివరకు చేసిన చెల్లింపులు రూ.7719 కోట్లు. ఛత్తీస్‌గడ్‌కు చెల్లించాల్సిన బకాయిలు రూ.1081 కోట్లు. ట్రాన్స్‌మిషన్ లైన్ ఛార్జీలు రూ.1362 కోట్లు.ఇవన్నీ లెక్కిస్తే ఒక్కో యూనిట్‌కు రూ.5.64 ఖర్చయింది. ఈ లెక్కల ప్రకారం రేటుకంటే వడ్డించిన ఛార్జీలతో దాదాపు రూ.3110 కోట్లు అదనపు భారం పడినట్లయిందని రాష్ట్ర ప్రభుత్వశాఖ అధికారుల సమాచా రం. అధికారుల సమాచారం ప్రకారం విద్యుత్ కొనుగోలు అనంతరం చెల్లించాల్సిన బకాయిల విషయంలోనూ రెండు రాష్ట్రాల మధ్య వివాదం ఇంకా తేలలేదు. కేవలం రూ.1081 కోట్ల బకాయిలున్నట్లు తెలంగాణ రాష్ట్రం చెబుతోంది. రూ.1715 కోట్లు బకాయిలున్నట్లు ఛత్తీస్‌గఢ్ విద్యుత్తు సంస్థలు లెక్కలు చూపుతున్నాయి. బకాయిల వివాదంపై ఛత్తీస్‌గఢ్ ఎలక్రిసిటీ అప్పీలేట్ ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేసింది. ఛత్తీస్‌గఢ్ విద్యుత్తు 2017 చివరి నుంచి అందుబాటులోకి వచ్చింది. ముందునుంచీ అరకొరగానే సరఫరా అయింది. ఎన్నడూ వెయ్యి మెగావాట్లు సాఫీగా రాలేదు. అక్కడి నుంచి ఆశించిన సరఫరా తగ్గిపోవటంతో తెలంగాణ డిస్కంలు బహిరంగ మా ర్కెట్లో విద్యుత్తు కొనుగోలు చేయాల్సి వచ్చింది. దీంతో 2017 నుంచి 2022 వరకు పడిన అదనపు భారం రూ.2083 కోట్లు. 2022 ఏప్రిల్ నుంచి ఈ విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. మరోవైపు ఛత్తీస్‌గడ్ నుంచి విద్యుత్తును తెచ్చుకునేందుకు పవర్ గ్రిడ్‌కార్పొరేషన్ (పిజిసిఐఎల్)తో 1000 మెగావాట్ల విద్యుత్తు సరఫరాకు కారిడార్ బుక్ చేసుకోవాల్సి వచ్చింది. ఈ కారిడార్ కూడా విద్యుత్తు సంస్థల కొంప ముంచింది. బుకింగ్ ఒప్పందం ప్రకారం విద్యుత్తు తెచ్చుకున్నా తెచ్చుకోకపోయినా పిజిసిఐఎల్‌కు సరఫరా ఛార్జీలు కట్టాల్సిందే. ఈ లెక్కన వాడుకోకపోయినా కట్టిన అదనపు ఛార్జీలు రూ.638 కోట్లు. దీనికి తోడు గత ప్రభుత్వం నిర్వాకంతో కారిడార్ల బుకింగ్‌తో అదనపు నష్టం వాటిల్లింది. కేవలం1000 మెగావాట్ల తరువాయి 2లో



### భారీగా ఐపిఎస్‌ల బదిలీ 02

28 మందికి స్థానచలనం

## గుడిసెవాసులకు పట్టాలు ఇవ్వాలి



మంత్రి పొంగులేటిని కలిసిన సిపిఐ బృందం

ప్రభుత్వ భూమిని కబ్జాచేసేందుకు రియల్టర్ల యత్నం

పోలీసులు, రెవెన్యూ అధికారులు కుమ్మక్కు

ప్రజాపక్షం/హైదరాబాద్:

ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి నేతృత్వంలో సిపిఐ నాయకులు సోమవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, కుంట్లూరు రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 215నుండి 224లో సుమారు 100 ఎకరాలు 40 సంవత్సరాల నుండి ఖాళీగా ఉన్న భూదాన భూమిలో గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలోనే 20వేల మంది ఇండ్లు లేని నిరుపేదలు సుమారు 8వేల గుడిసెలు వేసుకొని నివా సం ఉంటున్నారన్నారు. వర్షానికి, ఎండను సైతం లెక్కచేయకుండా పిల్లాపాపలతో జీవిస్తున్నారని చెప్పారు. పిల్లలు స్థానిక స్కూల్‌కు వెళ్తున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రైవేట్ రియల్ తరువాయి 2లో



### బిఆర్‌ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతగా కెఆర్ సురేష్‌రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్

బిఆర్‌ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకునిగా రాజ్యసభ సభ్యుడు కె.ఆర్ సురేష్ రెడ్డిని బిఆర్‌ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నియమించారు. ఈ మేరకు నియామక పత్రాన్ని సురేష్ రెడ్డికి కెసిఆర్ సోమవారం అందజేశారు.ఇది వరకు బిఆర్‌ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కె.కేశవరావుఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఆ పదవిలో రాజ్యసభ సభ్యుడు కె.ఆర్.సురేష్‌రెడ్డిని నియమించారు. లోక్‌సభ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ ఒక్క ఎంపి సీటును కూడా గెలుపొందలేదు. దీంతో లోక్‌సభలో బిఆర్‌ఎస్‌కు ప్రతినిధ్యం లేకుండా పోయింది.



## ఆర్‌టిసి సిబ్బందికి సిఎం ప్రశంస

కరీంనగర్ బస్టాండ్‌లో మహిళ ప్రసవం

ఆ వార్త చూసి 'ఎక్స్' వేదికగా స్పందించిన రేవంత్

ట్రాఫిక్ కానిస్టేబుల్ సురేష్‌కూ అభినందన

ప్రజాపక్షం/హైదరాబాద్

కరీంనగర్ బస్టాండ్‌లో గర్భిణీకి కాన్పు చేసిన ఆర్టీసీ మహిళా సిబ్బందిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశంసించారు. చీరలు అడ్డుగా కట్టి ప్రసవానికి సహాయం చేశారన్న వార్తలు చూసిన సిఎం.. సకాలంలో స్పందించడం వల్లే తల్లీబిడ్డలు క్షేమంగా ఉన్నారని తెలిపారు. విధి నిర్వహణలోనూ ఇలాగే మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ ఘటనకు సంబంధించి పత్రికల్లో వచ్చిన వార్త చూసి ముఖ్యమంత్రి 'ఎక్స్'(ట్విట్టర్) వేదికగా స్పందించారు. కాగా, ఊరికి వెళ్దామని కరీంనగర్ బస్టాండ్కు వచ్చిన గర్భిణీకి ఉన్నట్టుండి పురిటి నొప్పులు మొదలయ్యాయి. అది గమనించిన ఆర్టీసీ మహిళా సిబ్బంది వెంటనే చీరలను అడ్డుపెట్టి ఆమెకు ప్రసవం చేశారు. 108 వాహనం వచ్చేలోపే సాధారణ ప్రసవం చేసి తల్లి, బిడ్డను ఆసుపత్రికి తరలించారు. దీంతో వీరిపై ప్రశంసల జల్లు కురుస్తోంది. కాగా రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో ఆదివారం యుపిఎస్‌సి ప్రిలిమ్స్ పరీక్ష రాసిన ఓయువతని సమయానికి పరీక్ష కేంద్రానికి చేర్చిన ట్రాఫిక్ కానిస్టేబుల్ సురేష్‌ను ముఖ్యమంత్రి తరువాయి 2లో

## ఉద్యోగుల పంపిణీలో కొత్త నిర్ణయాల్లేవ్



తెలంగాణకు ఎపి ఉద్యోగులు వస్తున్నారని తప్పుడు ప్రచారం

ఎపి భవనాలు, విభజన చట్టంలోని అంశాలపై నివేదిక ఇవ్వండి

ఆర్థిక శాఖకు సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు

ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఉద్యోగుల పంపిణీకి సంబంధించి ప్రభుత్వం కొత్త నిర్ణయాలు తీసుకోలేదు. ఎపి నుంచి ఉద్యోగులు తెలంగాణ రాష్ట్రానికి వస్తున్నట్టు జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని ఉద్యోగ సంఘాలను ప్రభుత్వం అప్రమత్తం చేసింది. రాష్ట్రం ఏర్పడిన ఏడాది రెండేళ్లలోనే ఉద్యోగుల పంపిణీ ప్రక్రియ దాదాపుగా కొలిక్కి వచ్చింది. పదేళ్ల ఉమ్మడి రాజధాని గడువు ముగిసి, జూన్ 2 నుంచి హైదరాబాద్ కేవలం తెలంగాణ రాష్ట్రానికి రాజధానిగా ఉన్నందున ఇప్పటి వరకు ఎపికి కేటాయించిన ఆఫీ సులు, భవనాలతో పాటు విభాగాల వారీగా విభజన చట్టంలోని అన్ని అంశాలపై ప్రత్యేక నివేదిక ఇవ్వాలని ఆర్థిక శాఖను ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. పెండిం గ్‌లో ఉన్న అంశాలపై తదుపరి చర్చలు, సమావేశాలేవీ జరగలేదని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. ఉద్యోగ విభజన సమయంలో ఆప్షన్లు, పోస్టుల లభ్యత ఆధారంగా తెలంగాణ స్థానికత ఉన్న ఉద్యోగులు కొందరు, ఎపికి ఆంధ్రప్రదేశ్ స్థానికత ఉన్న ఉద్యోగులు కొందరు తెలంగాణకు కేటాయించారు. వైద్య అవసరాలు, భార్యభర్తలు ఉద్యోగాలు చేయడం, పిల్లల చదువులు, సొంత ఇల్లు ఉన్నాయనే కారణాలతో కొందరు ఉద్యోగులు ఈ పంపిణీ జరిగిన తీరుతో ఇబ్బందులు పడ్డారు. అయితే మానవీయ కోణంలో తమ బాధను అర్థం చేసుకోవాలని పలుమార్లు వారు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. అలాగే ఎపికి వెళ్లేందుకు తమకు అవకాశం ఇవ్వాలని కోరుతూ తెలంగాణకు పంపిణీ అయిన 1369 మంది ఉద్యోగులు తమంతట తాము గా సమ్మతి తరువాయి 2లో

## టియుడబ్ల్యుజె మహాసభలకు ఖమ్మం ముస్తాబు

ప్రజాపక్షం/ఖమ్మం :




తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టియుడబ్ల్యుజె (ఐజెయు) రాష్ట్ర మూడవ మహాసభలకు ఖమ్మం ముస్తాబైంది. దాదాపు 20 ఏళ్ల తర్వాత ఖమ్మం నగరం రాష్ట్ర మహాసభలకు అతిథ్యమి వ్వనుంది. రాష్ట్ర మూడవ మహాసభలు ఈనెల 19, 20 తేదీల్లో ఖమ్మంలో అమర్‌నాథ్ ప్రాంగణంలో జరగనున్న విషయం విధితమే. మహాసభల ప్రారంభానికి ముందు మంగళవారం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరగనుంది. సమావేశానికి ముఖ్య అతిథిగా మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, ఐజెయు పూర్వ అధ్యక్షులు దేవులపల్లి అమర్, బల్విందర్‌సింగ్ జమ్ము, స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎస్‌ఎన్ సిన్హా, జాతీయ కార్యదర్శులు వై. నరేందర్‌రెడ్డి, సోమ సుందర్, కల్లూరి సత్య నారాయణ, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు నగునూరి శేఖర్, విరహత్ అలీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాంనారాయణ హాజరు కానున్నారు. ఈనెల 19న ప్రారం భమయ్యే మహాసభలను రాష్ట్ర సమాచార, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించ నుండగా తరువాయి 2లో



## భక్తి శ్రద్ధలతో బక్రీద్ 03

రాష్ట్రవ్యాప్తంగా ఈద్గా, దర్గాల్లో ప్రార్థనలు

## తప్పుడు ప్రచారం చేస్తే లీగల్ చర్యలు

మాజీ మంత్రి హరీశ్‌రావు హెచ్చరిక

నిరుద్యోగ సమస్యలు పరిష్కరించండి

ప్రజాపక్షం/హైదరాబాద్




తాను బిజెపి,కాంగ్రెస్‌లో చేరుతున్నట్టు యూట్యూబ్‌లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, మరోసారి ఇటువంటి ప్రచారం చేస్తే లీగల్‌గా చర్యలు తీసుకుంటామని బిఆర్‌ఎస్ మాజీ మంత్రి తన్నీర్ హరీశ్‌రావు హెచ్చరించారు. వచ్చే ఆరు నెలల్లో రెండు లక్షల ఉద్యోగ నియామక ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే జాబ్ కేలండర్‌ను విడుదల చేయాలని, పరీక్షకు పరీక్షకు మధ్య రెండు నెలలు సమయం ఉండాలని, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు మధుసూదనచారి, తరువాయి 2లో

## పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో మంగోలియా ప్రతిపక్ష నేత హత్య

**ఉలన్‌బటార్:** మంగోలియా పార్లమెంటుకు జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో ఆ దేశ ప్రతి పక్ష నాయకుడొకరు హతులయ్యారు. డెమొక్రటిక్ పార్టీ సభ్యులు సెంట్రల్ మంగోలియా లోని శాంతసం గవర్నర్‌గా పనిచేస్తున్న బయాన్ముఖ్ ఆదివారం నాడు హత్యకు గురయ్యారు. దుండగులు ఆయనను రాత్రి 10గంటల సమయంలో విపరీతంగా కొట్టి హింసించి చంపారని డెమొక్రటిక్ పార్టీ ఒక ప్రకటనలో పేర్కొంది. మంగోలియాలో అధికారంలో ఉన్న పీపుల్స్‌పార్టీ కార్యకర్తలే ఆయన హత్యకు కారణమని హంతకులను పట్టి అరెస్ట్ చేయాలని డెమొక్రటిక్ పార్టీ డిమాండ్ చేసింది. ఈనెల28వ తేదీన మంగోలియా పార్లమెంటుకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఫ్రాన్స్ దేశంకంటే మూడురెట్లు పెద్దదైన మంగోలియాలో జనాభా మాత్రం 3.5మిలియన్లమందే ఉన్నారు. ప్రజాస్వామ్యదేశంగా పిలిచే మంగోలియాలో ఎన్నికల హింస చాలా అరుదుగా జరుగుతుంది. చైనా, రష్యా దేశాల మధ్య ఇరుక్కుపోయినట్టుగా ఉండే భూభాగంలో ఉన్న స్వతంత్రదేశం మంగోలియా. దేశంలో శాంతిభద్రతలు రోజురోజుకూ క్షీణిస్తున్నాయని అవినీతి కూడా ఈ ప్రభుత్వ హయాంలో విపరీతంగా పెరిగిందని తీవ్ర విమర్శలు వస్తున్న తరుణంలో ఈ హత్య జరిగింది.

## బలూచిస్థాన్‌లో 5గురు పోలీసులు మృతి

**లాస్బెలా :** పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ రాష్ట్రంలో సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో 5గురు పోలీసులు దుర్మరణం చెందారు. క్వెట్టా–కరాచీ జాతీయ రహదారిపై లాస్బెలా వద్ద ఎదురుగా వస్తున్న ఒక కారు పోలీసు వ్యాన్‌ను ఢీకొట్టింది. వ్యాన్‌లో ప్రయాణిస్తున్న ఐదుగురు పోలీసులు మరణించారు. మరో ఇద్దరు పోలీసులు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఉథల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగిందని సీనియర్ పోలీసు సూపరింటెండెంట్ కెప్టెన్ నవీద్‌అలమ్ చెప్పారు. కారు ఢీకున్న వెంటనే పోలీసు వ్యాన్ పల్టీలు కొట్టడంతో ముగ్గురు పోలీసులు అక్కడికక్కడే మరణించారు. మరో ఇద్దరు ఆసుపత్రిలో మరణించారు. వీరి మరణంపట్ల బలూచిస్థాన్ సిఎం సర్‌ఫ్రాజ్ బుగ్తి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

## దక్షిణచైనాలో వరదలు..వేలాదిమంది తరలింపు

**బీజింగ్ :** దక్షిణ చైనాలో మళ్లీ భారీ వర్షాలు, వరదలు పోటెత్తాయి. ఆగ్నేయ చైనా ప్రాంతంనుండి వేలాదిమందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. గడచిన శని, ఆదివారాలలో ప్రారంభమైన భారీ వర్షాలుతో డ్యామ్‌లలో నీటి మట్టాలు భారీగా పెరిగాయి. వరదలు మొదలయ్యాయి. అనేకచోట్ల కొండచరియలు, మట్టిపెళ్లలు విరిగిపడ్డాయి. ప్రభుత్వ మీడియా సోమవారం ఈ మేరకు ఒక ప్రకటన చేసింది. శనివారంనుండి ఇప్పటిదాకా 35,000మంది సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు ప్రభుత్వ సిసిటివి బ్రాడ్‌కాస్టర్ చెప్పారు. అతిపెద్దదైన హాన్ నదీ పరీవాహక ప్రాంతంలో 25నీటినిల్వ ప్రాంతాలనుండి ప్రజలను తరలించారు. రిజర్వాయర్లలో భారీగా నీటిమట్టాలు పెరిగాయని చైనా జలవనరుల మంత్రిత్వశాఖ ప్రకటించింది. ఆర్థికంగా శక్తివంతమైన గాంగ్‌డాంగ్ రాష్ట్రంలో 12.70 కోట్లమంది నివసిస్తున్నారు. ఈ రాష్ట్రంలో రిజర్వాయర్లవద్ద నీరు ప్రమాదస్థాయిని దాటింది. లక్షా 30వేల కుటుంబాలకు విద్యుత్‌సరఫరా లేదు. కొన్ని ప్రాంతాలు పట్టణాలు, గ్రామాలతో సంబంధాలు తెగిపోయాయి. నైరుతి ఫుజియాన్ లోని షాంఘాంగ్ కౌంటీలో రికార్డు స్థాయిలో 375 మి.మీలవర్షపాతం 24గంటల్లో నమోదైంది.

**కాలిఫోర్నియాలో కార్చిచ్చు:** ఇదిలా ఉండగా కాలిఫోర్నియాలో కార్చిర్చు రేగింది. మరోవైపు దక్షిణ అమెరికాలోని పశ్చిమ ప్రాంతదేశం పెరూలో ఆదివారం 6.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. కాలిఫోర్నియాలో 1,200 ఎకరాల్లో కార్చిచ్చు రేగడంతో ప్రజలు ఆ ప్రాంతాలు వదిలి వెళ్ళిపోయారు. విపరీతమైన గాలులకారణంగా వీటిని అదుపు చేయడం సాధ్యం కావడం లేదు.70 అగ్నిమాక దళ వాహనాలు, 400 మంది సిబ్బంది ఈ కార్చిచ్చుతో పోరాటం చేస్తున్నారు. కాలిఫోర్నియాకు వాయువ్యంగా 60 మైళ్ళ దూరంలో ఈ కార్చిచ్చురేగింది.

# ఇక రోజూ యుద్ధ విరామం, ట్రక్కులకు అనుమతి

**టెల్‌అవీవ్ :** బక్రీద్ పర్వదినం సందర్భంగా ఇజ్రాయిల్ ప్రభుత్వం ఒక కొత్త నిర్ణయం తీసుకుంది. ఇకమీదట రోజూ యుద్ధంలో విరామం కొనసాగుతుంది ఈ విరామ సమయంలో పాలస్తినాప్రజలకు అవసరమైన ఆహారం గాజాలోకి పంపేందుకు ట్రక్కులను లోనికి అనుమతిస్తారు. ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజిమన్ నేతన్యాహూ సోమవారం ఈ ప్రకటర చేశారు. అమెరికా అధ్యక్షుడు బైడెన్ ఈ నిర్ణయాన్ని ఆహ్వానించారు. అభినందనలు తెలియజేశారు. ఒకవైపు ముస్లిం ప్రపంచం బక్రీద్ పర్వదినం చేసుకుంటుండగా పాలస్తినాలో ఘోరమైన దారుణ ఆకలి, కరువు పరిస్థితులు నెలకుని ఉండటంతో ఈసారి హాజ్ యాత్రకు వచ్చిన లక్షలాది మంది భక్తులు పాలస్తినా ప్రజల మేలుకోసం ప్రార్థనలు చేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎంత ఒత్తిడి ఉన్నప్పటికీ, అమెరికా వంటి దేశాల నుండి వత్తిడి వచ్చినప్పటికీ గాజాలో బాంబు దాడులు కొనసాగించాల్సిందేననీ, హమాస్‌ను సంపూర్ణంగా తుడిచిపెట్టాల్సిందేననీ ఇజ్రాయిల్ ఆర్థికమంత్రి బెజ్నెల్ స్మోట్రిక్, జాతీయ భద్రతా మంత్రి ఇతమర్ బెన్‌విర్ డిమాండ్ చేశారు. దీంతోపాటు కొత్తగా మళ్ళీ వార్ క్యాబినెట్ ఏర్పాటు చేయాలనికూడా వారు డిమాండ్ చేశారు.





### వివాదాస్పద వార్ క్యాబినెట్‌ను రద్దు

ఇటీవలికాలంలో తీవ్ర వివాదాలు, సంఘర్షణల్లో మునిగితేలుతున్న ఇజ్రాయిల్ వార్ క్యాబినెట్‌ను ఆ దేశ ప్రధానమంత్రి బెంజిమన్ నేతన్యాహూ రద్దు చేశారు. ఇజ్రాయిల్‌లో అత్యంత శక్తిమంతుడైన, సీనియన్ రాజకీయ నాయకుడు, మాజీ ఆర్మీ జనరల్, మాజీ స్పీకర్, మాజీ ప్రధానమంత్రి (ప్రత్యామ్నాయ) బెన్నీ గంజ్ వార్ క్యాబినెట్ నుండి వైదొలగడంతో ఇక వార్ క్యాబినెట్ అవసరంలేదని నిర్ణయించుకున్న ప్రధానమంత్రి నేతన్యాహూ దానిని సోమవారంనాడు యుద్ధ ప్రాతిపదికపై రద్దు చేశారు. మొత్తం ఆరుగురు సభ్యులతో కూడిన ఈ వార్ క్యాబినెట్ పరస్పర విభేదాలతోఘర్షణలకునిలయంగామారింది. నేతన్యాహూ ఏకఛత్రాధిపత్యానికి తలపోటుగా మారింది. మధ్యేవాద రాజకీయ నాయకుడైన బెన్నీ గంజ్ రాజీనామాతో పచ్చి మితవాద భావాలున్న నేతన్యాహూపార్టీ నేతలు కొత్తగా మళ్ళీవార్‌క్యాబినెట్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

### పాలస్తినా జర్నలిస్టు మృతి

ఇజ్రాయిల్ సోమవారం జరిపిన దాడుల్లో పాలస్తినా జర్నలిస్టు మహ్మద్ క్వాస్సెమ్ మరణించినట్లు పాలస్తినా ప్రభుత్వం ప్రకటించింది. డిజిటల్ ఆన్‌లైన్ పబ్లికేషన్ విభాగంలో ఆయన పనిచేస్తున్నారు.

ఐతే ఆయన ఏ ప్రాంతంలో జరిగిన దాడుల్లో మరణించారనే విషయాన్ని పాలస్తినా ప్రకటించలేదు. దీంతో గత ఏడాది అక్టోబరు 30 నుండి ఇప్పటివరకూ ఇజ్రాయిల్ యుద్ధంలో మరణించిన జర్నలిస్టుల సంఖ్య 151కి చేరుకుంది. ఈ యుద్ధంలో ఇప్పటివరకూ 37, 337 మంది ప్రజలు మరణించారు. 82,500 మంది గాయపడ్డారు. వందలాదిమంది హెల్త్ వర్కర్లు మరణించారు.

# జర్నలిస్టు ముసుగులో సిఐఎ ఏజంట్

## 26న రష్యా విచారణ






**మాస్కో :** జర్నలిజం ముసుగులో గూఢచారి కార్యకలాపాలు నిర్వహిస్తున్నాడన్న ఆరోపణలపై రష్యా అరెస్టు చేసిన అమెరికా జర్నలిస్టుపై ఈనెల 26న రహస్య విచారణ ప్రారంభం కానున్నది. నేరారోపణ రుజువైతే ఆ జర్నలిస్టుకు 20 ఏళ్ళు జైలు శిక్ష పదే అవకాశాలు ఉన్నాయి. 'న్యూస్ అండ్ వరల్డ్ రిపోర్ట్' కు జర్నలిస్టుగా రష్యాలో పనిచేసిన నికొలస్ డెనిలోఫ్ అనే జర్నలిస్టును దాదాపు 38 ఏళ్ళక్రితం రష్యా గూఢచారి సంస్థ కెజిబి అరెస్టు చేసిన తర్వాత రష్యాలో అరెస్టైన మొదటి జర్నలిస్టు ఇతడే. ఎవాన్ గెర్ష్‌కోవిచ్ (32) 'వాల్‌స్ట్రీట్ జర్నల్' జర్నలిస్టుగా రష్యాలో ప్రవేశించాడు. మాస్కోకు తూర్పున 2000 కి.మీ దూరంలో ఉన్న ఎకటరిన్‌బర్గ్ నగరంలో పర్యటించి అనుమతి లేకుండా రిపోర్టింగ్ పేరుతో సమాచాం సేకరిచాడరన్న ఆరోపణలపై రష్యా ఫెడరల్ సెక్యూరిటీ సర్వీసెస్ 2023 మార్చి 29న ఎవాన్ గెర్ష్‌కోవిచ్‌ను అరెస్టు చేసింది. అమెరికా–రష్యా మధ్య ఎంత దారుణమైన స్థాయిలో ప్రచ్ఛన్నయుద్ధ సమయంలో కూడా వాగ్వాదాలు జరిగినప్పుడు కూడా ఈ విధంగా గడచిన 70 ఏళ్ళలో అమెరికా జర్నలిస్టును రష్యా ప్రభుత్వం అరెస్టు చేసిన ఘటనలు చాలా తక్కువ. కనీస సౌకర్యాలు కూడా లేని అత్యంత దారుణమైన పరిస్థితుల్లో ఉండే క్రూరమైన లెఫోర్టోవా జైలులో గెర్ష్‌కోవిచ్‌ను బంధించి ఉంచారని వాల్‌స్ట్రీట్ జర్నల్ విమర్శించింది. ఖైదీలను ఇచ్చిపుచ్చుకునే ప్రక్రియలో భాగంగా గెర్ష్‌కోవిచ్‌ను విడుదల చేస్తామని, తాను అతడిని కలుస్తాననీ రష్యా అధ్యక్షుడు వ్లదిమీర్ పుతిన్ గడచిన ఫిబ్రవరిలోనే చెప్పారు. స్వెర్డ్లోవోస్క్ ప్రాంతలో యుద్ధ ట్యాంకులు తయారు చేసే నిపుణులు ఉరల్ వగోన్‌జావొద్ నుండి రహస్యంగా సమాచారం సేకరించాడని గెర్ష్‌కోవిచ్‌పై రష్యా ఫెడరల్ సెక్యూరిటీ సర్వీసెస్ అధికారులు కేసు పెట్టారు. ఐతే తమ జర్నలిస్టును అక్రమంగా, అమానుషంగా నిర్భంధించారని అమెరికా విదేశాంగమంత్రి ఆంటోనీ బ్లింకెన్ విమర్శించారు. అతడిని రాజకీయ ఖైదీగా పరిగణించాలని వైట్‌హౌస్ ఆనాడు డిమాండ్ చేసింది. అదేవిధంగా గత ఏడాది విదేశీ జర్నలిస్టుల జాబితాలో పేరు నమోదు చేసుకోవడంలో విఫలమయ్యారన్న కారణంగా అమెరికా జాతీయుడైన జర్నలిస్టు అల్సు కుర్మషెవను కూడా రష్యా నిర్బంధించింది. అమెరికా మాజీ నౌకాదళాధికారి పౌల్ వైలాన్ 2018 నుండి రష్యా జైలులో మగ్గుతున్నారు. గూఢచర్యం కేసులో ఆయనకు 16 సంవత్సరాలు జైలుశిక్ష పడింది. వాల్‌స్ట్రీట్ జర్నల్‌లో చేరకముందు గెర్ష్‌కోవిచ్ ఫ్రాన్స్ ప్రెస్‌లో పనిచేశారు.

# చైనా ఫిలిప్పైన్స్ నౌకలు ఢీ

## దక్షిణ చైనా సముద్రంలో మళ్ళీ వివాదం

**మనీలా :** దక్షిణ చైనా సముద్రంలో చైనాఫిలిప్పైన్స్ దేశాలమధ్య వివాదాలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. విదేశీ నౌకలను అదుపుచేసేందుకు చైనా కొత్త నిబంధనలు ప్రవేశపెట్టింది. ఉల్లంఘనలకు పాల్పడితే అదుపులోకి తీసుకుంటామని కొత్త నిబంధనలు పెట్టింది. ఈ నేపథ్యంలో స్ప్రాట్లీ ఐలాండ్స్ సమీపంలో చైనాఫిలిప్పైన్స్ నౌకలు ఢీకున్నట్లు చైనా అధికారంలు సోమవారం ఒక ప్రకటన చేశారు. సెకండ్ థామస్ చేపలదిబ్బ సమీపంలో లంగరువేసి ఉన్న ఫిలిప్పైన్స్ నౌకలోని సిబ్బందికి ఆహారం సరఫరా చేసేందుకు వెళుతున్న ఛార్టర్డ్ సప్లయ్ బోటును చైనా తీరప్రాంత గస్తీ దళాలు అడ్డుకోవడంతో మళ్ళీ ఉద్రిక్తతలు మొదలయ్యాయి. చైనా గస్తీ దళాలు అస్సలు దక్షిణ చైనా సముద్రంలో ఇతర దేశాల నౌకలను తిరగనివ్వడంలేదనీ, అత్యంత అమానుషంగా, ఆటకవి పద్ధతులలో నిబంధనల పేరుతో సమస్యలు సృష్టిస్తోందనీ ఫిలిప్పైన్స్ ప్రభుత్వ అధికారులు మండిపడుతున్నారు. చైనా సముద్రాన్ని వివాదరహితంగా తీర్చిదిద్దేందుకు తాము గతనెల కొత్త నిబంధనలు విధించామని చైనా ప్రభుత్వం చెబుతున్నది. ఆగ్నేయ ఆసియా దేశాలపై చైనా అర్థంపర్థం లేని, అంతర్జాతీయంగా చెల్లుబాటుకాని నిబంధనలు అమలు చేస్తున్నదని ఫిలిప్పైన్స్ విమర్శించింది. ఎవరూ పోటీకి రాకూడదని ఇలా చేస్తోందని విమర్శించింది. దక్షిణ చైనా సముద్రంలోని వివాదాస్పద జలాల్లో ఈ రెండు దేశాలమధ్య ఇటీవలికాలంలో తరచు ఏదోఒక సమస్యతు, వివాదాలు తలెత్తుతున్నాయి. ఈనెల 15వ తేదీన చైనా కొత్త నిబంధనలను ఈ జలాల్లోకి అమలులోకి తెచ్చింది. తన గస్తీ దళాలను పెంచింది. ఎన్నిసార్లు హెచ్చరికలు చేసినప్పటికీ ఫిలిప్పైన్స్ నౌక లక్ష్యపెట్టలేదని చైనా తీరప్రాంత గస్తీ దళాలు ఒక ప్రకటనలో పేర్కొన్నాయి. ఏ మాత్రం చైనా దళాలు అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా వ్యవహరించలేదనీ, అంతర్జాతీయ జలాల్లో వ్యవహరించాల్సిన వాణిజ్యవృత్తిపరమైన విధి విధానాలు పాటించలేదని ఈ వైఖరే రెండు నౌకలూ ఢీకొట్టుకోవడానికి దారితీసిందని ఫిలిప్పైన్స్ ప్రభుత్వం విమర్శించింది. దక్షిణచైనాసముద్ర జలాల్లోతిరగనివ్వకుండా తరచు చైనా నావికాదళ సిబ్బంది, గస్తీ దళాలు అత్యంత శక్తిమంతమైన నీటిగొట్టాలను ప్రయోగించి తమ సిబ్బందికి, ఫిలిప్పైన్స్ నౌకలకు నష్టం కలిగిస్తోందని విమర్శించింది.

## ఆర్‌టిసి సిబ్బందికి సిఎం ప్రశంస

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్‌రెడ్డి అభినందించారు. 'వాహనాల నియంత్రణ మాత్రమే తన డ్యూటీ అనుకోకుండా సాటి మనిషికి సాయం చేయడం బాధ్యత అని భావించిన ట్రాఫిక్ కానిస్టేబుల్ సురేష్‌కు అభినందనలు. సురేశ్ సహకారంతో సమయానికి పరీక్షా కేంద్రానికి చేరుకున్న సోదరి యుపిఎస్‌సి పరీక్షల్లో విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నాను. ఆల్ ది బెస్ట్' అని సిఎం రేవంత్ పోస్ట్ చేశారు. కాగా, ఆదివారం యుపిఎస్‌సి ప్రిలిమ్స్ పరీక్ష రాసేందుకు మహావీర్ ఇంజనీరింగ్ కళాశాలలోని పరీక్ష కేంద్రానికి వెళ్లాల్సిన ఓ యువతి ఆర్‌టిసి బస్సులో మైలార్‌దేవుపల్లి పల్లెచెరువు బస్టాప్ వద్ద దిగింది. అక్కడి నుంచి పరీక్షకేంద్రం దూరంగా ఉండడంతో పాటు సమయం మించిపోతుండడంతో ఆమె కంగారుపడింది. అదే సమయంలో అక్కడే విధులు నిర్వహిస్తున్న సురేశ్ అది గమనించి, ఆమె వద్దకు వెళ్లి విషయం అడిగి తెలుకున్నారు. అనంతరం ఆమెను పోలీస్ బైకుపై పరీక్ష కేంద్ర వద్దకు తీసుకెళ్లి దిగబెట్టారు.

## ఖమ్మం ముస్తాబు (మొదటి పేజీ తరువాయి)

ప్రారంభ సభలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు.

**ముస్తాబైన ఖమ్మం :** టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర మహాసభలకు ఖమ్మం నగరం ముస్తాబైంది. ఇప్పటికే విస్తృత ప్రచారం నిర్వహించిన యూనియన్ జిల్లాకమిటీ మహాసభలు జరుగుతున్న అమర్‌నాథ్ ప్రాంగణం (ఉషాహరి కన్వెన్షన్)లో అన్నిఏర్పాట్లను పూర్తిచేశారు. ప్రతినిధులకు స్వాగతం చెబుతూ ఖమ్మం పట్టణంలో భారీగా ఫ్లెక్సీలను, స్వాగత ద్వారాలను ఏర్పాటు చేశారు. మహాసభలకు హాజరయ్యే ప్రజా ప్రతినిధులకు, అతిథులకు స్వాగతం పలుకుతూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.

**హాజరు కానున్న 250 మంది ప్రతినిధులు :** టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర మూడవ మహాసభలకు ప్రతినిధులుగా 250మంది హాజరు కానున్నారు. ఐజెయు జాతీయ నాయకత్వంతో పాటు 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, జాతీయ కౌన్సిల్ సభ్యులు, 11 రాష్ట్రాల నుంచి సౌహార్థ ప్రతినిధులు హాజరు కానున్నారు.

## గుడిసెవాసులకు పట్టాలివ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎస్టేట్ వ్యాపారులతో రెవెన్యూ అధికారులు, పోలీసులు కుమ్మక్కై గుడిసెలను ఖాళీ చేయించే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. గుడిసెవాసులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ప్రైవేట్ రియల్‌ఎస్టేట్ వ్యాపారులు ఈ భూమిపై తప్పుడు రికార్డులను సృష్టించి ప్రైవేట్ భూమిగా చిత్రీకరించే ప్రయత్నాలు చేస్తున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి తెలిపారు. రికార్డులలో ఈ భూమి మొత్తం భూధాన భూమిగా ఉన్నదని గుర్తు చేశారు. ఈవిషయం రెవెన్యూ అధికారులకు, పోలీసు అధికారులకు కూడా తెలుసు. ఆ విషయాలను పట్టించుకోకుండా ప్రైవేట్ వ్యక్తులకు అధికారులు కొమ్ముకాస్తూ ఈ నెల 13న అర్ధరాత్రి పేదల గుడిసెలను తొలగించడానికి జెసిబిలతో పోలీసులు, రెవెన్యూ అధికారులు రావడానికి ప్రయత్నాలు చేశారన్నారు. నిరంతరం గుడిసెలను తొలగించే ప్రయత్నాలు ప్రైవేట్ రియల్‌ఎస్టేట్ వ్యాపారులు, పోలీసులు, రెవెన్యూ అధికారులు కొనసాగిస్తూనే ఉన్నారన్నారు. గుడిసెలను తొలగించకుండా, ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించకుండా, స్థానికంగా గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు పట్టాలు ఇప్పించి, వారికి మౌలిక సదుపాయాలు కల్పించాల్సిందిగా మంత్రిని కోరారు. అలాగే చేవేళ్ల పట్టణంలోని సర్వేనెంబర్ 75లో నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిలో దాదాపు 500 మంది సంవత్సరం ఆరు నెలల నుండి గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని, గుడిసెలకు పట్టాలు ఇప్పించి, మౌళిక వసతులు కల్పించాల్సిందిగా కోరారు. మంత్రిని కలిసిన వారిలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటి నరసింహ, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు సమ్మిడి శేఖర్ రెడ్డిలు ఉన్నారు.

# రెండు రైళ్లు ఢీ

(మొదటి పేజీ తరువాయి)

ఈ ప్రమాదం జరిగిన్నట్లు రైల్వే బోర్డ్ అధికారులు తెలిపారు. రెడ్ సిగ్నల్ వేసినా గూడ్స్ రైలు పట్టించుకోకుండా వెళ్లడం వల్లే ఈ ఘటన జరిగిందని రైల్వే బోర్డ్ సిఇఒ జయ వర్మ సిన్హా పేర్కొన్నారు. 'ఈ ప్రమాదం సోమవారం ఉదయం 8:55 గంటలకు జరిగింది. కాంచన్‌జంఘా ఎక్స్‌ప్రెస్‌ను వెనుక నుంచి ఓ గూడ్స్ రైలు వచ్చి ఢీ కొట్టింది. రెడ్ సిగ్నల్ వేసినా గూడ్స్ ట్రైన్ లోకోపైలట్ పట్టించుకోకుండా ముందుకు వెళ్లిన్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఈ ఘటనలో గూడ్స్ రైలు లోకోపైలట్, అసిస్టెంట్ లోకోపైలట్, కాంచన్‌జంగ్ ఎక్స్‌ప్రెస్ గార్డు మృతి చెందారు. అసోం సీల్దా మార్గంలోని అన్ని రైల్వే స్టేషన్లలో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేశాం' అని జయ వర్మ సిన్హా వెల్లడించారు.

### ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము విచారం వ్యక్తంచేశారు. 'ఈ విపత్కర సమయంలో నా ఆలోచలన్నీ బాధిత కుటుంబాల వెంటే ఉన్నాయి. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా. సహాయక చర్యలు విజయవంతమవ్వాలి'' అని ముర్ము ఆకాంక్షించారు. పశ్చిమబెంగాల్‌లో చోటుచేసుకున్న రైలు ప్రమాద ఘటన తీవ్ర విచారకరమని ప్రధాని నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఆయన.. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రమాదంపై రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర విచారం వ్యక్తంచేశారు. ఘటనాస్థలంలో యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎస్‌పి, వైద్యులు, అంబులెన్స్‌లు, విపత్తు నిర్వహణ బృందాలు వెంటనే అక్కడకు చేరుకున్నాయన్నారు. రైలు ప్రమాదంలో మృతిచెందిన వారికి రైల్వే శాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్ ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఈ దుర్ఘటనలో మృతిచెందిన కుటుంబసభ్యులకు రూ.10లక్షల చొప్పున పరిహారం చెల్లించనున్నట్లు వెల్లడించారు. ఈమేరకు ఆయన 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడినవారికి రూ.2.5 లక్షలు, స్వల్పగాయాలైన వారికి రూ.50వేలు చొప్పున ఇస్తామని తెలిపారు. ఈ ఘటన చాలా దురదృష్టకరమని, సహాయక చర్యలు యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్నట్లు రైల్వేమంత్రి వైష్ణవ్ తొలుత పేర్కొన్నారు. రైల్వే, ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు పరస్పర సహకారంతో పని చేస్తున్నాయని తెలిపారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రులకు తరలిస్తున్నామన్నారు. ఘటనాస్థలికి సీనియర్ ఉన్నతాధికారులు చేరుకున్నారని పేర్కొన్నారు. మరోవైపు, ఈ ఘటనపై రైల్వేశాఖ సహాయమంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టూ స్పందించారు. ఈ విషాద ఘటనలో సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు.

## మోదీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రైలు ప్రమాదాలు : రాహుల్

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు రాహుల్ పిలుపు నిచ్చారు. గత పదేళ్లలో రైల్వే ప్రమాదాలు పెరగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అందుకు మోదీ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే కారణమని ఆరోపించారు. ప్రతి రోజు ప్రయాణికులు ప్రాణాలతోపాటు ఆస్తి నష్టం కూడా జరుగుతుందన్నారు. అందుకు ఈ ప్రమాదం.. ఈ వాస్తవికతకు మరో ఉదాహరణ అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. బాధ్యతాయుత ప్రతిపక్షంగా తాము ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. అలాగే ఈ ప్రమాదాలకు మోదీ ప్రభుత్వాన్ని బాధ్యులుగా చేస్తామని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా ప్రకటించారు.

## రూ.6 వేలకోట్ల నష్టం

(మొదటి పేజీ తరువాయి)

కారిడార్ సరిపోతుండగా.. అనవసరంగా మరో 1000 మెగావాట్ల విద్యుత్తు సరఫరాకు అడ్వాన్సుగా కారిడార్ బుక్ చేసింది. ఛత్తీస్‌గడ్ విద్యుత్తు లభించే అవకాశం లేదని ఈ కారిడార్‌ను అర్ధాంతరంగా రద్దు చేసుకుంది. ఈలోగా జరగాల్సినంత నష్టం జరిగింది. పరిహారం కింద రూ.261 కోట్లు కట్టాలని డిస్కంలకు పిజిసిఐఎల్ నోటీసులు జారీ చేసింది. అవగాహన లేకుండా చేసుకున్న కారిడార్ ఒప్పందం చేసుకోవడంతో ఈ సమస్య తలెత్తింది. ఈ విద్యుత్తు కొనుగోలు ఒప్పందానికి ఇప్పటివరకు తెలంగాణ ఈఆర్‌సి ఆమోదముద్ర వేయనేలేదు. ఈఆర్‌సి ఆమోదం లేకుండా ఛత్తీస్‌గడ్‌కు చెల్లించిన వేల కోట్ల రూపాయలను అడ్డదారి చెల్లింపులుగానే పరిగణించాలనే వాదనలు కూడా ఉన్నాయని ప్రస్తుత విద్యుత్ శాఖ అధికారులు అంటున్నారు.

## కొత్త నిర్ణయాల్లేవ్ (మొదటి పేజీ తరువాయి)

తెలిపినట్టు అధికార వర్గాలు పేర్కొన్నారు. వివిధ విభాగాల్లో పని చేస్తున్న 1369 మంది శాశ్వతంగా ఎపికి వెళ్లేందుకు సమ్మతిస్తూ తమను ఎపికి పంపించాలని అభ్యర్థించారు. 2021 సెప్టెంబర్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ ఉద్యోగుల వివరాలను సేకరించి, వారి అభ్యర్థన మేరకు ఎపికి పంపించేందుకు తమకు ఎటువంటి అభ్యంతరం లేదని నో అబ్జక్షన్ తెలియజేస్తూ 2021 సెప్టెంబర్‌లోనే తెలంగాణ ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసింది. ఇదే తరహాలో ఎపి ప్రభుత్వం కూడా అక్కడి నుంచి తెలంగాణకు వచ్చేందుకు సిద్ధపడిన ఉద్యోగుల వివరాలు సేకరించి, అక్కడి నుంచి 1808 మంది ఉద్యోగులు తెలంగాణకు రావడానికి ఆప్షన్లు ఇచ్చారు. శాశ్వతంగా తెలంగాణకు వెళ్లేందుకు సమ్మతి తెలిపే ఉద్యోగుల జాబితాను కూడా రూపొందించారు. 2022 సెప్టెంబర్ 23వ తేదీన అప్పటి ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ నాడు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉన్న సోమేష్ కుమార్‌కు ఇదే విషయంపై లేఖ రాశారు. ఉద్యోగుల అభ్యర్థనలను మానవీయ కోణంలో పరిశీలించాలని ఆ లేఖలో కోరారు. రెండు రాష్ట్రాల్లో అప్పటికే ఆప్షన్లు ఇచ్చిన ఉద్యోగుల పరస్పర బదిలీకి ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ ఉద్యోగుల బదిలీ వ్యవహారం ఎనిమిదేళ్లుగా నానుతున్న వ్యవహారమని, విభజన చట్టంలోని పలు అంశాలపై రెండు రాష్ట్రాల మధ్య సమావేశాలు జరిగినప్పుడల్లా ఈ అంశంపై పలుమార్లు చర్చలు జరిగాయి. కానీ ఇప్పటి వరకు ఉద్యోగుల పరస్పర బదిలీకి సంబంధించి రెండు ప్రభుత్వాలు కూడా ఎటువంటి నిర్ణయాలు తీసుకోలేదని అధికార వర్గాలు స్పష్టం చేశాయి. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి పదేళ్లు పూర్తి కావడంతో విభజన చట్టంలోని పలు అంశాలు, రెండు రాష్ట్రాల మధ్య ఇప్పటికీ అపరిష్కృతంగా ఉన్న అంశాలన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం ఆరా తీసింది.

## వాయనాడ్ బరిలో ప్రియాంక

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ రాయ్‌బరేలీ, వాయనాడ్‌తో భావోద్వేగ సంబంధం ఉన్న తనకు ఏ స్థానం వదులుకోవాలనేది క్లిష్టతరమైన నిర్ణయమని చెప్పారు. గడిచిన ఐదేళ్ళలో వాయనాడ్ ఎంపిగా చాలా అద్భుతమైన, ఆస్వాదించిన అనుభవం ఉందని, క్లిష్టమైన సమయంలో పోరాడేందుకు వాయనాడ్ ప్రజలు తనకు మద్దతు ఇచ్చారని, దానిని ఎన్నటికీ మరిచిపోలేనని అన్నారు. తాను వాయనాడ్‌లో పర్యటించడాన్ని కొనసాగిస్తానని, వాయనాడ్‌కు ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తామని అన్నారు. రాహుల్‌గాంధీ రెండు లోక్‌సభ స్థానాల నుండి గెలుపొందారని, చట్ట ప్రకారం ఒక స్థానాన్ని వదులుకోవాలని, రాహుల్ గాంధీ రాయ్‌బరేలీ స్థానాన్ని ఉంచుకోవాలని నిర్ణయించారని ఖర్గే తెలిపారు. వాయనాడ్‌లో ప్రియాంకగాంధీ పోటీ చేస్తారని తాము నిర్ణయించినట్లు వెల్లడించారు. రాయ్‌బరేలీ, వాయనాడ్‌కు ఇద్దరు ఎంపిలు లభిస్తారని, రాయ్‌బరేలీతో తనకు పాత అనుబంధం ఉన్నదని, ఆ స్థానానికి ప్రాతినిధ్యం వహించడం ఎంతో సంతోషంగా ఉన్నదన్నారు. ఇది సులభమైన నిర్ణయం కాదని, ఎందుకుంటే రెండు స్థానాలతో తనకు మమకారం ఉందన్నారు. రాహుల్ గాంధీ లేరనే భావనను వాయనాడ్ ప్రజలకు కలగకుండా చూస్తానని ప్రియాంక గాంధీ అన్నారు.

## తప్పుడు ప్రచారం చేస్తే లీగల్ చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

రావుల చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి హరీశ్‌రావు మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికలు ముగిశాక రెండు నెలల పింఛన్ ఆగిపోయిందని, తక్షణమే ఆ రెండు నెలల పెన్షన్‌ను విడుదల చేయాలి డిమాండ్ చేశారు. ఆరు నెలలైనప్పటికీ ఇంటికి రెండు పెన్షన్లు, మనిషికి రూ.4000ల పెన్షన్ ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. పెన్షన్ రూ.4000లకు పెంచుతూ సంతకం చేశారని, కనీసం ఎపినైనా చూసి నేర్చుకోవాలని ఆయన సూచించారు. ఎపి ప్రభుత్వ తరహాలో పాత బకాయిలతో పాటు ఒక్కో పెన్షన్ దారునికి మొత్తం రూ.16వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రూప్ 1కు 1:50 నిష్పత్తి కాకుండా 1:100 చొప్పున మెయిన్స్ కు అవకాశం ఇవ్వాలని, గ్రూప్ 2లో రెండు వేల ఉద్యోగాలు, గ్రూప్3లో మూడు వేల ఉద్యోగాలు కలిపి నోటిఫికేషన్ జారీ చేస్తామన్న హామీ ఏమైందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హరీశ్‌రావు ప్రశ్నించారు. 25 వేల పోస్టులతో డిఎస్సిని ప్రకటించాలని డిమాండ్ చేశారు.

**''నీట్ పరీక్ష'' సిబిఐ, ఈడి విచారణ చేపట్టాలి:** నీట్ పరీక్షపైన అనేక అనుమానాలు ఉన్నాయని, దీనిపై సిబిఐ,ఈడి విచారణ ఎందుకు నిర్వహించడం లేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. పేపర్ లీక్ కాకపోతే బిహార్, గుజరాత్‌లో ఎందుకు అరెస్టులు జరుగుతున్నాయన్నారు. తనపై మీడియా, సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానల్‌లో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. బిఆర్‌ఎస్ అధ్యక్షునిగా, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, లేదా బిజెపి, కాంగ్రెస్‌లో చేరుతున్నట్టు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## 28 మంది ఐపిఎస్‌ల బదిలీ

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో 28మంది ఐపిఎస్‌లను బదిలీ చేస్తూ సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీచేశారు. బదిలీ అయిన ఐపిఎస్ అధికారుల వివరాలు ఇలా ఉన్నాయి.

| అధికారి పేరు | బదిలీ అయిన స్థానం |
|---|---|
| అశోక్‌కుమార్ | జగిత్యాల ఎస్‌పి |
| సన్‌ప్రీత్‌సింగ్ | సూర్యాపేట ఎస్‌పి |
| రాహుల్ హెడ్జె బికె | హైదరాబాద్ ట్రాఫిక్ డిసిపి |
| ఎస్.సుబ్బారాయుడు | డిజిపి కార్యాలయం అటాచ్ |
| టి.శ్రీనివాసరావు | జోగులాంబగద్వాల జిల్లా ఎస్‌పి |
| రితిరాజ్ | ఎసిబి జాయింట్ డైరెక్టర్ |
| డివి శ్రీనివాసరావు | ఆసిఫాబాద్ జిల్లా ఎస్‌పి |
| కె.సురేష్‌కుమార్ | బాలనగర్ డిసిపి |
| జానకీ ధరావత్ | మహబూబ్‌నగర్ ఎస్‌పి |
| హర్షవర్ధన్ | సౌత్ ఈస్ట్ జోన్ డిసిపి |
| ఎన్. కోటిరెడ్డి | డిసిపి మేడ్చల్ జోన్ |
| నీతిక పంత్ | కమాండెంట్, 2వ బెటాలియన్ |
| పిజెపిసి ఛటర్జీ | డిజిపి కార్యాలయంలో రిపోర్ట్ చేయాలి |
| శరత్ చంద్ర పవార్ | నల్లగొండ ఎస్‌పి |
| జి.చందన దీప్తి | సికింద్రాబాద్ రైల్వేస్ ఎస్‌పి, |
| షేక్ సలీమా | డిసిపి సెంట్రల్ జోన్ వరంగల్ |
| ఎంఎ బారీ | డిజిపి కార్యాలయంలో రిపోర్ట్ చేయాలి |
| డా.పాటిల్ సంగ్రమ్‌సింగ్ గణపతిరావు, | జిఏడి సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ హైదరాబాద్ |
| పి.సాయి చైతన్య | యాంటీ నార్కొటిక్ బ్యూరో ఎస్‌పి |
| సాధనా రశ్మీ పెరుమాళ్ | డిసిపి నార్త్ జోన్ , హైదరాబాద్ |
| బి.రమేష్‌ప్రకాష్ | డిజిపి కార్యాలయంలో రిపోర్ట్ చేయాలి |
| బి.రాజమహేంద్రనాయక్ | జనగాం వెస్ట్‌జోన్ డిసిపి |
| పి.సీతారామ్ | డిజిపి కార్యాలయంలో రిపోర్ట్ చేయాలి |
| ఎ.భాస్కర్ | మంచిర్యాల డిసిపి |
| విశ్వజిత్ కంపాటి | సిఐడి ఎస్‌పి |
| బి.రాజేష్ | శంషాబాద్ డిసిపి |
| కె.నారాయణరెడ్డి | వికారాబాద్ ఎస్‌పి |

## ఇవిఎంలను ఉపసంహరించాలి

సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ



**ప్రజాపక్షం / హైదరాబాద్:** దేశంలో ఎన్నికల నిర్వహణలో ఉపయోగిస్తున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఇవిఎం)ల పనితీరుపై అనుమానాలు వ్యక్తమౌతున్న నేపథ్యంలో ఈ విషయాలపై కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్చించి ఎన్నికల నుంచి ఇవిఎంలను ఉపసంహరించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇవిఎంలు ఉపయోగించకుండా అన్ని ప్రజాస్వామ్య, ప్రగతిశీల శక్తులు కలిసి ఇవిఎంలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉక్య ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. తద్వారా వచ్చే సార్వత్రికల ఎన్నికల నాటికి ఇవిఎంలు ఉండకుండా చూడాలని ఆయన అన్నారు. ఇవిఎంలపై అనేక అనుమానాలు వ్యక్తమౌతున్న నేపథ్యంలో ఇది ఇవిఎంల గురించి చర్చించాల్సిన సమయమన్నారు. ప్రపంచవ్యాప్తంగా 122 దేశాలలో ఇవిఎంల విధానం లేదని, అగ్ర రాజ్యాలలో ఇవిఎంలను నిషేధించారని తెలిపారు. అమెరికా, జపాన్ తదితర దేశాలలో పేపర్ బ్యాలెట్ ద్వారా ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్నదని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో ఇవిఎంలపై అనుమానాలను వ్యక్తమౌతున్నాయని,కానీభారతదేశం అలాంటిఅనుమానాలను అంగీకరించడంలేదన్నారు.

## 19న రాష్ట్రానికి కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్‌లు ఈ నెల 19 న (బుధవారం) రాష్ట్రానికి రానున్నారు. కేంద్రమంత్రులుగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇద్దరు తొలిసారి రాష్ట్రానికి వస్తుండటంతో వారికి స్వాగతం పలికేందుకు బిజెపి ఏర్పాట్లు చేస్తోంది. మంత్రులిద్దరూ ప్రత్యేక విమానంలో బేగంపేట్ ఎయిర్ పోర్ట్‌కు రానుండడంతో అక్కడి నుంచి బిజెపి రాష్ట్ర కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. 'సెల్యూట్ తెలంగాణ' పేరుతో నిర్వహించనున్న ఈ ర్యాలీలో ఇద్దరు కేంద్ర మంత్రులతో పాటు మిగిలిన 6 మంది బిజెపి ఎంపిలు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్, పార్టీ శ్రేణులు పాల్గొననున్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు సోమవారం హైదరాబాద్‌లోని బిజెపి కేంద్ర కార్యాలయంలో మీడియాకు వెల్లడించారు. అనంతరం అక్కడ కేంద్ర మంత్రులు ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకోనున్నట్లు ఆయన చెప్పారు.

## 'టిజిఇసెట్ -2024'లో 8982 సీట్ల కేటాయింపు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** టిజిఇ సెట్ 2024 మొదటి దశ అడ్మీషన్‌లో 8982 సీట్లను కేటాయించారు. ఈ నెల 21లోపు విద్యార్థులు సెల్ఫ్‌రిపోర్టింగ్ ఇవ్వాల్సి ఉంటుంది. ఇంజనీరింగ్(12,785సీట్లు ), ఫార్మసీ(1180 సీట్లు) మొత్తం 13,965 సీట్లల్లో 8982 కేటాయించారు. ఇందులో ఇంజనీరింగ్‌లో 8951 సీట్లు, ఫార్మసీలో 31 సీట్లు మాత్రమే కేటాయించారు. సీట్లు ఖరారైన విద్యార్థులు తమకు కేటాయించిన కళాశాలలో ఈ నెల 21 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ ఇవ్వాలి, ఆ మరుసటి రోజు 22వ తేదీ నుంచి 24 వరకు జిరాక్స్ కాపీలు, టిసి ఓరిజినల్ అందజేయాలి.

## నేడు పిజి ఇసెట్ ఫలితాలు విడుదల

**ప్రజాపక్షం/హైదరాబాద్:** టిజి పిజిఇసెట్ 2024 ఫలితాలను మంగళవారం సాయంత్రం 4గంటలకు విడుదల చేయనున్నారు. జెఎన్‌టియుహెచ్ కూకట్‌పల్లిలో ఉన్నత విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి, జెఎన్‌టియు ఇన్‌చార్జ్ వైస్ ఛాన్స్‌లర్ బుర్ర వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి, వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ ఎస్.కె.మహమూద్, కార్యదర్శి శ్రీరామ్ వెంకటేష్ పిజిఇసెట్ ఫలితాలను విడుదల చేయనున్నారు. ఈనెల 10 నుంచి 13వ తేదీ వరకు పిజిఇసెట్ పరీక్షలను నిర్వహించిన విషయం తెలిసిందే. మొత్తం 22,712 మంది నమోదు చేసుకోగా, 20,626 మంది పరీక్ష రాశారు.

## రాష్ట్రంలో నాలుగు రోజుల వర్షాలు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. రాష్ట్రంలో తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు ప్రకటించారు. గంటకు 30 నుంచి 40 ఈదురుగాలులు వీస్తాయన్నారు. రాష్ట్రంలో ఈ నాలుగు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఆదిలాబాద్, కొమరంభీం, ఆసీఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నల్లగొండ, సూర్యపేట, మహబూబాబాద్, వికారాబాద్, మహబూబ్ నగర్ జిల్లాలలో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపారు.

## హరీశ్‌రావు, కెటిఆర్‌లకు కౌంటర్



**ప్రజాపక్షం / హైదరాబాద్ :** బిఆర్‌ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోమవారం ఒక ప్రకటనలో కౌంటర్ ఇచ్చారు. రా ష్ట్రంలో మీరు వదిలిన అస్తవ్యస్థ ఆర్థిక వ్యవస్థను సెట్ చేస్తున్నామన్నారు. మేము చెప్పిన ప్రతీ మాటకు క ట్టుబడి ఉన్నామని, వాటిని అమలు చేసి తీరుతామన్నారు. తెలంగాణ ప్రజల ఆలోచనలను అమలు చే స్తామని, ఏపి ఆలోచనలతో తమకు సంబంధం లేదన్నారు. చంద్రబాబును ఉదాహరణ గా తీసుకున్నారంటే .. హరీశ్ రావు పరిస్థితి అర్థం అవుతోందని మంత్రి శ్రీధర్ బాబు ఎద్దేవా చేశారు. 12ఏళ్ల త ర్వాత గ్రూప్ 1పరీక్ష మేమే నిర్వహించామని, త్వరలో జాబ్ క్యాలెండర్‌ను కూడా విడుదల చేస్తామన్నారు. మూడు నెలలు పరిపాలన చేయగానే.. ఎలక్షన్ కోడ్ వచ్చిందని, ఇప్పుడే ఆ కోడ్ ముగిసిందని ఈ క్రమంలో త మ హామీలు అమలు చేస్తామన్నారు. ఆశ వర్కర్ల గురిం చి మా ట్లాడే హక్కు హరీష్‌రావుకు లేదన్నారు. వాళ్ల హయాంలో ఆశ వర్కర్స్‌ను గుర్రాలతో తొక్కించారన్నారు. పెద్దపల్లిలో జరిగిన ఘటనపై విచారణ జరుగుతుందని, ఈ ఘటన జరగడం దురదృష్టకరం అన్నారు. ఈ ఘటన వెనుక ఎవరి హస్తం ఉన్న ఉక్కు పాదంతో అణిచివేస్తామని మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరించారు.

## 'నీట్ పరీక్ష'ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు స్టూడెంట్ మార్చ్'



**ప్రజాపక్షం/హైదరాబాద్:** నీట్ పరీక్షను రద్దు చేసి, పేపర్ లికేజీ వ్యవహారంపై సుప్రీంకోర్ట్ న్యాయమూర్తితో విచారణ చేపట్టాలని డి మాండ్ చేస్తూ 'నీట్ విద్యార్థి సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ' ఆధ్వర్యంలో మంగళవారం నారాయణ గూడ సర్కిల్ నుండి ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు 'స్టూడెంట్ మార్చ్'ను నిర్వహించనున్నట్టు విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు వెల్లడించారు. సోమాజి గూడలోని హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు,ఎంఎల్‌సి బల్మూర్ వెంకట్, ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంట రెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు నాగరాజు, పిడిఎస్‌యు నాయకులు మహేష్, రామకృష్ణ, నాగేశ్వర్ రావు, విజెఎస్ నాయకుడు అరుణ్‌కుమార్, పివైఎల్ నాయకుడు ప్రదీప్,ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంధ్ర, ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్ గ్యార నరేష్ మాట్లాడారు. ఎన్‌టిఏను రద్దు చేయాలని, నీట్ పరీక్ష నిర్వాహణను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలన్నారు. 'స్టూడెంట్ మార్చ్'కు అనుమతి ఇవ్వాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి వారు కోరారు.

# సమస్యల పరిష్కారానికి కృషి

ఎంఎల్‌ఎ కూనంనేని



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం:**కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధిలోని కరకవాగు ప్రాంతంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేయనున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశిరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం కరకవాగు ప్రాంతంలో పర్యటించారు. ఇందులో భాగంగా పలువురు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని పూల మాలలు వేసి, షాలువా కప్పి గౌరవంగా సన్మానించుకున్నారు. ఈసందర్భంగా కూనంనేని మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఉన్న ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని, ఈ ప్రాంతంలో నెలకొన్న అన్ని సమస్యలను క్రమంగా పరిష్కరించుకుందామని చెప్పారు. ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకొస్తే ప్రభుత్వానికి విన్నవించి వెంటనే మంజూరు చేయించుకుందామని తెలిపారు. గ్రామంలో తనకు పరిచయమున్న వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం వచ్చినందున మారుమూల ప్రాంతాల్లో ప్రజలు అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం ఉందని, ఆరోగ్యాల పట్ల అశ్రద్ధ చేయకుండా వెంటనే ప్రభుత్వాస్పత్రులకు వెళ్లి వైద్యం చేయించుకోవాలని తెలిపారు. కాం గ్రెస్ ప్రభుత్వం విద్యావైద్యంతో పాటు మౌళిక సదుపాయాలకు పెద్దపీట వేస్తోందని, కొత్తగూడెం నియోజకవర్గంలోని అన్ని ఆస్పత్రులో మందులు కూడా అందుబాటులోనికి వచ్చాయని, డయాల్సిసిస్ మిషన్లు కొత్తవి ఏర్పాటు చేశామని తెలిపారు. వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొత్తగూడెం నియోజకవర్గాన్ని ఆరోగ్యంగా మార్చుకుందామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వానాధం, పాల్వంచ మండల కార్యదర్శి వీశంశెట్టి పూర్ణచంద్రరావు, గిరి, రాజేష్, నాయక్, మురళీనాయక్, వినోద్, నాగరాజు, పాషా, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 'నీట్'పై న్యాయవిచారణ కోసం 20న ధర్నాలు, ప్రదర్శనలు

**ప్రజాపక్షం / హైదరాబాద్:** నీట్ ప్రవేశ పరీక్షలలో జరిగిన అవకతవకలపై న్యాయ విచారణకు ఆదేశించాలని, విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతూ ఈ నెల 20వ తేదీన అన్ని జిల్లాకేంద్రాలలో నిరసన ప్రదర్శనలు, ధర్నాలు చేయాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. నీట్ ప్రవేశ పరీక్షలలో అవకతవకలపై న్యాయ విచారణ జరిపి, అందుకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని, నష్టపోయిన విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మోడీ నాయకత్వంలోని బిజెపి పాలనలో ఉన్నత చదువుల కోసం నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షలలో అవకతవకలు, లీకేజీలు సర్వసాధారణంగా మారాయని ఆయన విమర్శించారు. ఈ పరీక్షలు రాసిన 24లక్షల మంది కుటుంబాలు తీవ్ర ఆందోళనలో ఉన్నాయని, తెలుగు రాష్ట్రాల నుంచి అత్యధిక సంఖ్యలో విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షలు రాశారని ఒక ప్రకటనలో ఆయన తెలిపారు.

## సింగరేణి ఐటి విభాగానికి జాతీయస్థాయి అవార్డు


అభినందనలు తెలిపిన సింగరేణి సిఎండి ఎన్.బలరామ్



**ప్రజా పక్షం / హైదరాబాద్ :** సింగరేణి సంస్థ ఉద్యోగుల సమాచారానికి, సేవలకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని విస్తృతంగా వాడుతున్నందుకు గుర్తింపుగా కంప్యూటర్ ఎక్స్‌ప్రెస్ అనే సంస్థ వారు జాతీయస్థాయిలో అత్యుత్తమ ఐటి సేవల కంపెనీగా సింగరేణికి అవార్డును అందజేశారు. ఆదివారం రాత్రి జైపూర్‌లో జరిగిన జాతీయ స్థాయి సమావేశంలో ఈ అవార్డును సింగరేణి సంస్థకు ప్రదానం చేశారు. సోమవారం ఉదయం సింగరేణి భవన్‌లో జిఎం(కో ఆర్డినేషన్) జి.దేవేందర్ నేతృత్వంలో ప్రాజెక్టు మేనేజర్ ఐటి హరిప్రసాద్, ఐటి డిప్యూటి జనరల్ మేనేజర్లు హరిశంకర్, హరి ప్రసాద్, మేనేజర్ ఐటీ రామలక్ష్మయ్య ఈ పురస్కారాన్ని సిఎండి ఎన్.బలరామ్‌కు అందజేశారు. సింగరేణి సంస్థకు ఎంటర్ ప్రైజెస్ అప్లికేషన్ కేటగిరీలో ఈ అవార్డు లభించింది. ఉద్యోగుల సమస్త సమాచారం, ప్రమోషన్లు, తదితర అన్ని విషయాలను ఎంప్లాయి పర్సనల్ ఇన్ఫర్మేషన్ సిస్టం ద్వారా పొందుపరుస్తున్నందుకు ఈ జాతీయస్థాయి సమావేశంలో ప్రత్యేక ప్రశంస లభించింది. సింగరేణి సంస్థ ఎస్‌ఏపిని (ఎంటర్‌ప్రైజ్ రిసోర్సు ప్లానింగ్ సాఫ్ట్ వేర్ ) అమలు జరిపిన దేశంలోని మొట్టమొదటి బొగ్గు కంపెనీగా కూడా ఇప్పటికే గుర్తింపు తెచ్చుకుంది. ఈ నేపథ్యంలో ఉద్యోగుల సమాచారాన్ని డిజిటలైజ్ చేస్తున్నందుకు మరో అవార్డు లభించడం పట్ల సంస్థ సిఎండి ఎన్. బలరామ్ తన అభినందనలు తెలియజేశారు. అనతికాలంలోనే సింగరేణి సంస్థను పేపర్ లెస్ కంపెనీగా రూపుదిద్దాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే ఎస్‌ఏపి ద్వారా ముఖ్యమైన విభాగాల లావాదేవీలు మొత్తం కంప్యూటర్‌ఆధారంగా నిర్వహిస్తున్నామని, ఇకపై సింగరేణిలోని అన్నిలావాదేవీలు ఈ ఆర్‌పి ద్వారానిర్వహించడం జరుగుతుందన్నారు.

## పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ప్రభుత్వం ఫోకస్

పారిశ్రామిక, ఐటి రంగాలకు ప్రాధాన్యత



**ప్రజాపక్షం / హైదరాబాద్ :** రాష్ట్రానికి పారిశ్రామిక, ఐటి రంగాల్లో భారీ పెట్టుబడులు ఆకర్షించే దిశగా ప్రభుత్వం పావులు కదుపుతోంది. గత ప్రభుత్వ గణాంకాల ప్రకారం.. 2023 ఏడాదిలో ఫార్మా, బయోటెక్ , వైద్య పరికరాల ఉత్పత్తిలో హైదరాబాద్‌కు దాదాపు రూ. 7500 కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు పేర్కొంది. దీనికి ధీటుగానే ఈ సారి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పెట్టుబడుల ఆకర్షణకు పెద్ద పీట వేయనుంది. మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ వంటి టెక్ దిగ్గజాలకు కోడింగ్ పనులు నగరంలోనే జరుగుతున్నాయి. ఈ క్రమంలో గ్లోబల్ టెక్ పురోగతికి హైదరాబాద్ చారిత్రాత్మకంగా ఎంతో దోహదపడిందని అమెరికా పర్యటనలో పారిశ్రామిక వేత్తలతో రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొనడం తెలిసిందే. గత ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ కేంద్రంగానే పెట్టుబడులు వచ్చాయి. అయితే ఈ సారి అలా కాకుండా ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలతో సహా అన్ని జిల్లాల్లో పరిశ్రమలను ఏర్పాటు చేయించడం ద్వారా హైదరాబాద్ విజయాన్ని అక్కడా పునరావృతం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. జిల్లా గ్రామ స్థాయిలలో పెట్టుబడిదారులకు అనుకూలమైన పర్యావరణ వ్యవస్థను పెంపొందించడం ద్వారా తెలంగాణ ప్రభుత్వం సమతుల్య వృద్ధిని నిర్ధారించడానికి ప్రయత్నం చేస్తోంది. పరిశ్రములు, ఐటి రంగాలతో పాటు చేనేత , జౌళి రంగాల్లోనూ పెట్టుబడులు పెట్టాలని విదేశీ సంస్థలను కోరుతోంది.

**పారిశ్రామికీకరణే కీలకం ..!**

దేశంలో 29వ రాష్ట్రమైన తెలంగాణ రాష్ట్రంలో ఆర్థికాభివృద్ధికి అనుసరించే కీలక వ్యూహం పారిశ్రామికీకరణనే కావడం గమనార్హం. ఈ క్రమంలో యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని ప్రోత్సహించడం, అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా వృద్ధి అవకాశాలను పెంచుకోవడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఏఏ రంగాల్లో పెట్టుబడులు పెట్టడానికి ఆయా సంస్థలు, కంపెనీలు ఆసక్తిగా ఉన్నది తెలుసుకుని వారికి ఆయా రంగాల్లో అవకాశాలు కల్పించనున్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా బక్రీద్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్ర వ్యాప్తంగా బక్రీద్ పండగను ముస్లిం సోదరులు ఘనంగా జరపుకున్నారు. ఈద్గాలు, దర్గాలు ముస్లిం సోదరులతో సందడిగా మారాయి. ముస్లింలు ప్రత్యేక నమాజాలు చేశారు. ప్రార్థన సమయంలో ఏలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండ పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మత పెద్దలు వారి సందేశాలను వినిపించారు. అనంతరం ప్రతి ఒక్కరూ పరస్పరం ఆలింగనం చేసుకొని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలు ప్రాంతాల్లో స్థానిక నాయకులు ముస్లింలతో కలిసి నమాజ్ చేశారు. పలువురు మంత్రులు ఆయా జిల్లాల్లో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. పండగ వేళా రాష్ట్రం మతసామరస్యం వెల్లువిరిసింది. హైదరాబాద్‌లో ఘనంగా రాష్ట్ర రాజధాని కేంద్రమైన హైదరాబాద్ లో బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నగరం వ్యాప్తంగా ఎక్కడికక్కడ ఈద్గాలు, మసీద్‌ల్లో సామూహిక ప్రార్థనలను నిర్వహించారు. మీరాలం చెరువు ఈద్గాతో పాటు మాసబ్ ట్యాంక్, లంగర్ హౌజ్, గోల్కొండ, మలక్‌పేట్, నాంపల్లి, ముషీరాబాద్, బోలక్‌పూర్, రాంనగర్, అడిక్‌మెట్, కవాడిగూడ, చిలకల్‌గూడ బోయిన్‌పల్లి, బలంరాయి తదితర ప్రాంతాల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు నగరంలో పలు ప్రాంతాలో ట్రాఫిక్‌ను మళ్లించారు. మరోవైపు పండుగ సందర్భంగా హైదరాబాద్‌లో ఎక్కడికక్కడ పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.



**బక్రీద్ పర్వదినం.. త్యాగానికి, సత్యానికి ప్రతీక : డిప్యూటి సిఎం భట్టి**



త్యాగానికి, సత్యానికి ప్రతీక బక్రీద్ పర్వదినం అని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అన్నారు. మహమ్మద్ ప్రవక్త బోధించిన సమైక్యతను, సహోదర భావాన్ని అందరూ అనుసరించాలని కోరారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటనలో ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

**పలువురు ప్రముఖులు పండుగ శుభాకాంక్షలు :**పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకుముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ముస్లిం బక్రీద్ శుభాకాంక్షలు చెప్పారు. దైవభక్తి, త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందని ఆయన పేర్కొన్నారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండాసురేఖ, పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో పాటు పలువురు ఎంపిలు, ఎంఎల్‌ఏలు, ముస్లిం కు శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు సమాజం కోసం త్యాగం చేయాలనే సందేశం బక్రీద్ పండగ ఇస్తుందన్నారు.

## నేటి నుంచి డిహెచ్‌పిఎస్ రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు

మారుపాక అనిల్ కుమార్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** డిహెచ్‌పిఎస్ రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను' ఈ నెల 18,19,20న మూడు రోజుల పాటు యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు 33 జిల్లా నుండి ఎంపిక చేసిన 500 ల మంది ప్రతినిధులు హాజరుకానున్నారని ఆయన సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభాపక్షం నేత కూనంనేని సాంబశివ రావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి ప్రారంభిం చనున్నారని తెలిపారు. ఈ శిక్షణ తరగతుల్లో వీక్షణం ఎడిటర్ ఎన్. వేణుగోపాల్, ప్రొఫెసర్ కాసిం, మల్లపెల్లి లక్ష్మయ్య, ప్రొఫెసర్ మార్క శంకర్ నారాయణ, ఎంఎస్ గోపీనాథ్ వివిధ అంశాలు బోధించనున్నారని వివరించారు. తరతరాలుగా అణిచివేత, అంటరానితనం, వివక్షత, దోపిడీ, పీడనాల కింద నలిగిపోతున్న అట్టడుగు వర్గాలైన అశేష శ్రామిక కులాల అభ్యున్నతి లక్ష్యంగా డిహెచ్‌పిఎస్ ఆవిర్భవించిందన్నారు. సమాజములో తరతరాలుగా అంటరానితనం అనే అవమానవీయ దురాచారానికి అత్యంత దారుణంగా బలైపోతున్న దళితులను సామాజిక, ఆర్థిక, రాజకీయ ఆధిపత్యాన్ని ప్రశ్నించి, అనిచివేతలను ఎదిరించి, సమానత్వాన్ని సాధించేందుకు సంఘటితంగా చైతన్యవంతం చేయాలనే ప్రధాన లక్ష్యంతో దళిత సామాజిక దృక్పథంతో తెలంగాణ రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని మారుపాక అనిల్ కుమార్ తెలిపారు.

## హైదరాబాద్ మెట్రోకు గ్రేట్ ప్లేస్ టు వర్క్‌ఎగా గుర్తింపు



Great Place To Work® Certified JUN 2024-JUN 2025 INDIA

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మధ్య స్థాయి సంస్థల కేటగిరీలో గ్రేట్ ప్లేస్ టు వర్క్‌ఎ గా గుర్తింపు లభించినట్లు ఎల్ అండ్ టి మెట్రో రైల్ (హైదరాబాద్) లిమిటెడ్ (ఎల్ అండ్ టిఎంహెచ్‌ఆర్ఎల్) వెల్లడించింది. పనిచేసే చోట సంస్కృతికి సంబంధించిన ప్రముఖ అంతర్జాతీయ ప్రాధికార సంస్థ గ్రేట్ ప్లేస్ టు వర్క్‌ఎ ఇండియా ఈ ప్రతిష్టాత్మక గుర్తింపును ప్రకటించింది. 2024 జూన్ నుంచి 2025 జూన్ వరకు ఈ సర్టిఫికేషన్ వర్తిస్తుంది. పని చేసే చోట ఉద్యోగులకు సానుకూలమైన, సాధికారికమైన పరిస్థితులను కల్పించడంలో ఎల్ అండ్ టిఎంహెచ్‌ఆర్ఎల్‌కు గల నిబద్ధతకు ఈ గుర్తింపు నిదర్శనంగా నిలుస్తుందని ఎల్ అండ్ టి మెట్రో రైల్ (హైదరాబాద్) లిమిటెడ్ ఎం.డి., సిఈఓ కెవిబి రెడ్డి అన్నారు. తమలోని సామర్థ్యాలను పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా, కంపెనీ విజయంలో అర్థవంతమైన పాత్ర పోషించేలా ఉద్యోగులకు సాధికారత కల్పించేందుకు సంస్థ కట్టుబడి ఉందన్నారు.

**ఉద్యోగుల సంక్షేమమే కీలకం:** విశ్వసనీయత, గౌరవం, నూతన ఆవిష్కరణల సంస్కృతిని పెంపొందించే పరిస్థితులను కల్పించడంలో ఉద్యోగుల సంక్షేమం, అవృద్ధి విషయంలో కంపెనీకి గల అంకిత భావం కీలకంగా నిలుస్తోందన్నారు. 202425 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పరిశ్రమలోనే గ్రేట్ ప్లేస్ టు వర్క్ సర్టిఫికేషన్ పొందిన ఏకైక మెట్రో ఎల్ అండ్ టిఎంహెచ్‌ఆర్ఎల్ అయిందన్నారు. గ్రేట్ ప్లేస్ టు వర్క్‌ఎగా గుర్తింపు లభించడం త మకెంతో గర్వకారణమన్నారు. తమ విజయాలకు చోదకశక్తిగా ఉం టున్న ఉద్యోగుల కఠోర శ్రమ, అంకితభావానికి ఈ సర్టిఫికేషన్ నిదర్శనమన్నారు. పని ప్రదేశంలో పరిస్థితులను నిరంతరం మెరుగుపర్చేందుకు, తమ ఉద్యోగుల ఎదుగుదల కోసం అవసరమైన అత్యుత్తమమైన అవకాశాలను కల్పించడానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. పరస్పర స హకారం, గుర్తింపు, వ్యక్తిగత అభివృద్ధికి దో హదపడే సంస్కృతిని పెంపొందిస్తున్నందుకుగాను ఎల్ అండ్ టిఎంఆర్‌హెచ్‌ఎల్ సిహెచ్‌ఆర్‌ఓ బినోజోస్‌మాథ్యూనుఅభినందించారు.

# జిఓ 317ను వెంటనే రద్దు చేయాలి

భూ పరిపాలనలో సమగ్రమైన మార్పులు తీసుకురావాలి

తహసీల్దార్లను పూర్వ స్థానాలకు బదిలీ చేయాలి

సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో విజ్ఞప్తి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్రంలోని ఉద్యోగులను చిన్నాభిన్నమైన జిఓ నంబర్ 317ను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్(టిజిటిఏ) రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. రాష్ట్రంలో కొత్తగా మండలాలను ఏర్పాటు చేసినప్పటికీ సరైన క్యాడర్ స్ట్రెంత్ లేకపోవడంతో విధులు వేగంగా, సాఫీగా సాగడంలో ఆటంకాలు ఎదురవుతున్నాయని, పూర్తి స్థాయి క్యాడర్ స్ట్రెంత్‌ను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది. రైతులకు మరింతగా చేరువయ్యేందుకు భూ పరిపాలనలో సమగ్రమైన మార్పులు తీసుకురావాలని తెలిపింది. హైదరాబాద్‌లోని టిజిటిఏ కార్యాలయంలో టిజిటిఏ రాష్ట్ర కార్యవర్గ సమావేశం సోమవారం జరిగింది.ఈ సమావేశానికి డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ హాజరై మాట్లాడారు. రెవెన్యూ విభాగాన్ని మరింత బలోపేతం చేయడంతోనే రైతుల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. క్షేత్రస్థాయిలోనే రైతుల సమస్యలను పరిష్కారం చేసే వ్యవస్థను తీసుకురావాలని, అప్పుడే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనిచెప్పారు. సిపిఎస్ విధానానికి స్వస్తి పలికి, పాత పెన్షన్ విధానాన్ని అమల్లోకి తీసుకురావాలని, పూర్వ విఆర్ఏ,విఆర్ఓల న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే పరిష్కారించి, రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో తహశీల్దార్లు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలు, ధరణి, భూసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు దూర ప్రాంతాలకు బదిలీ అయిన తహశీల్దార్లను తిరిగి పూర్వ స్థానాలకు బదిలీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రెవెన్యూ శాఖలో పని చేస్తున్న అర్హులైన తహశీల్దార్లు, డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల(ఎస్‌జిడీసీ)లకు పదోన్నతులు కల్పించాలని కోరారు. కొత్తగా ఏర్పడిన మండలాల్లో రెవెన్యూ శాఖలో పని చేస్తున్న తహశీల్దార్లు, ఇతర సిబ్బందికి సమయానికి వేతనాలు అందక ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వీరికి క్రమం తప్పకుండా వేతనాలు మంజూరు చేయాలన్నారు. గ్రామీణ రెవెన్యూ వ్యవస్థ ప్రస్తుతం కనుమరుగైందని, విఆర్ఏ, విఆర్ఓలను ఇతర శాఖల్లోకి పంపించడంతో గ్రామాల్లో రెవెన్యూ పాలనకు బాధ్యులు ఎవరూ లేకుండా పోయారని తెలిపారు. ఇది భూపరిపాలనలో సమస్యలకు కారణమవుతోందని,గ్రామీణ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

**రెవెన్యూ శాఖలో అధికారాల వికేంద్రీకరణ :** రెవెన్యూ శాఖకు సంబంధించి గతంలో అధికారాలను ఎక్కువగా జిల్లా స్థాయిలో కలెక్టర్ల వద్ద కేంద్రీకృతం కావడంతో భూసమస్యల పరిష్కారంలో ఆలస్యమవుతోందని వివరించారు. భూవివాదాలు వచ్చినప్పుడు రైతులు సివిల్ కోర్టులకు వెళ్లడం ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని, అందుబాటులోనే వివాదాలు పరిష్కారమయ్యేలా రెవెన్యూ కోర్టులు, అప్పిలేట్ అథారిటీల ఏర్పాటుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిజిటిఏ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రాములు, ప్రధాన కార్యదర్శులు రమేష్ పాక, అరేటి రాజేశ్వర్, సెక్రటరీ జనరల్ ఫూల్ సింగ్ చౌహాన్, మహిళా విభాగం అధ్యక్షురాలు పి.రాధ, కోశాధికారి శ్రీనివాస్ శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు. కాగా రెవెన్యూ సమస్యలపై రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.

## గుడిసెవాసులపై పోలీసు నిర్బంధం ఆపాలి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** జనగామ జిల్లా, బచ్చన్నపేట గుడిసె కేంద్రాన్ని గత రెండు రోజులుగా పోలీసులు చుట్టుముట్టారు. గుడిసెలు ధ్వంసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ చర్యలను సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండించింది. గుడిసెవాసుల మీద పోలీసు నిర్బంధం ఆపాలంటూ.. రాష్ట్రంలోని 19 జిల్లాలలో 69 పోరాట కేంద్రాల నాయకుల సమావేశం ఈరోజు హైదరాబాద్‌లో టి సాగర్ అధ్యక్షతన జరిగింది. సమావేశాన్ని ప్రారంభిస్తూ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య మాట్లాడుతూ.. ఈమధ్యనే ముఖ్యమంత్రిని కలిసిన సందర్భంగా, ప్రభుత్వ భూములలో పేదలు నిర్మించుకున్న గుడిసెలు తొలగించటం తమ ప్రభుత్వ విధానం కాదని స్పష్టంగా చెప్పారని గుర్తు చేశారు. అయినప్పటికీ స్థానిక అధికారులు రియల్ ఎస్టేట్ బ్రోకర్లతో కుమ్మక్కై గుడిసెవాసుల మీద దాడులు చేస్తున్నారన్నారు. ఇప్పటికే జగిత్యాల, కోరుట్ల, మహబూబాబాద్ కేంద్రాలతో పాటు వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాలలో ఒక్కొక్క కేంద్రాన్ని ధ్వంసం చేశారని తెలిపారు. వందలాదిమంది మీద అక్రమ కేసులు బనాయించారన్నారు. మళ్ళీ గుడిసెలు వేయవద్దని బెదిరిస్తున్నారని, ఇప్పుడు బచ్చన్నపేటలో మరోసారి దాడికి ప్ర యత్నిస్తున్నారని తెలిపారు. గుడిసెవాసుల మీద దాడులు ఆపాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తున్నదన్నారు. తక్షణం కేసులు రద్దు చేసి, ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలనీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో పార్టీ కేంద్రకమిటీ సభ్యులు జి నాగయ్య కూడా పాల్గొన్నారు.



ప్రజాపక్షం
మంగళవారం, జూన్ 18

# ఉక్రేన్ శాంతి సభ-భారత్

సిట్జర్లాండ్ చొరవతో బర్జెన్‌స్టోక్‌లో ఉక్రేన్‌లో శాంతి సాధనపై రెండు రోజులపాటు జరిగిన అంతర్జాతీయ సమావేశం అంతిమ డిక్లరేషన్‌పై భారత్ సంతకం చేయకపోవటం సరైన చర్యగా హర్షించదగింది. ఆ సమావేశం విడుదలచేసిన సంయుక్త ప్రకటనను ఆమోదించని మరో అరడజను దేశాల్లో సౌది అరేబియా, దక్షిణాఫ్రికా, థాయిలాండ్, ఇండోనేషియా, మెక్సికో, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యు.ఎ.ఇ) ఉన్నాయి. రష్యా, ఉక్రేన్ ఆమోదించిన ప్రతిపాదనలు మాత్రమే శాంతికి బాటవేస్తాయని భారత్ తరపున పాల్గొన్న విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యదర్శి (పశ్చిమదేశాలు) పవన్ కపూర్ స్పష్టం చేశారు. రష్యా, ఉక్రేన్ వివాదానికి శాశ్వతమైన పరిష్కారం అన్వేషణలో వివిధ దృక్పథాలు, అభిప్రాయాలు, లక్ష్యాలను అవగాహనచేసుకునేందుకు, అందరితో అభిప్రాయాలు పంచుకునేందుకే తాము ఈ సమావేశంలో పాల్గొన్నట్లు ఆయన చెప్పారు. ఇరుపక్షాలకు ఆమోదమైన పరిష్కారం మాత్రమే శాంతి స్థాపనకు దారితీస్తుందని భారత్ అభిప్రాయంగా చెప్పారు. అమెరికా, ఇతర జి.7 నాయకులు, మరో 50 మంది ఇతర దేశాల నాయకులు, అంతర్జాతీల సంస్థలు ఈ విహార కేంద్రంలో జరిగిన సమావేశానికి హాజరైనారు. బ్రెజిల్ పరిశీలకురాలి హోదాలో హాజరుకాగా, స్విస్ ఆహ్వానాన్ని చైనా తిరస్కరించింది. ఉక్రేన్‌పై యుద్ధానికి దిగిన రష్యా, కీవ్‌కు జరిగిన నష్టానికి పరిహారం చెల్లించటానికి అంగీకరించేవరకు, ఎన్నేళ్లు పడితే అన్నేళ్లు యుద్ధం కొనసాగించేందుకు దన్నుగా నిలబడతామని జి.7 దేశాలు ప్రకటించాయి. 50 బిలియన్ డాలర్ల సహాయం ప్రకటించాయి. అమెరికా ఉక్రేన్‌తో పదేళ్ల భద్రతా ఒప్పందం కుదుర్చుకుంది. ఓ 50 వేల డాలర్ల ఆయుధ సహాయం పైప్‌లైన్‌లో ఉంది. ఒకప్పుడు అంతర్జాతీయ వివాదాల్లో తటస్థతకు పేరుపొందిన స్విట్జర్లాండ్ 'ఉక్రేన్‌పై శాంతి సభ ' జరిపి రష్యా అధ్యక్షుడు వ్లదిమీర్ పుతిన్‌ను ఆహ్వానించలేదు. ఉక్రేన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని సరసన కూర్చోబెట్టుకుంది. ఉక్రేన్ ''భౌగోళిక సమగ్రత''ను కాపాడాలని ఈ సమావేశం తుది ప్రకటన కోరింది. ఐరాస ప్రణాళిక, తీర్మానాలు ప్రాతిపదికగా శాంతిస్థాపన కోరింది.ఉక్రేన్ భౌగోళిక సమగ్రతను కాపాడాలనటాన్ని వ్యతిరేకించే దేశాలుండవు. అయితే రష్యా స్వాతంత్ర్యం, సమగ్రతకు ముప్పుగా నాటోసైన్యాలను రష్యా సరిహద్దులకు తెచ్చేందుకు తోడ్పడే విధంగా ఉక్రేన్ నాటో సభ్యత్వం కోరటాన్ని రష్యా వ్యతిరేకిస్తున్నది. రష్యన్‌లు మెజారిటీగా ఉన్న రెండు రాష్ట్రాల్లో వారి రక్షణ కోరుతున్నది. ఆ ప్రాంతాలను ఆక్రమించుకున్నది. నల్ల సముద్రంపై తమ నౌకాయానికి ఇబ్బందిలేకుండా క్రిమియా ఓడరేవు సహా ఆ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకుంది. ఇవన్నీ ఆత్మరక్షణ చర్యలుగా రష్యా చెబుతున్నది. పశ్చిమ దేశాలు విధించిన ఆంక్షలను భరిస్తూ అది పోరాటంచేస్తున్నది. రష్యా భద్రతకు హామీ యిచ్చిన యూరప్ భద్రతా ఒప్పందాలను గౌరవించాలి, అమలు జరపాలని పుతిన్ డిమాండ్‌చేస్తున్నారు. ఐరాస ద్వారా శాంతిస్థాపనకు కృషి చేయాల్సిన అమెరికా, ఇతర యూరప్ దేశాలు రష్యాను సైనికంగా, ఆర్థికంగా దెబ్బతీనే అవకాశాన్ని ఈ యుద్ధంలో చూశాయి. పుతిన్ చేస్తున్నదంతా సరైనదని చెప్పటం మా అభిప్రాయం కాదు. పశ్చిమదేశాల కుట్రలను అవగాహన చేసుకోకుండా శాంతి ప్రవచనాలవల్ల ప్రయోజనం ఉండదు. భారతప్రభుత్వం ఈ యుద్ధం ప్రారంభమైన నాటినుండీ కక్షిదారు పక్షాలు రెండింటితో సంబంధాలు కొనసాగిస్తూ శాంతికోసం తనవంతు ప్రయత్నాలు చేస్తోంది. స్విట్జర్లాండ్ మంత్రి ఢిల్లీ వచ్చి ప్రధాని మోదీనికలిసి నిన్న-మొన్నటి అంతర్జాతీయ సమావేశానికి ఆహ్వానించినా ఉన్నత స్థాయి బృందం హాజరుకాకపోవటం ఆ విధానం కొనసాగింపులో భాగమే.

## సవాళ్ల నేపథ్యంలో

# గ్రేట్ బ్రిటన్ ఎన్నికలు



చలసాని
వెంకటరామారావు
9490952093

గ్రేట్ బ్రిటన్ పార్లమెంటు ఎన్నికలు జులై 4న జరగనున్నాయి. ఆ దేశ ప్రధానమంత్రి, కన్జర్వేటివ్ పార్టీ నాయకుడు రిషి సునాక్ ఆకస్మికంగా ముందస్తు ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించాడు. ఈ ఎన్నికలు 14 ఏళ్ల టోరీల పాలనకు అగ్ని పరీక్ష వంటిది. మొత్తం బ్రిటన్ పార్లమెంటు దిగువ సభకు 650 మంది ప్రతినిధులు ఎన్నిక కావల్సి ఉంది. లేబరు పార్టీ ప్రతిపక్షంలో ఉంది. జనవరి వరకు సాధారణ ఎన్నికలకు గడువు ఉన్నప్పటికి దేశంలోని ఆర్థిక, అంతర్గత పరిస్థితుల నేపథ్యంలో రిషి ముందస్తు ఎన్నికలకు సిద్ధమయ్యారు. వాస్తవంగా రిషి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 2008 ప్రపంచ ఆర్థిక సంక్షోభం నుంచి బ్రిటన్ పెట్టుబడిదారీ విధానం ఇంకా కోలుకోలేదు. ఉద్యోగుల వేతనాల పెరుగుదల అధ్వాన్నంగా తయారయ్యింది. ప్రభుత్వ ఖర్చులపై సైతం కోత పెట్టవలసి వచ్చింది. ప్రజలు రోజురోజుకు రుణాల ఊబిలో కూరుకుపోతున్నారు. ఆ దేశంలో కార్మికుల ఆందోళన పెరిగిపోయి, వారిపై దాడులు నిత్య కృత్యంగా మారిపోయాయి. కార్మికుల జీవితాలను ఫణంగా పెట్టి పెట్టుబడిదారులు బాగుపడాలని భావిస్తున్నారు.

కన్జర్వేటివ్ పార్టీ 2010 నుండి అధికార పీఠంపై ఉంది. 2010 సాధారణ ఎన్నికలలో డేవిడ్ కామెరూన్ నేతృత్వంలో అత్యధిక స్థానాలను సాధించింది. ఆ తర్వాత నిక్‌క్లెగ్ నాయకత్వం వహించింది. 2015 లో స్వల్ప మెజారిటీతో కన్జర్వేటివ్ పార్టీ గట్టెక్కింది. 2016 బ్రెగ్జిట్ రెఫరెండమ్ నేపథ్యంలో కామెరూన్ ప్రధానిగా రాజీనామా చేశారు. అప్పుడు థెరిస్సా మే దేశానికి నాయకత్వం వహించారు. 2017 లో కన్సర్వేటివ్ మెజారిటీ కోల్పోగా ''డెమాక్రటిక్ యూనియనిస్టు పార్టీ ఆఫ్ నార్తరన్ ఐలాండ్'' మద్దతుతో మైనారిటీ ప్రభుత్వం పాలనాపగ్గాలు చేపట్టింది. ఎన్నో ఒడిదుడుకుల మధ్య 2019 లో థెరిస్సా మే రాజీనామా చేసేవరకు ఈ ప్రభుత్వం సాగింది. 2019 నుండి బోరిస్ జాన్సన్ నాయకత్వంలో ప్రభుత్వం సాగింది. 2019 నుండి ఇప్పటివరకు ముగ్గురు ప్రధాన మంత్రులుగా పనిచేశారు. 2022 సెప్టెంబరు నుండి అక్టోబరు వరకు అతి స్వల్పకాలం పాటు విజ్ ట్రస్ ప్రధానిగా ఉన్నారు. అక్టోబరు 22, 2022 నుండి రిషి సునాక్ పాలిస్తున్నారు. చివరి ముగ్గురి పాలనా కాలంలో దేశంలో అనేక ఉన్నత స్థాయి కుంభకోణాలు వెలుగు చూశాయి. రెండు ప్రభుత్వ సంక్షోభాల వల్ల కన్జర్వేటివ్‌లు తమ ప్రాబల్యం కోల్పోయారు. దీనికి తోడు 2022 లో జరిగిన స్థానిక ఎన్నికలలో లేబరు పార్టీ పుంజుకుని 108 సీట్లలో గెలుపొందింది. 2023 ఎన్నికలలో లేబరు పార్టీ అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించింది. 2024 స్థానిక ఎన్నికలలో మరిన్ని విజయాలను సాధించి తన స్థానాన్ని పదిలపర్చుకుంది. కన్జర్వేటివ్ పార్టీ కంటే ఎక్కువ విజయాలను సొంతంచేసుకుంది. ఈ పూర్వ రంగంలో ఇప్పుడు పార్లమెంటుకు ముందస్తు ఎన్నికలు జరుగుతున్నాయి. బ్రిటన్ కన్జర్వేటివ్ పార్టీకి 190 సంవత్సరాల చరిత్ర ఉంది. మొదట దాని పేరు టోరీ. 112 ఏళ్ల క్రితమే కన్జర్వేటివ్ పార్టీగా పేరు మార్చుకుంది. ఐనా టోరీలు అని వ్యవహరించటం సాధారణ విషయం. ప్రస్తుత ప్రధాన మంత్రి రిషి సునాక్ భారతీయ మూలాలు ఉండి బ్రిటన్‌లో స్థిరపడిన వ్యక్తి. ప్రస్తుత పాకిస్థాన్‌లోని పంజాబ్ రాష్ట్రానికి చెందినవారు. భారత పారిశ్రామిక దిగ్గజం ఇన్ఫోసిస్ నారాయణమూర్తి కుమార్తె అక్షిత లండన్‌లో చదువుకుంటూ రిషిని ప్రేమ వివాహం చేసుకున్నారు. ఇటీవల కాలంలో టోరీల పాలనలో బ్రిటన్ తీవ్ర అస్థిరతకు గురైంది. ఆర్థిక, రాజకీయ సామాజిక రంగాలలో ఈ అస్థిరత కొట్టవచ్చినట్లుగా కన్పిస్తున్నది. ఆరు ఏళ్లలో ఐదుగురు ప్రధాన మంత్రులు మారిపోయారంటే ఈ అస్థిరత ఎంత ఎక్కువగా ఉందో అర్థం అవుతుంది.





ఇంగ్లండ్, స్కాట్‌లాండ్, వేల్స్, నార్తరన్ ఐర్‌లాండ్ ప్రాంతాలతో కూడిన గ్రేట్ బ్రిటన్‌లో మార్పుకోసం ప్రజలు ఎదురు చూస్తున్నరని, లేబరు పార్టీ అధికారంలోకి వస్తుందని ఒపీనియన్ పోల్స్ చెబుతున్నాయి. ఈ ఎన్నికలలో 4 కోట్ల 70 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. కన్జర్వేటివ్ పార్టీ గెలిస్తే ఇమ్మిగ్రేషన్ స్థాయిలను తగ్గిస్తామని ప్రధాని రిషి సునాక్ ఎన్నికల ప్రచార సభలో వాగ్దానం చేస్తున్నారు. బ్రిటన్‌లో ఇమ్మిగ్రేషన్ అనేది చాలా కాలంగా ఒక ప్రధాన రాజకీయ సమస్యగా ఉంది. వలస వచ్చేవారి వల్ల గృహ నిర్మాణం, విద్య, ఆరోగ్య రంగాలపై తీవ్ర ప్రభావం పడుతున్నది. తీవ్రమైన ఒత్తిడి కారణంగా సామాజిక ఐక్యతకు విఘాతం కలిగి గందరగోళ పరిస్థితులు తరుచుగా ఏర్పడుతున్నాయి. ఇతర యూరోపియన్ దేశాల నుండి స్వేచ్ఛగా బ్రిటన్‌లోకి వచ్చే వారిని కట్టడి చేయాలని ప్రభుత్వం భావించినా 2015 నుండి బ్రిటన్‌కు వలసలు ఏటికేడు పెరుగుతూనే ఉన్నాయి. 2023 లో ఆరు లక్షల 85 వేల మంది బ్రిటన్‌కు వలసలు వచ్చారు. ప్రధానంగా ఉన్నత విద్య కోసం విద్యార్థులు వస్తున్నారు. ఈ విద్యార్థులకు సంరక్షకులుగా సైతం పెద్ద సంఖ్యలో వస్తున్నారు. దీనిని నిరోధించేందుకు ప్రధాని రిషి కొన్ని చర్యలు తీసుకున్నప్పటికి ఫలితం కన్పించటం లేదు. దీనికి తోడు యూరప్ నుండి చిన్నచిన్న పడవలలో అనుమతి లేకుండా శరణార్థులు బ్రిటన్‌లోకి చొరబడుతున్నారు. ఈ కారణంగా బ్రిటన్‌లో ఇళ్ల అద్దెలు అడ్డు అదుపులేకుండా పెరిగిపోతున్నాయి. ఆర్థిక వెసులుబాటు తగ్గి ప్రభుత్వం బలహీన వర్గాల గృహ నిర్మాణ పథకాన్ని రద్దు చేసింది. దేశ జనాభా 6.7 కోట్లు ఉంటే సుమారు కోటిన్నర మంది వరకు దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్నారని సర్వేలు చెబుతున్నాయి. దేశంలో మూడు లక్షల కుటుంబాలకు అసలు నివాస గృహాలే లేవు. ఇళ్లు లేనివారికి చట్ట ప్రకారం 6 మాసాల పాటు ప్రభుత్వం నివాసం కల్పించాల్సి ఉంది. ఇళ్లులేక వీధుల పక్క, వివిధ ప్రాంతాలలో తల దాచుకుంటున్న పేదలపై 1000 పౌండ్లు జరిమానాగా విధిస్తున్నారు. దేశంలో ద్రవ్యోల్బణం పెరిగి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. జీవన వ్యయం ఎప్పటికప్పుడు పెరిగిపోతున్నది. ఉచిత ఆహార పొట్లాలకు డిమాండ్ బాగా పెరిగింది. రిషి పాలనలో వారి సంఖ్య వేల స్థాయి నుండి లక్షల స్థాయికి పెరిగిపోయింది. దీనితో శరణార్థుల పట్ల బ్రిటన్ ప్రభుత్వం కర్కశంగా వ్యవహరిస్తున్నది. శరణార్థులను పట్టుకుని రువాండ దేశం తరలిస్తున్నారు. అక్కడ వారికి బ్రిటన్‌లో ఆశ్రయం ఇవ్వాలా వద్దా అనే విషయం నిర్ధారించి పంపిస్తున్నారు. ఇష్టమైన వారు రువాండాలో ఉండవచ్చును లేక ఏ దేశమైనా వెళ్లవచ్చును. అర్హులైన వారిని మాత్రమే బ్రిటన్‌కు అనుమతి ఇస్తున్నారు. ఈ రకంగా రువాండాతో ఒప్పందం చేసుకుని వేల కోట్ల పౌండ్లు వారికి చెల్లిస్తున్నారు. ఇంగ్లీషు ఛానల్ దాటి వచ్చేవారు పట్టుబడి వెనక్కు తిరిగి వెళితే వారికి 3 వేల పౌండ్లు ఖర్చులు కింద ఇస్తున్నారు. ఈ సమస్యలన్నీ ప్రస్తుత ఎన్నికలను ప్రభావితం చేయనున్నాయి.

బ్రిటన్ ఎన్నికలలో ఎవరు గెలిచినా ఆర్థిక వ్యవస్థలోని ఒడిదుడుకులను ఎదుర్కోవలసి ఉంటుంది. 2016 లో యూరోపియన్ యూనియన్ నుండి బ్రిటన్ బయటకు రావటం, గ్రూప్ ఆఫ్ సెవన్‌లో యు.కె. ఎకానమీ బలహీనంగా ఉండటం, ఇంధన ధరలు రష్యా ఉక్రెయిన్ యుద్ధ కారణంగా పెరిగిపోవటం, కోవిడ్ ప్రభావం నుండి ఇంకా కోలుకోలేని పరిస్థితులు, కార్మికుల, వేతన జీవుల అసంతృప్తి, సమ్మె, ఆందోళనలు ఈ ఎన్నికలలో తీవ్ర ప్రభావాన్ని చూపించనున్నాయి. దీనికి తోడు ఆహార ధరల పెరుగుదల అగ్నికి ఆజ్యం తోడైనట్లు ప్రజల అసంతృప్తిని రెట్టింపు చేసింది. దీనితో ఆసుపత్రులు, పాఠశాలలో సమ్మెలు జరిగాయి. దీనివలన దేశ ఆర్థిక వ్యవస్థ మరింతగా కుదించబడి పొదుపు చర్యలకు ఉపక్రమించవలసి వచ్చింది. ఆర్థిక వ్యవస్థలోని సేవలు, తయారీ, నిర్మాణ రంగాలు క్షీణించి నిరుద్యోగం పెరిగిపోయింది. దేశమంతా అసంతృప్తి జ్వాలలు రగులుకుంటున్నాయి. ప్రజలు విసిగి, వేసారిపోయారు. ప్రభుత్వ పొదుపు విధానం పట్ల అసంతృప్తితో ఉన్నారు. ప్రభుత్వ విధానాలు వేలాది మంది మృతికి దారితీశాయి. దీనికి తోడు రిషిసునాక్ కుటుంబ సంపద రెండేళ్లలో 12 కోట్ల నుండి 65.1 కోట్ల పౌండ్లకు పెరిగిందనే కారణంగా ప్రధాని ప్రజాభిమానాన్ని కోల్పోతున్నారు. అందుకే 2024 బ్రిటన్ ఎన్నికలు ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నాయి. 2020 యూరోపియన్ యూనియన్ నుండి విడివడిన తర్వాత జరుగుతున్న తొలి ఎన్నికలు ఇవి.

# ఆయుష్మాన్ భారత్‌కు అనారోగ్యం!

ప్రధాని నరేంద్ర మోదీ ఎంతో ఆర్భాటంగా ప్రారంభించి, అంతకంటే గొప్పగా ప్రచారం చేసుకుంటున్న ఆయుష్మాన్ భారత్ అనారోగ్యంతో బాధపడుతున్నది. దేశంలోని పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని ప్రధాని ప్రకటించారు. కానీ, మందుల కొరత ఆరోగ్య కేంద్రాలను వేధిస్తున్నది. వసతుల లేమి రోగులను అల్లాడిస్తున్నది. తగినంత సిబ్బంది లేక వెలవెలబోతున్న కేంద్రాలు ఎన్నో. 2018లో మోదీ ప్రారంభించిన ఆయుష్మాన్ భారత్ పథకం ఆశయం గొప్పదేగానీ, ఆచరణలో మాత్రం విఫలమైంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆరోగ్య, సంరక్షణ వేదికలుగా తీర్చిదిద్దడమే ఈ పథకం లక్ష్యం. ప్రతి కేంద్రంలోనూ 12 ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ సేవలు అందుబాటులో ఉండాలి. 'ప్రాథమిక' అనే పేరును తీసేసి, 2022లో 'ఆరోగ్య మందిరాలు' అంటూ పేరుమార్చినప్పటికీ, వీటి తీరు మాత్రం మారనే లేదు. సేవలు మెరుగుపడలేదు. జలుబు, జ్వరం వంటి సాధారణ రుగ్మతలకు కూడా ప్రాథమిక చికిత్సతో సరిపుచ్చడమే తప్ప మెరుగైన వైద్య సేవలు లేవు. చాలా కేంద్రాల్లో వైద్యులు అందుబాటులో ఉండరు. ఒకవేళ విధులకు హాజరైనా, కొద్దిసేపు నామమాత్రంగా పని చేస్తారన్న విమర్శలు కోకొల్లలు. ప్రతి కేంద్రం వద్ద 'మీ కుటుంబ వైద్యుడు' అని కనిపించే బోర్డు రోగులను వెక్కిరిస్తుంది. సమాచార హక్కు చట్టం కింద 'స్కోల్' సేకరించిన సమాచారం ప్రకారం, కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా 1.70 లక్షల ఆరోగ్య మందిరాలు ఉన్నాయి. 23,744 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల్లోని 1.37 లక్షల ఉప కేంద్రాలను, 9,833 పట్టణ కేంద్రాలను అప్‌డేట్ చేశారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో కూడా బిజెపి నేతలు ఈ పథకం గురించి భజన చేశారు. దేశంలోని దాదాపుగా అన్ని గ్రామాలకూ ఆయుష్మాన్ భారత్ కేంద్రాలు ఆరోగ్య సంరక్షణ సేవలు అందిస్తున్నాయని ప్రకటించుకుంటున్నారు. ఈ పథకం విజయవంతమైందంటూ, లెక్కల గొప్పలు చెప్తున్నారు. పాత లెక్కలనే కొత్తగా చూపించడం బిజెపి నైతిక పతనానికి నిదర్శనం. అబద్ధాలను నిజాలుగా నమ్మించే ప్రయత్నం చేయడం బిజెపికి కొత్తకాదు. ప్రధానికి తిరుగే లేదు. మిగతా రంగాల విషయం ఎలావున్నా, ప్రజల ఆరోగ్యంపైనా మాటల గారడీలు మోదీకే చెల్లింది. కొన్ని ప్రాంతాల్లో ఆరోగ్య మందిరం కేవలం కాగితాల్లో మాత్రమే ఉండడం చేదు నిజం. లేని కేంద్రాలకు నిధులు మంజూరైనట్టు రికార్డుల్లో ఉండడం విచిత్రం. మరికొన్ని చోట్ల నామమాత్రంగా ఒక గది ఉంటుంది. అక్కడ సిబ్బంది ఉండరు. ఆసుపత్రి ఆనవాళ్లు కనిపించవు. రోగులు వచ్చే అవకాశమే లేదు. కొన్ని గ్రామాల్లో ఆరోగ్య మందిరాలు ఉన్నాయన్న విషయం అక్కడి ప్రజలకే తెలియని వైనం. రికార్డుల్లో మాత్రమే కనిపించే ఆరోగ్య మందిరాలతో అద్భుతమైన వైద్య సేవలు అందించడం బిజెపి సర్కారుకు మాత్రమే సాధ్యం! ఉన్న ఆరోగ్య మందిరాలకు వైద్యులు కరువు... మందుల కొరత.. 26.1 శాతం, అంటే, 44,603 కేంద్రాల్లో మాత్రమే నర్సు ఉన్నారు. కనీసం నర్సు కూడా లేని కేంద్రాల్లో ప్రసూతి సేవలు ఎలా సాధ్యమో, బిజెపి నేతలకు తప్ప ఎవరికీ అర్థంకాదు. నోటి, కంటి, ఇఎన్‌టి వైద్యసేవలు, మానసిక ఆరోగ్య సేవలు, మాతా శిశు సంరక్షం, ఒకరి నుంచి మరొకరికి వ్యాపించని వ్యాధుల నిర్ధారణ... నిర్వహణ.. ఉచిత వైద్యం.... ఇలా, అందాల్సిన ఎన్నో సేవలు అందకుండా పోవడం ప్రజల దౌర్భాగ్యం. సాధారణ రుగ్మతలకే గతిలేనప్పుడు.. అత్యవసర చికిత్సలు కోరుకోవడం అత్యాశే. ఇటీవల నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం 13 రాష్ట్రాల్లో కేన్సర్ స్క్రీనింగ్‌లో భారీ అంతరాలు ఉన్నాయి. నైపుణ్యం లేని లేదా సరైన శిక్షణ లేని సిబ్బంది చేసిన పొరపాటు అది. ఆ రిపోర్టుల ఆధారంగా, లేని రోగానికి ఎంత మంది చికిత్స చేయించుకున్నారో? ఎంత మంది అకారణంగా మృత్యు ఒడిని చేరారో? ఆయుష్మాన్ భారత్ గురించి భారీ ప్రకటనలు కాదు.. కనీస వైద్య సౌకర్యాల కల్పనకు కేంద్రం కృషి చేయాలి. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడడం మానుకోవాలి.





**రమ మారోజు**

# ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలను గౌరవించాల్సిన బాధ్యత ప్రధానిదే

భారత ప్రజాస్వామ్యం ఇంకెంత మాత్రం ఏకపక్షం కాకూడదని బలంగా కోరుకున్న ఓటర్ల విజ్ఞతతో ప్రదర్శించి..మొన్న జరిగిన ఎన్నికల్లో ప్రజా తీర్పును ఇచ్చారు. ఏ ప్రభుత్వమైనా తమకు మెజార్టీ ఉన్నదని ప్రతిపక్షాలను గౌరవించకుండా ఏకపక్షంగా పరిపాలన సాగిస్తుంటే తాజా ఫలితాలు అర్థం పడుతున్నాయి. ఇందుకు ఉదాహరణగానే 2023 డిసెంబర్ లో తెలంగాణలో రాష్ట్ర అసెంబ్లీకి జరిగినఎన్నికల్లోను, 2024 మే లో ఏపీ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లోను, దేశ వ్యాప్తంగా లోకసభకు జరిగిన ఎన్నికలోనూ ప్రజలు విలక్షణమైన తీర్పు ఇచ్చారు. భారతదేశ పార్లమెంటుకు 2024 లో జరిగిన ఎన్నికల్లో గత పది సంవత్సరాలుగా మెజార్టీ ఉన్నదని ఏకపక్షంగా విధానాలు చేపడుతున్న..బిజెపి నాయకత్వంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మెజార్టీని తగ్గించి ఇచ్చిన తీర్పే గుణపాఠం. నేడు ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం సంకీర్ణ ధర్మాన్ని పాటిస్తూ ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో వ్యవహరించాలని, ప్రజల ఆకాంకిస్తూ పట్టంకట్టారు, ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చే దిశగా ముందుకు సాగాలని, అంతేకాదు సామాఖ్య స్ఫూర్తికి పెద్దపీట వేస్తూ రాష్ట్రాలను కలుపుకొని వెళ్తేనే మనుగడ సాధిస్తామనేది కాదనలేని వాస్తవం. సంకీర్ణ రాజనీతి ప్రదర్శిస్తేనే దేశానికి క్షేమదాయకమని ఫలితాలు తెలపుతున్నవి నరేంద్ర మోడీ నాయకత్వన 71 మంది మంత్రులతో(60 బిజెపి+11ఎన్ డి ఏ) సంకిర్ణ ప్రభుత్వం కొలువు తీరింది.వీరికి కేటాయించిన కీలక శాఖలన్నీ బిజెపి నేతల చేతుల్లో పెట్టారు. బిజెపిని బలపరుస్తున్న ప్రాంతీయ పార్టీలకు తగిన గౌరవము దక్కలేదని విమర్శలు వస్తున్నాయి. 240 ఎంపీ స్థానాలతో పెద్ద పార్టీగా అవతరించిన బిజెపి, ప్రాంతీయ పార్టీల సహకారం లేనిదే ప్రభుత్వం ఏర్పడేది కాదు. ప్రాంతీయ పార్టీలను గౌరవించాల్సిన బాధ్యత జాతీయ పార్టీయైన బిజెపి పై ఉన్నది. ఇదే విషయాన్ని 2024 లో జరిగిన లోకసభ ఎన్నికలలో జాతీయపార్టీలని చెప్పుకుంటున్న బిజెపి, కాంగ్రెస్ జాతీయ నాయకత్వం ప్రాంతీయ పార్టీలను ఆదరించేలా గుర్తించాల్సి వచ్చింది. 2019లోజరిగిన 17వ సభ ఎన్నికల కన్నా 2024 లో జరిగిన ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీలసహకారము, ఫెడరలిజం విధానాన్ని పాటించాల్సిన అవసరం ఉన్నదని గుర్తింపు చేస్తున్నది. ఈ ఎన్నికలలో ప్రధాని మోడీ నాయకత్వన బిజెపికి సొంత బలం 303 నుంచి 240కి పడిపోగా, మరొక 53 స్థానాలతో ప్రాంతీయ పార్టీలు అండగా నిలవకపోతే బిజెపి మరొకసారి అధికారానికి రాగల అవకాశమే ఉండేది కాదు. అదేవిధంగా, ఇండియా కూటమికి 234 స్థానాలు రాగా ఇందులో కాంగ్రెస్ 99 మాత్రమే. తక్కిన 135 ఫెడరల్ శక్తులవి కావటం గుర్తించదగ్గది. ఇందులో మరొక విషయం కాంగ్రెస్ బలం 2019 నాటి 44 కన్నా దాదాపు రెట్టింపు అయిందని పలువురు ఆ పార్టీని, పార్టీ నాయకుని పొగుడుతున్నారు. కానీ ఆపార్టీ పొందిన 99 లో సుమారు 40 ఆయా రాష్ట్రాల్లోని ఫెడరల్ పార్టీలతో పొత్తుల వల్ల గెలిచినవి మాత్రమే. అనగా ఒంటరిగా బలం పెంచుకున్నది నామమాత్రమే అని చెప్పాలి. యూపీ, మహారాష్ట్ర, బీహార్, తమిళనాడు మొదలైన చోట్ల పొత్తులు లేనట్లయితే ఆ పరిస్థితి ఏ విధంగా ఉండేదో ఎవరైనా ఊహించవచ్చు.అదే పద్ధతిలో 2014 నుండి మెజారిటీ స్థానాలు పొంది అధికారంలో ఉన్న జాతీయ పార్టీయైన బిజెపి కి కూడా ఒక మేరకు ప్రాంతీయ పార్టీలతో ఒప్పందాల వల్లనే 240స్థానాలు లభించాయి. రెండు జాతీయ పార్టీల బలాబలాలను విశ్లేషించినట్లయితే అదే విధంగా ఫెడరల్ పార్టీల గెలుపు కన్నా 204 సీట్లను( ఎన్ డి ఏ లోని 53, ఇండియా కూటమిలోని 135, ఈ కూటమిలో లేని పార్టీలు, వ్యక్తులు కలిపి 16) చూసినట్లయితే పరిస్థితి ఏమిటో బోధపడుతుంది. ఆంధ్రలో టిడిపి జనసేన తో కలిసి బిజెపి 3 స్థానాలు దక్కించుకొన్నది. ఆంధ్రప్రదేశ్ లో స్వయంగా గెలవడం అంటూ గాని, రెండు పార్టీల 18 స్థానాలు తోడవడం గాని ఉండేది కాదు. అప్పుడు ఎన్డీఏ బలం కనీసం మెజార్టీ అయిన 272 దగ్గర బోటా బోటీగా ఆగిపో యేది.ఇండియా వంటి మహా వైవిధ్యత గల దేశంలో జాతీయాలకు, ఫెడరలిజానికి మధ్య సమతులమన్నది ఒక తప్పనిసరి అవసరం.మొత్తం 543 మంది సభ్యులు గల లోకసభలో(240 బిజెపి +99 కాంగి ) ఇతర పార్టీల బలం 188 నుంచి 204పెరిగింది. మొదటిసారి 1977లో జనతాపార్టీ పేరిట ఫెడరల్ శక్తుల కూటమి కేంద్రంలో అధికారానికి వచ్చినప్పటి నుంచి, తర్వాత 47 సంవత్సరాల పాటు మధ్య మధ్య చిన్నపాటి మద్దతుతో ఫెడరల్ శక్తులు ప్రభుత్వాల ఏర్పాటుకు కీలకము అవుతూనే వస్తున్నాయి. ఇప్పుడు 2024 లో కనిపిస్తున్నది కూడా అదే. జాతీయత పేరిట అధికారాన్ని తమ చేతిలో కేంద్రీకృతం చేసుకోవడంలో, రాష్ట్రాల హక్కులను హరించటంలో,ధనిక వర్గాల కోసం అంతర్గత వలసలను, అసమానత లను ప్రోత్సహించటంలో మొదట కాంగ్రెస్, ఆ తరువాత బిజెపి ఒకదానికొకటి తీసిపోలేదు. ఈ క్రమంలో వారిద్దరూ అన్ని రాజ్యాంగ వ్యవస్థలను సైతం బలహీనపరిచారు.

**మోడీ వైఖరిలో మార్పు రావాలి :** మోడీ ప్రభుత్వం ఇంతకు ముందు చాలా విషయాలపై ఎటువంటి వెలుసుబాటు ఇవ్వకుండా మొండిగా వ్యవహరించింది. తనకున్న మెజారిటీ సభ్యులతో చర్చలు లేకుండానే, ప్రతిపక్షాల అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకోకుండా అనేక బిల్లులు ఏకపక్షంగా ఆమోదించుకొన్నది.. రైతాంగ 'వ్యవసాయ చట్టాలకు' వ్యతిరేకంగా ప్రతిపక్షాలు నిరసస్తున్నప్పటికీ మొండిగా వ్యవహరించింది. దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నప్పటికీ కార్మిక చట్టాల్లో తీవ్రమైన మార్పులు తీసుకొచ్చారు. రైతు, ప్రజా,కార్మిక వ్యతిరక చట్టాల మూలంగా 2024 పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించుకుంది. ఇప్పటికీ మోడీ వైఖరిలో మార్పు వచ్చినట అగుపడట్లేదు.ఇప్పుడు ఏర్పడిన ప్రభుత్వంలో 17 స్థానిక పార్టీల కూటమిలో ఉన్నందున ఎన్నికల గుణ పాఠాలు నేర్చుకొని ఫెడరల్ సమాఖ్య స్ఫూర్తికి కట్టుబడుతూ, ఎదురేలేదని అహంకారాన్ని మోడీ, బిజెపి సంఘ పరివార్లు వదులుకోవాలి.. జాతి సమైక్యత,సమగ్రత, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి తోడ్పడాలి.

# 'జన్యుమార్పిడి' ఆహారమే శరణ్యమా?

ఇప్పుడు శాస్త్రవేత్తల నుంచి సామాన్యుడి వరకూ అందరినీ వేధిస్తున్న ప్రశ్న ఇది. జనాభా విస్ఫోటనం ఒకవైపు... మితిమీరిన పట్టణీకరణ మరోవైపు.. ఆహార ధాన్యాల కొరతకు కారణమవుతున్నాయి. అవసరాలు లేదా డిమాండ్‌కు, ఉత్పత్తికి మధ్య పెరుగుతున్న అగాథాన్ని పూడ్చడం అనుకున్నంత సులభం కాదు. అందుకే, వినియోగదారుడు ప్రత్యామ్నాయాలను ఎన్నుకుంటాడని లోనెల్ రాబర్ట్ రాబిన్స్ ఏనాడో స్పష్టం చేశాడు. పరిమిత వనరులు, అపరిమితమైన కోరికల కారణంగా, ప్రత్నామ్యాయాలు తప్పవన్నది అతని సిద్ధాంతం. ఈ ప్రత్యామ్నాయం అనేది రకరకాల వస్తుసేవల్లో సాధ్యమవుతుందిగానీ, ఆహారం విషయంలో పూర్తి స్థాయిలో అమలు పరచడం కష్టం. ఆకలి తీర్చుకోవడానికి ఖరీదైన ఆహారాల విషయం ఎలావున్నా, కనీసం రొట్టె లేదా అన్నం అయినా ఉండాలి. బియ్యం రకాలు మారవచ్చు. ఏదో ఒక ఆహారం ఉండితీరాలి. కానీ, క్రమంగా ఆహార ఉత్పత్తులు తగ్గిపోతున్నాయి. అవసరాలు పెరుగుతున్నాయి. మారుతున్న పరిస్థితులను గమనించిన శాస్త్రవేత్తలు జన్యుమార్పిడి ధాన్యాల ఉత్పత్తిపై విశేషంగా శ్రమిస్తున్నారు. కొత్త రకం వంగడాలను సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. క్రాస్ బ్రీడింగ్ అనేది కొత్తకాకపోయినా, పూర్తిజా జన్యు మార్పిడి చేయడం మాత్రం కొత్త విధానమే. సంప్రదాయ క్రాస్ బ్రీడింగ్‌లో తలెత్తుతున్న సమస్యలు, తగ్గుతున్న ఉత్పత్తులకు సమాధానంగా జన్యు మార్పిడి ఆహార ధాన్యాలను తెరపైకి వస్తున్నది. శాస్త్రబద్ధంగా, ప్రయోగశాల్లో పరీక్షించి, విజయవంతమైన విధానాలను మాత్రమే అనుసరిస్తారు కాబట్టి, ఇలాంటి ఆహారం వల్ల ప్రమాదం లేదని శాస్త్రవేత్తలు స్పష్టం చేస్తున్నారు. పైగా, అధిక మొత్తంలో ప్రొటీన్లు, విటమిన్లతో కూడిన ధన్యాలను ఉత్పత్తి చేయడం సాధ్యమని ఆశాభావంతో ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా వేగంగా పెరుగుతున్న ఆహార డిమాండ్ కారణంగా, వ్యవసాయ ఉత్పత్తి 2050 నాటికి 70 శాతానికి విస్తరించాలి. కానీ, ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఎఒ) అంచనా ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా ఏటా దాదాపు 40 శాతం పంటలు తెగుళ్ల వల్ల నాశనం అవుతున్నాయి. వాతావరణ మార్పుల ప్రభావంతో ఇది మరింత తీవ్రమయ్యే అవకాశం కూడా ఉంది. అయితే, మొక్కల్లో జన్యు మార్పిడి అనేది అధిక వ్యవసాయ ఉత్పాదకతకు, ఆహార భద్రతను కల్పించడానికి, పంట వృథాను తగ్గించడానికి ప్రయోజనకరంగా మారనుంది. దీనివల్ల ఆహారోత్పత్తి ఖర్చులు కూడా తగ్గి.. ప్రజలకు మరింత అందుబాటులోకి వస్తాయి. అధిక పంటల మనుగడ పర్యావరణానికి ప్రయోజనం చేకూరుస్తుంది. అంతేగాక, సాగు నీరు, రసాయన ఎరువులు వంటి వనరుల అవసరం కూడా తక్కువ అవుతుంది. దీంతో ఆహార కొరతను కూడా తీర్చవచ్చు. భవిష్యత్తు బయోమెడికల్ పరిశోధనలతో, మారుతున్న వాతావరణ పరిస్థితులను, కొత్త రకాల వ్యాధులను తట్టుకొని, చీడపీడల దాడులను సమర్థంగా ఎదుర్కోగల పంట రకాలను సృష్టించవచ్చని అంటున్నారు. సైన్స్ పరంగా అభివృద్ధి చేసిన జన్యు మార్పిడి ఆహార పంటలపై ప్రపంచ దేశాలు నిర్ణయాలు తీసుకోవాలి. ఇటీవల శాస్త్రవేత్తలు ఆవిష్కరించిన 'గోల్డెన్ రైస్'లో మీటా కెరోటిన్ (విటమిన్ ఎ) పుష్కలంగా ఉంది. ఇది పూర్తిగా జన్యు ఇంజనీరింగ్ ద్వారా తయారైనది. విటమిన్ ఎ పెరుగుదల , అభివృద్ధికి మరియు శరీరం యొక్క దృశ్య మరియు రోగనిరోధక వ్యవస్థలను ఆరోగ్యంగా ఉంచడానికి అవసరమైన సూక్ష్మ పోషకం. అంటువ్యాధులు, ఇన్ఫెక్షన్లు ప్రబలకుండా అడ్డుకుంటుంది. అంధత్వ నివారణకు ఉపయోగపడుతుంది. జన్యుమార్పిడి పంటలతో, ఇలాంటి అద్భుతమైన ధాన్యాన్ని సృష్టించవచ్చని శాస్త్రవేత్తలు అంటున్నారు. అయితే, పలు దేశాలు ఈ రకమైన ధాన్యాల ఉత్పత్తిని నిషేధించాయి. ఇటీవల ఫిలిప్పీన్ ప్రభుత్వం 'గోల్డెన్ రైస్' ఉత్పత్తులపై ఆంక్షలు విధించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించుకోవాలి. జన్యుమార్పిడి ఆహార ధాన్యాల విషయంలో ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించడానికి తగిన కారణాలు లేకపోలేదు. ఈ సాంకేతికను ఉపయోగించి, ఉద్దేశపూర్వకంగా వాటి ద్వారా వ్యాధులను ప్రబలింపచేసే ప్రమాదం ఉందన్న అనుమానం ప్రధానమైనది. ప్రస్తుతానికి అనుమానాలు ఉన్నప్పటికీ, భవిష్యత్ అవసరాలకు ప్రపంచ దేశాలన్నీ జన్యు మార్పిడి చేసిన ఆహారాన్ని అంగీకరించక తప్పదు. భవిష్యత్ తరాలకు ప్రస్తుతం సంప్రదాయ పద్ధతుల్లో పండిస్తున్న ధాన్యాలు, ఆహార పదార్థాలు అందుబాటులో ఉండకపోవచ్చు. ఇకపై 'సర్వం జన్యుమయం'.



# గత పాలకుల వైఫల్యంతోనే అభివృద్ధి అస్తవ్యస్తం

పానగల్ ఫ్లై ఓవర్ సర్వీస్ రహదారి, డ్రైనేజీకి అదనంగా రూ.5 కోట్లు

నల్లగొండ ఔటర్ రింగురోడ్డులో భూనిర్వాసితులకు మార్కెట్ రేటు కట్టిస్తాం : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి





**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి :** గత పాలకుల వైఫల్యంతోనే నల్లగొండ పట్టణంలో అభివృద్ధి పనులు అస్తవ్యస్తంగా తయారయ్యాయని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీశాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విమర్శించారు. డ్రైనేజీ లైన్ తీయకుండా హడావుడిగా చేసిన తప్పిదంతోనే పానగల్ ఫ్లైఓవర్ వద్ద డ్రైనేజీ నీటితో ప్రజలకు ఇబ్బందులు తలెత్తాయన్నారు. రూ. 5.5కోట్లు మంజూరు చేయించి భూగర్భ డ్రైనేజీ పనుల ను పూర్తి చేయిస్తున్నామన్నారు. పట్టణంలో ఎంతవర్షం వచ్చినా చుక్క నీరు నిలవకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. సోమవారం పానగల్ ఫ్లై ఓవర్ సర్వీస్ రహదారిలో రూ.5 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు , కాంట్రాక్టర్లకు మంత్రి ఫ్లైఓవర్ నిర్మాణంపై పలు సూచనలు చేశారు. మ్యాన్ హోల్స్ వద్ద క్యూరింగ్ బాగా చేయాలని, పట్టణానికి డ్రైనేజీ సమస్య లేకుండా, శాశ్వత పరిష్కారం ఉండేలా పనులు చేయాలన్నారు. జాతీయ రహదారిని పట్టణంలో నుంచి తీసుకెళ్లడం ద్వారా రామాలయం, చర్చి, ఆంజనేయస్వామి గుడి, కబరస్తాన్, దేవరకొండ రోడ్ లోని షాపులు వంటివి కోల్పోతున్నారు. పట్టణం నడ్డిబొడ్డు నుండి జాతీయ రహదారి వెళ్లకుండా పట్టణం అవతలి నుండి రూ.700 కోట్ల వ్యయంతో రింగ్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామన్నారు. పట్టణంలోకి భారీ వాహనాలు రాకుండా ఔటర్ రింగ్‌రోడ్డు పైనుంచి వెళ్లేలా పనులు ప్రారంభించబోతున్నామని తెలిపారు. పానగల్ వద్ద ఛాయా సోమేశ్వరాలయం సమీపంలో ఇందిరా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి చౌరస్తాను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. చందనపల్లి వద్ద ఉన్న డంపింగ్‌యార్డ్‌లో ట్రీట్మెంట్ ప్లాంటు ఏర్పాటు చేయబోతున్నామని, దేవరకొండరోడ్‌లో ఉన్న సెయింట్ ఆల్ఫ్సెన్స్ హైస్కూల్ వద్ద ఎస్కలేటర్‌తో కూడిన రోడ్ ఓవర్‌బ్రిడ్జిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీంతో విద్యార్థులకు రోడ్డుపై ప్రమాదాలు జరగకుండా నివారిస్తున్నామన్నారు. నల్లగొండ అవుటర్ రింగ్‌రోడ్డు కింద భూములు, ఇండ్ల స్థలాలు కోల్పోయే వారికి మార్కెట్ ధర ప్రకారం పరిహారం అందించడమే కాకుండా, ప్రత్యామ్నాయంగా ఇళ్లస్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. పట్టణంలో ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు చేస్తామన్నారు. పనులను పరిశీలించిన వారిలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్‌తో పాటు కౌన్సిలర్లు, అధికారులు తదితరులు ఉన్నారు.

## త్యాగాలకు ప్రతీక బక్రీద్


**నల్లగొండ :** త్యాగాలకు ప్రతీక బక్రీద్ అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా సోమవారం జిల్లాకేంద్రంలోని మునుగోడు రోడ్డులో ఉన్న ఈద్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో మంత్రి పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. మంత్రివెంట పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, ఎస్‌పి చందనాదీప్తి, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఎఎస్‌పి రాములు నాయక్, ఆర్‌డిఓ రవి, డిఎస్‌పి శివరాం రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ బొద్దుపల్లి లక్ష్మి శ్రీనివాస్ ఉన్నారు.

# గ్రామాల సమగ్రాభివృద్ధే ధ్యేయం

ఎమ్మెల్యే బాలునాయక్



**ప్రజాపక్షం/చందంపేట :** గ్రామాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తామని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. చందంపేట మండలంలోని తేల్దేవరపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు , దేవాలయ ఆర్చి నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే బాలునాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందంపేట మండలాన్ని గత ప్రభుత్వం ఎడారిగా మార్చిందని రాబోవు రోజుల్లో మండలంలోని నక్కలగండి ప్రాజెక్టును పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరు అందిస్తామన్నారు. కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ జాల నరసింహారెడ్డి, మండల అధ్యక్షులు బద్యానాయక్, ఎంపిపి పార్వతి, జెడ్పిటిసి బుజ్జి, పిఏసిఎస్ చైర్మన్ శ్రీశైలం, హరికృష్ణ, గోవింద్, లక్ష్మణ్, మహాలక్ష్మయ్య, భరత్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.



## విద్యతోనే సమగ్ర అభివృద్ధి

**కొండమల్లేపల్లి;** విద్యతోనే సమగ్ర అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ అకాడమీ కళాశాల, ఐఐటి అకాడమీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మారుమూల ప్రాంతంలో బడుగుబలహీన వర్గాల విద్యార్థుల కోసం కళాశాల, ఐఐటి నీట్ అకాడమీని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కళాశాల యజమాన్యం చింతపల్లి విజయలక్ష్మి, నరేంద్రశర్మ, సురేంద్రశర్మ, అమరేంద్ర శర్మ, డైరెక్టర్ సుమలతశర్మ, మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, ఎంపిపిలు బిక్కునాయక్, నల్లగాసు జాన్‌యాదవ్, పిఏసిఎస్ చైర్మన్లు డా. వేణుధర్‌రెడ్డి, జాలె నరసింహారెడ్డి, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, ఊట్కూరి వేమన్‌రెడ్డి, కుంభం శ్రీనివాస్‌గౌడ్, గంధం సురేష్, కొర్ర రాంసింగ్‌నాయక్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్

ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** భువనగిరి పట్టణంలోని నూతన ఈద్‌గాలో ఈద్ ఉల్ అదహ బక్రీద్ పండుగ సందర్భంగా వేడుకల్లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు సంతోషంగా పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతం శెట్టి పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పీసీసీ కార్యదర్శి తంగెళ్లపల్లి రవికుమార్, పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, అవేస్ చిస్తీ, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండీ మజహర్, కౌన్సిలర్ ఎండీ సలావొద్దీన్, అమానత్ తదితరులు పాల్గొన్నారు.






## ప్రతిఒక్కరూ సోదరభావంతో మెలగాలి

**సూర్యాపేట రూరల్ :** సమాజంలో ప్రతిఒక్కరు సోదరభావంతో, నీతినిజాయితీతో మెలగాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని బాషానాయక్ తండా సమీపంలోని ఈద్గాలో జరిగిన బక్రీద్ వేడుకల్లో మంత్రి పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగానికి బక్రీద్ పండుగ నిదర్శనమన్నారు. కార్యక్రమంలో మతపెద్దలు అత్తర్ మౌలానా, సయ్యద్ సలీం, కరీం, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, కౌన్సిలర్ తాహెర్, జెడ్‌పిటిసి జీడి భిక్షం, నాయకులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్, రఫీ, ఆకుల లవకుష, మద్ది శ్రీనివాస్, జానునాయక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్రాయి పండుగ వేడుకలు

హాజరైన ప్రముఖులు



**ప్రజాపక్షం/మోటకొండూరు :** మోటకొండూరు మండల కేంద్రంలో శనివారం మొదలైన బొడ్రాయి, దుర్గమ్మ పండుగ వేడుకలలో ఆదివారం మాజీ మంత్రులు తన్నీరు హరీష్‌రావు, గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి ఆలేరు, తుంగతుర్తి, నకిరేకల్, భువనగిరి మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, బూడిద బిక్షమయ్యగౌడ్, గాదరి కిషోర్‌కుమార్, చిరుమర్తి లింగయ్య, పైళ్ల శేఖర్‌రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులు సూదగాని హరిశంకర్ గౌడ్, వస్పరి శంకరయ్య, ఎంఆర్‌పిఎస్ నాయకులు వంగపల్లి శ్రీనివాస్, మోటకొండూర్ మాజీ సర్పంచ్ వడ్డబోయిన శ్రీలత, కాంగ్రెస్ నాయకులు బుగ్గ శ్రీశైలం, బాస్కరుని రఘునాధరాజు తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సిఐ బక్రీద్ శుభాకాంక్షలు




**ప్రజాపక్షం /అయిజ :** శాంతినగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కెఎస్ రత్నం ముస్లిం సోదరులకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా నిర్వహించుకునే పండుగల్లో మొదటిది రంజాన్ రెండవది బక్రిద్ అన్నారు. బక్రిద్ మాసంలో పేదలకు, బంధులకు, ఇరుగు, పొరుగు వారికి సాయం చేయడం అభినందనీమన్నారు. అల్లా భోధనలను అనుసరించి విశ్వాసంగా ఉంటారన్నారు. అల్లా దయ ప్రతి ముస్లిం సోదరునికి ఉండాలని ఆకాంక్షించారు. బందోబస్తులో భాగంగా పట్టణ ఎస్సై విజయబాస్కర్, పోలీసు సిబ్బందిలో విధులు నిర్వహించారు.

# మద్యం ధరల పెంపుపై తర్జనభర్జన

ఎపిలో మద్యం పాలసీ వెల్లడైన తరువాతే నిర్ణయం

ముడిసరుకుల ధరలు పెరిగిన నేపథ్యంలో ధరలు పెంచాలంటూ ప్రభుత్వంపై మద్యం కంపెనీల ఒత్తిడి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్రంలో మద్యం ధరలు పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు చేపట్టిందా అనే అనుమానాలు కలుగుతున్నాయి. మద్యం తయారీకి అసరమైన ముడిపదార్థాల ధరలు పెరగడంతో అందుకు అనుగుణంగా తమకుకూడా ధరలు పెంచాలంటూ మద్యం తయారీ కంపెనీ యాజమాన్యాలు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తుండడం అనుమానాలను రేకెత్తిస్తుంది.మరోపక్క ప్రభుత్వ ఖజానా అంతంత మాత్రంగా ఉండడం కూడా ధర పెంచాలనే ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. ధరలు పెంచాలన్నా, తగ్గించాలన్నా పక్క రాష్ట్రాల మద్యం ధరలను ఇక్కడి అధికారులు బేరీజు వేసుకుంటారు. దాన్ని బట్టే ఇక్కడ ధరలను నిర్ణయించే అవకాశాలు ఉంటాయి. అయితే పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా ఏర్పడిన టిడిపి ప్రభుత్వం మద్య ధరలను తగ్గిస్తామంటూ తన ఎన్నికల సందర్భంగా తెలిపింది. ఇదిగనుక వారు ధరలను నిజంగానే తగ్గిస్తే ప్రతిఫలం తెలంగాణ మద్యం ధరలపై పడుతుంది. మద్యం పాలసీపై అక్కడి ప్రభుత్వం తీసకునే నిర్ణయం వెలువడేంత వరకు వేచి చూడాలని తెలంగాణ ఎక్సైజ్ అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఎపి, తెలంగాణలో మద్యం ధరలను పోల్చి చూస్తే పెద్దగా తేడాఏమి లేదని అధికారులు అంటున్నారు. అయితే ఎపిలో పేరుగాంచిన మద్యం లేదని, ప్రస్తుతం ప్రభుత్వం దీనిపై ఏ నిర్ణయం తీసుకుంటుందో ఇక్కడి అధికారులు ఎదురు చూస్తున్నారు. గతంలో తెలంగాణలో 2023 మార్చి 10వతేదీన అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం మద్యం ధరలను పెంచింది. నిర్ణయించిన ధరలను మళ్లీ సవరించాలంటే మద్యం తయారీ దారులతో కనీసం రెండేళ్ల ఒప్పందం ఉంటుంది. నిబంధనల ప్రకారం చూసుకుంటే ప్రభుత్వం 2025లో మద్యం ధరలను నిర్ణయించాల్సి ఉంటుంది. అయితే ప్రభుత్వ లోటు బడ్జెట్‌ను దృష్టిలో పెట్టుకుంటే మాత్రం ఎప్పుడైనా మద్యం ధరలను నిర్ణయించే అధికారం కూడా ప్రభుత్వానికి ఉంటుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలుకు సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే ప్రస్తుతం ఉన్న రాష్ట్ర బడ్జెట్ పెరగాల్సి ఉంది. అందుకు మద్యం ధరలను పెంచడం సులభమైన మార్గం. గత ప్రభుత్వం మార్చిలోనే ధరను పెంచాలని అనుకుంది. అయితే, ఎన్నికల కారణంగా ధరల పెంపు వాయిదా పడింది. ఇప్పుడు ఎన్నికల కోడ్ కూడా ముగియడంతో ధరల పెంపునకు సిద్ధమవుతోంది ప్రభుత్వం.అన్ని బ్రాండ్ల మద్యంపై 20 నుంచి 25 శాతం వరకు ధరలు పెంచనున్నట్లు సమాచారం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మద్యం అమ్మకాల ద్వారా ఏటా రూ.37 వేల కోట్ల ఆదాయం సమకూరుతోంది. దీన్ని కనీసం రూ.50 వేల కోట్లకు పెంచాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. ధరలు పెంచాలంటూ ఎక్సైజ్ శాఖలో ఉన్న స్వయంప్రతిపత్తిగల కమిటి ముందు అధ్యాయనం చేసి ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పిస్తుంది. ఈ నివేదికపై తుది నిర్ణయం మాత్రం ప్రభుత్వమే తీసుకుంటుంది.

## కార్యకర్తలకు అండగా ఉంటాం

**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** పార్టీ కార్యకర్తల కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. అడవిదేవులపల్లి మండలం జీలకరకుంటతండాకు చెందిన రమావత్ రూప్లా గత సంవత్సరం అక్టోబర్‌లో ప్రమాదవశాత్తు మృతిచెందగా అతనికి పార్టీ సభ్యత్వం ఉండడంతో పార్టీ నుంచి మంజూరైన రూ.2లక్షల బీమా చెక్కును సోమవారం మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డితో కలిసి కుటుంబసభ్యులకు అందచేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, ఫకీరానాయక్, ఆంగోతు లలితహాతీరాంనాయక్, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ కార్పొరేషన్‌లో 'ఇంటి' పన్ను దొంగలు

నాన్‌రెసిడెన్షియల్ బిల్డింగ్స్‌కు రెసిడెన్షియల్ ట్యాక్స్

బిల్డింగ్ యజమానుల నుంచి మామూళ్లు

చక్రం తిప్పుతున్న రెవెన్యూ అధికారి




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో 'ఇంటి' పన్ను దొంగలు సంస్థ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. భవన నిర్మాణాల అసెస్‌మెంట్‌లోని లోపాలే ఆదాయ వనరుగా మార్చుకున్న ఓ మున్సిపల్ రెవెన్యూ అధికారి అందినకాడికి దండుకుంటున్నారు. పదేళ్లుగా మున్సిపల్ కార్యాలయంలోనే తిష్ఠ వేసిన సదరు రెవెన్యూ అధికారి చక్రం తిప్పుతున్నారు. అక్రమంగా నాన్ రెసిడెన్షియల్ భవనాలకు రెసిడెన్షియల్ ట్యాక్స్ చెల్లించే విధంగా భవన నిర్మాణాల యజమానుల నుంచి మామూళ్లు వసూలు చేసి మున్సిపల్ ఆదాయనికి గండికొడుతూనే దండిగా దండుకుంటున్నారు. ఇవన్నీ నగరపాలక సంస్థ అధికారులు, పాలకుల కనుసన్నల్లోనే జరుగుతున్నా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. కరీంనగర్ నగర పాలక సంస్థలో అవినీతి అక్రమాలు షరా 'మామూళ్లే' అన్నట్లుగా సాగుతూనే ఉంది. గత ప్రభుత్వంలో పదేళ్లపాటు బిఆర్ఎస్ పాలకవర్గం.. మరోవైపు సహకరించే అధికారుల తీరుతో ప్రజాధనం అవినీతిపాలవుతోంది. కరీంనగర్ నగరపాలక సంస్థలోని అన్ని విభాగాల్లో ఇదే తంతు కొనసాగుతోంది. ఏళ్ల తరబడి తిష్టవేసిన అధికారుల తీరుతో ఆదాయానికి గండి పడుతుండగా వారు మాత్రం దండిగా దోపిడీకి పాల్పడుతున్నారు. మున్సిపల్‌లోని ఓ రెవెన్యూ అధికారి నిర్వాకంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దాదాపు 10 సంవత్సరాలు పాటు మున్సిపల్ కార్యాలయంలో తిష్టవేసిన అతనికి పాలకవర్గం, గత ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు ఆశీస్సులు దండిగా ఉన్నట్లు స్పష్టమవుతోంది. అంతులేని అవినీతికి పాల్పడుతున్న సదరు రెవెన్యూ అధికారికి అన్నీ తెలిసిన ఉన్నతాధికారులు, పాలకవర్గం ఆశీస్సులతో చక్రం తిప్పేస్థాయికి ఎదిగారు.

### భవనం కమర్షియల్.. పన్ను రెసిడెన్షియల్..

కరీంనగర్ నగరంలో ప్రధానంగా వ్యాపార భవన సముదాయాలే కేంద్రంగా సదరు రెవెన్యూ అధికారి అవినీతికి పాల్పడుతుండగా నగరపాలక సంస్థ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. అక్రమంగా నాన్ రెసిడెన్షియల్ భవనాలకు రెసిడెన్షియల్ ట్యాక్స్ చెల్లించేలా భవన యజమానులతో కుమ్మక్కవుతున్నారు. నగరంలోని పెద్దగా పేరుమోసిన మార్ట్‌లు, మాల్స్, వ్యాపార సముదాయాలు, విద్యాసంస్థలు ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు ఎగ్గొట్టేందుకు అధికారులే సహకరిస్తున్నారు. నాన్ రెసిడెన్షియల్ భవనాలను రెసిడెన్షియల్ భవనాలుగా చూపించి పన్నులు చెల్లిస్తున్నా వాటిని గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన రెవెన్యూ అధికారి మామూళ్ల మత్తుతో కనీసం వాటిపైపు కన్నెత్తి చూడకుండా సంస్థ ఆదాయానికి గండికొడుతున్నారు. ఈ విషయమై పత్రికలు, సామాజిక కార్యకర్తలు ప్రశ్నిస్తున్నా సదరు అధికారి నిర్లక్ష్యపు సమాధానమిస్తూ అన్నీ నిబంధనల మేరకే జరుగుతాయంటూ దాటవేస్తున్నారు. కాగా అసెస్‌మెంట్‌లోని లోపాలను ఎత్తిచూపుతూ తప్పించుకుంటున్నారు. అదే ఆయనకు ఆదాయ వనరుగా మారిందనే విమర్శలున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కళ్లు తెరిచి రెవెన్యూ అధికారిపై చర్యలు తీసుకోకపోతే ఈ దందా ఇలాగే కొనసాగే అవకాశం లేకపోలేదు.

## కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి : సాబీర్‌పాషా




**ప్రజాపక్షం/బూర్గంపాడు :** కార్మికుల సమస్యల పరిష్కారం కోరం నిరంతరం కృషి చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యచారి అన్నారు. సోమవారం మండల పరిధిలోని సారపాక కపర్తి భవన్‌లో సిపిఐ మండల కార్యవర్గ సమావేశం సబ్కా నాగేశ్వరారవు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ సంఘటిత అసంఘటిత రంగాల కార్మికుల సమస్యల పరిష్కారం కోరకు నిరంతరం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఎఐటియూసి జిల్లా అధ్యక్షులు నరాటి ప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 23న సారపాకలో జరుగు ఎఐటియుసి జిల్లా మహాసభను జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో ఎఐటియుసి జిల్లా నాయకులు కేవి రావు, నియోజకవర్గ కార్యదర్శి పుల్లారెడ్డి, మండల నాయకులు బర్ల వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, సిపిఐ మండల కార్యదర్శి ముష్వ వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి పాండవుల భిక్షం, నాయకులు జహీర్, ముదిగొండ బాలకృష్ణ, ముంతాజ్, వంకాయలపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను గందరగోళానికి గురిచేయొద్దు : గన్నా చంద్రశేఖర్



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** రుణమాఫీ, రైతుభరోసా విషయాలలో రాష్ట్ర ప్రభుత్వం రైతులను గందరగోళానికి గురిచేయవద్దని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చి హామీలను యధాతధంగా అమలు చేయాలన్నారు. వ్యవసాయ ప్రాతిపదికన రుణం పొందిన ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింప చేయాలని కోరారు. తెల్లరేషన్‌కార్డు లాంటి కొత్త నిబంధనలు తీసుకరావడం వలన ప్రభుత్వం పట్ల రైతులకు విశ్వసనీయత, గౌరవం సన్నగిల్లుతుందన్నారు. రుణమాఫీ, రైతుభరోసా విషయంలో ఎటువంటి షరతులు విధించకుండా పంట పండే ప్రతి వ్యవసాయ భూమికి రుణమాఫీ, రైతు భరోసాను వర్తింప చేయాలన్నారు. కౌలు రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడి, తక్కువ ధరలకు ఎరువులు అందిస్తూ గిట్టుబాటు ధరను ధాన్యానికి కల్పించడం వలన కౌలు రైతులకు న్యాయం చేయవచ్చన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గసభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లీశ్వరీ, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు దొంతగాని సత్యనారాయణ, యల్లావుల రమేష్, జక్కుల రమేష్ పాల్గొన్నారు.


## దేవాలయాలను అభివృద్ధి చేస్తాం

ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్



**ప్రజాపక్షం/పెగడపల్లి :** ప్రభుత్వ పరంగా దేవాలయాలను అభివృద్ధి చేస్తామని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని నందగిరి గ్రామంలో నిర్వహించిన సౌడాలమ్మ అమ్మవారి బోనాల మహోత్సవంలో సోమవారం విప్ అడ్లూరి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికై కృషి చేస్తాన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బుర్ర రాములు, జిల్లా ఉపాధ్యక్షులు ఒరుగుల శ్రీనివాస్, నాయకులు చాట్ల విజయభాస్కర్, గోగూరి సతీష్ రెడ్డి, వడ్లూరి ప్రవీణ్ కుమార్, కడారి తిరుపతి, పూసాల తిరుపతి, సంధి మల్లారెడ్డి, తడగొండ రాజు, అశోక్ రెడ్డి, తౌటు గంగాధర్, పటేల్ సత్యనారాయణ రెడ్డి, జీల రాకేష్, అమిరిశెట్టి మల్లారెడ్డి, మధుసూధన్ రెడ్డి, మూల రాంరెడ్డి, ఎడ్ల శ్యామ్ సుందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, కుంటాల అంజయ్య, విష్ణు, నర్కుల గంగారాం ఉన్నారు.


## బిసి బంధు రుణాలు ఏమయ్యాయి?



**ప్రజాపక్షం/జమ్మికుంట :** ఎన్నికలకు ముందు బిసిలకు లక్ష రూపాయల లోను మంజూరు చేస్తానని మాయమాటలు చెప్పి ఓట్లు వేసుకున్న పాడి కౌశిక్‌రెడ్డి.. అవి ఎక్కడికి పోయాయో చెప్పి నియోజకవర్గంలో తిరగాలని ఇల్లందకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి డిమాండ్ చేశారు. సోమవారం జమ్మికుంటలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే ఎన్నికలకు ముందు కులవృత్తుల వారికి బిసి బంధు లోన్లు లక్ష రూపాయల కోసమై ఈ ప్రాంత బిసిలు కులం సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకుని తహసీల్దార్ ఆఫీసు చుట్టూ తిరిగి ఖర్చులపాలయ్యారని, బిసి బంధు రుణాలకు దరఖాస్తు పెట్టుకోగా అందరికీ మంజూరయ్యాయని, తన వద్దే చెక్కులు ఉన్నాయని చెప్పిన పాడి కౌశిక్ రెడ్డి బిసిలను మోసం చేశారన్నారు. ఆ బిసి లోన్లను ఏం చేశారో బహిరంగపరచాలన్నారు. లేనిపక్షంలో బిసిలంతా ఏకమై హుజురాబాద్ నియోజకవర్గంలో తిరగనియ్యమని హెచ్చరించారు.

## మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు

సూర్యాపేట మాజీ కలెక్టర్ వెంకట్రావ్



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకరావడంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల సహకారం అభినందనీయమని సూర్యాపేట జిల్లా మాజీకలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో తాను పని చేసినంత కాలం ప్రజా సమస్యలను తనదృష్టికి తీసుకవచ్చి వాటిని పరిష్కరించేలా, ఎన్నికలను విజయవంతం చేయడంలో మీడియా ప్రతినిధులు ఎంతో సహకరించారన్నారు. సహకరించిన ఎలక్ట్రానికి, ప్రింట్ మీడియాకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో ప్రస్తుత కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్‌కు అదే చేయూతను అందించాలన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/గోవిందరావుపేటః** గోవిందరావుపేట గ్రామానికి చెందిన కొత్తపల్లి ప్రసాదరావు తల్లి కొత్తపల్లి పద్మావతి ప్రథమ వర్థంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి మంత్రి సీతక్క సోమవారం నివాళులు అర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇర్సవడ్ల వెంకన్న, కనతల నాగేందర్‌రావు, సీతారాంనాయక్,జెట్టి సోమయ్య, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## వినియోగదారుల కోసమే ప్రజావాణి




**ప్రజాపక్షం/రాయపర్తి:** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాయపర్తి ఏఈ పెద్ది రవళి అన్నారు. ప్రతి సోమవారం ప్రజావాణి ఉంటుందని పేర్కొన్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రజా వాణి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను దరఖాస్తుల ద్వారా ఇవ్వాలని చెప్పారు. వినియోగదారులు చేసే ఫిర్యాదులను సమీక్షించి సకాలంలో పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. నేడు బక్రీద్ పండుగ ఉన్నప్పటికీ ప్రజావాణి నిర్వహించినట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ కీర్తన, లైన్ మెన్ బడితపురం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా కూల్చిన తాటిచెట్ల పరిశీలన



**ప్రజాపక్షం/ఆత్మకూరు:** కల్లు బారుతున్న తాటిచెట్లను, ఈత చెట్లను తొలగించిన భూస్వామి గౌడ కులస్థుల ఫిర్యాదుతో ఎక్సైజ్ పోలీసులు పరిశీలించారు. సోమవారం మండల కేంద్రంలో ఇటీవల కూల్చివేసిన తాటి, ఈత చెట్లను పరకాల ఎక్సైజ్ సీఐ తానాజీ, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జనగాం బిక్షపతి, గౌడ సంఘం పెద్ద మనుషులు విలాసాగరపు స్వామి, ఏడుకొండ పైడి గీత కార్మికులతో కలిసి ఎక్సైజ్ పోలీసులు కూల్చివేసిన చెట్లను పరిశీలించి చుట్టుపక్కల రైతులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. చెట్లను కూల్చివేసిన వారిపై కేసులు నమోదుచేస్తామని ఎక్సైజ్ పోలీసులు భరోసా ఇచ్చినట్లు గౌడ కులస్థులు తెలిపారు.

## వర్షాల కోసం రైతులు పూజలు



**ప్రజాపక్షం/సంగెం:** వర్షాలు పడతాయనే ఉద్దేశంతో చాలా మంది రైతులు చేన్లను చదును చేసుకొని విత్తనాలు వేసుకున్నారు. వర్షాలు పడక పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాలు పడాలని సోమవారం సంగెం మండల కేంద్రంలో రైతులు, మహిళలు రోకలి కర్రకు కొత్త క్లాత్ గుడ్డ కట్టి అందులో కప్పను ఉంచి వేపాకు కట్టి కప్పతల్లి అంటూ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ వర్షాలు కురవాలని గ్రామస్థులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరస్వామి, శ్రీనివాస్, సరోజనతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## సన్న రకం ధాన్యమే పండిస్తాం



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండల కేంద్రంలోని గణపసముద్రం చెరువు ఆయకట్ట రైతులు సోమవారం సమావేశమయ్యారు. రైతులందరూ సన్న రకం ధాన్యాన్ని పండించాలని తీర్మానం చేసుకున్నారు. నేటినుండి గణప సముద్రం చెరువు నుండి కాలువల నుండి నీటిని విడుదల చేశామని తెలిపారు. రైతులందరూ సకాలంలో నార్లు పోసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పిఏసిఎస్ వైస్ చైర్మన్ సిరిగినేని బాబురావు, ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, పిఏసిస్ డైరెక్టర్ గుర్రం సురేష్ గౌడ్, గోరంట్ల ప్రశాంత్ పచిమట్ల స్వామి, కొమ్మర శ్రీనివాస్ రెడ్డి, కసిరెడ్డి వెంకటరమణారెడ్డి, గుర్రం తిరుపతి గౌడ్, చింతనిప్పుల మధు, మండ అశోక్, మేకల డబ్బులు, బానోత్ రాజు, నారగాని సురేష్ గౌడ్, దయ్యాల భద్రయ్య, మామిండ్ల సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

## సత్వరమే సమస్యలు పరిష్కారం




**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం 'ప్రజావాణి' నిర్వహిస్తున్నట్లు నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి తెలిపారు. సోమవారం హనుమకొండ సర్కిల్, రూరల్ డివిజన్‌లోని భీమదేవరపల్లి సబ్ డివిజన్, సెక్షన్ ఆఫీస్, ఇఆర్‌ఓ ఆఫీస్‌ల్లో నేడు నిర్వహించిన విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాల్లో సిఎండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ గ్రామాన విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని వివరించాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన పిర్యాదులను పరిష్కరించాలని, టిజి ఎన్‌పిడిసిఎల్ 16 సర్కిళ్ల పరిధిలో అన్ని ముఖ్య కార్యాలయాలు సర్కిల్ ఆఫీసు, డివిజనల్ ఆఫీస్ ఇఆర్‌ఓ, సబ్ డివిజన్ ఆఫీస్, సెక్షన్ ఆఫీసులలో ప్రతి సోమవారం ఉదయం 10గంటల నుండి ఒంటి గంట వరకు మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పిర్యాదులు చేయవచ్చని తెలిపారు. వినియోగదారులకు మరింత చేరువలో విద్యుత్ ఉద్యోగులు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కార వేదికగా విద్యుత్ ప్రజావాణి దోహదపడుతుందని సిఎండి పేర్కొన్నారు. ఆయన వెంట హనుమకొండ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.వెంకట రమణ, డిఇ (టెక్నికల్) కె. అనిల్ కుమార్, ఎడిఇ రాజు, ఎఇ లక్ష్మణ్ నాయక్, ఎఎఇ శ్రీలత తదితరులు ఉన్నారు.

# మైనారిటీల సంక్షేమమే ధ్యేయం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** మైనార్టీల సంక్షేమానికి, అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తుందని అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం బక్రీద్ పండగను పురస్కరించుకొని వరంగల్ నగరంలోని ఎల్‌బినగర్, మట్టేవాడ, మిల్స్ కాలనీ ఈద్గాలలో నిర్వహించిన ప్రార్థన కార్యక్రమాల్లో మంత్రి సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రికి ముస్లిం మత పెద్దలు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ తమ కుటుంబ సభ్యురాలిగా భావించి తనను ఈద్గా ప్రార్థనా కార్యక్రమాలకు ఆహ్వానించిన ముస్లిం మత పెద్దలకు, ఈద్గా కమిటీ సభ్యులకు, ప్రజలకు మంత్రి సురేఖ ధన్యవాదాలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు, ముస్లిం సోదర సోదరీమణులు తనను ఆదరించి గెలిపించడం వలనే తాను నేడు మంత్రి హోదాలో ఈ కార్యక్రమాలకు వచ్చానని అన్నారు. మైనార్టీలకు మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి హయాం లో తెచ్చిన రిజర్వేషన్ల వలన ఎందరో ముస్లింల జీవితాలు బాగుపడ్డాయని ఆమె అన్నారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ముస్లిం, మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పునరంకితమైందని చెప్పారు. పలు రంగాలలో ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యలను సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోయి పరిష్కరించేందుకు శాయశక్తులా కృషి చేస్తానని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. వరంగల్ ఎంపి కడియం కావ్య తదితరులు పాల్గొన్నారు.



**కొండా సురేఖను కలిసిన కలెక్టర్లు**

**ఖిలా వరంగల్:** వరంగల్, హన్మకొండ జిల్లాలకు నూత న కలెక్టర్లుగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్లు సత్య శారదాదేవి, ప్రావీణ్య సోమవారం హన్మకొండలోని ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిశారు.

## నిందితులను ఉరితీయాల్సిందే




**ప్రజాపక్షం/ నర్సంపేట:** ఆరు సంవత్సరాల చిన్నారిని అత్యాచారం చేసి హత్యచేసిన నిందితుడిని బహిరంగంగా ఉరి తీయాలని భారత జాతీయ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు పలక కవిత అన్నారు. నర్సంపేట పట్టణంలోని సిపిఐ కాలనీలో చిన్నారి అత్యాచారానికి నిరసన తెలిపారు. ఈసందర్భంగా కవిత మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో ఓ రైసుమిల్లు కూలీ చేసుకోని జీవనం సాగిస్తున్న దంపతులు వాన గాలిదూమారం ఉండటం వల్ల కరెంట్ పోవడం వలన బయటకు గాడుపుకు పక్క వేసుకోని పడుకుంటే అమ్మాయిని ఎత్తుకెళ్లి అత్యాచారం చేసి హత్య చేసిన నింధితులను కఠినంగా శిక్షించాలన్నారు. ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకోని రూ. 25లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని, ఇలాంటి అత్యాచారాలు చేసిన వారిపై బహిరంగంగా ఉరిశిక్ష అమలుచేసే విధంగా చట్టాలను తీసుకోస్తే ఇకముందు ఇలాంటి చర్యలకు పాల్పడడానికి భయపడతారన్నారు. మమత, శైలజ, మంజుల, యశోధ, అరుణ, పర్వీనా, దివ్య, అమూల్య, శారద తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధితోనే ఆర్థికాభివృద్ధి



ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**ప్రజాపక్షం/జయశంకర్‌భూపాలపల్లి ప్రతినిధి :** యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకుని ఆర్థికంగా బలపడాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆకాంక్షించారు. సోమవారం భూపాలపల్లి మండలం మోరంచపల్లి గ్రామంలోని ఎస్.యం కొత్తపల్లి రోడ్డులో సంపెల్లి సదయ్య కు చెందిన మహావీర్ ఆటో కేర్ గ్యారేజిని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి, స్విచ్చాన్ చేసి ప్రారంభించారు. అంతకుముందు ఎమ్మెల్యేకు గ్యారేజీ నిర్వాహకులు కాంగ్రెస్ నేతలు శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్యారేజీ నిర్వాహకులు నరేష్, అనిల్, చంద్రమౌళి కి ఎమ్మెల్యే జీఎస్సార్ స్వీటు తినిపించి, ప్రత్యేకంగా అభినందించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకుని ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే గండ్ర ఆకాంక్షించారు. పరకాల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు చాడ రఘునాథ్ రెడ్డి, బుర్ర కొమరయ్య, క్యాతరాజు సాంబమూర్తి అప్పం కిషన్, నాయకులు ఉన్నారు.

## వ్యాయమంతోనే మానసిక వికాసం




**ప్రజాపక్షం/సిద్ధిపేట అర్బన్ః** ప్రస్తుత సమాజంలో ఒత్తిడితో కూడిన ఉరుకులు,పరుగుల మానవ జీవితంలో శారీరక,మానసిక వికాసానికి నడక, పరుగు, వ్యాయమం ఎంతో మేలు చేస్తాయని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. సోమవారం సిద్ది పేట రెండవ ఎడిషన్ హాఫ్ మారథాన్ గోడ పత్రికను జిల్లా కలెక్టర్ మను చౌదరి,అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్‌లు వేరు వేరుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే ఉదయం పూట అర గంట నుండి గంటపాటు శారీరక శ్రమ చేయాలని సూచించారు. కరోనా ప్రభావ పరిస్థితుల అనంతరం చాలా మంది ఆనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని,ఆనారోగ్య సమస్యలను ఎదుర్కోనేందుకు వ్యాయమం ఎంతో తోడ్పడుతుందని అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ఉదయం పూట వ్యాయమాలు చేయాలని సూచించారు. జులై 28న సిద్దిపేటలో జరిగే రెండవ ఎడిషన్ హాఫ్ మారథాన్‌లో అందరూ పాల్గోని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. https://shm24.iq301.com లింక్ ద్వారా రిజిష్ట్రేషన్ చేసుకోవాలని సిద్దపేట రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాపురెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పరంధాములు,రాజు,వెంకట్,హరి,నర్సింలు,రమేష్ తదితరులు పాల్గోన్నారు.

# ఇచ్చిన మాట తప్పిన సిఎం రేవంత్‌రెడ్డి




**ప్రజాపక్షం / నల్లబెల్లి :** రైతులకు 2 లక్షల రుణా మాఫి చేస్తామని అధికారంలో వచ్చిన కాంగ్రేస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని నర్సంపేట మాజీ ఎంఎల్‌ఏ పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు . సోమవారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంఎల్‌ఏ పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడారు .మాజీ ఎంఎల్‌ఏ పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ అర్హులైన రైతులందరికి రుణా మాఫి చేస్తామని చెప్పి నిబంధనల పేరుతో రైతులను సిఎం రేవంత్‌రెడ్డి దగ చేస్తున్నారని చెప్పారు . రైతులకు పంట రుణాలు ఇచ్చే సందర్బంలో ఏలాంటి నిబంధనలు లేవని నేడు కొత్తగా రేషన్ కార్డులు ఉన్న రైతులకు మాత్రమే రుణా మాఫి చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉన్నదన్నారు . రాష్ట్రంలో 66 లక్షల మంది రైతులు అర్హత ఉంటే అందులో కనీసం 40 శాతం మంది రైతులకు కూడా రైతు రుణా మాఫి రావడం లేదన్నారు . పిఎం కిసాన్ నిబంధలతోనే రైతులను అర్హులుగా గుర్తించి రుణా మాఫి చేసేందుకు కాంగ్రేస్ ప్రభుత్వం సిద్ధమైందని దుయ్యబట్టారు.

నియోజక వర్గంలో 27 వేల 576 మంది రైతులు మాత్రమే అర్హులుగా ఉన్నారని రైతులను మోసం చేసిన ఏవరు చరిత్రలో బాగుపడలేదన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఊడుగుల ప్రవీణ్‌గౌడ్, ఇంగ్లీ శివాజీ,గందె శ్రీనివాస్‌గుప్త ,బొట్ల పవన్ ,నల్లబెల్లి మాజీ సర్పంచు నానబోయిన రాజారాం , మామిండ్ల మోహన్‌రెడ్డి ,నాగెల్లి ప్రకాష్ ,నల్లబెల్లి బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు క్యాతం శ్రీనివాస్ ,పాండవుల రాంబాబు , ఆకుల సాంబరావు తదితరులు పాల్గొన్నారు .

## క్రీడా సామాగ్రి అందజేత



**ప్రజాపక్షం/ఏటూరునాగారం:** రాష్ట్రస్థాయిలో మెడల్స్ గెలుపొందిన ఏటూర్ నాగారం క్రీడాకారుల కు సీఐ రాజు క్రీడాకారులకు స్పోర్ట్స్ మెటీరియల్స్ జావలి ఇస్తానని క్రీడాకారులకు మాట ఇవ్వడం జరిగినది. మాట ఇచ్చిన ప్రకారం మరిచిపోకుండా సోమవారం బదిలీపై వెళ్తూ కూడా గుర్తుంచుకొని స్పోర్ట్స్ మెటీరియర్స్ తెప్పించి, నూతన సీఐ శ్రీనివాస్, సీఐ రాజు, సీఐ ఆఫీసులో కోచ్ పర్వతాల కుమార్ స్వామికి వారిద్దరూ కలిసి స్పోర్ట్స్ మెటీరియర్స్ ఇవ్వడం జరిగినది.

# అభివృద్ధే ధ్యేయంగా పనిచేశాం..




**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః** గత ఐదు సంవత్సాలలో జహిరాబాద్ మండల అభివృద్ధికి అన్ని విధాల కృషి చేయడం జరిగిందని ఎంపీపీ ఉపాధ్యక్షులు సభ్యక్షులు వి. రాములు అన్నారు. స్థానిక ఎంపిపి సమావేశ మందిరంలో జరిగిన సమావేశానికి అద్యక్షత వహించి మాట్లాడారు. జహీరాబా మండలం పూర్తి స్థాయిలో రైతులకు పంట సాగుకు అనుకూలమైనటువంట మండలం తమ ప్రభుత్వం రైతులకు అన్ని విధాల విత్తనాలు ఎరువులు అందే విదంగా చర్యలు చేపడుతుందన్నారు. ఎవరికైనా విత్తనాలు లభించకపోతే ఎంపీడిఓ వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. వ్యాపార వేత్తలు రైతులకు ప్రభుత్వం నిర్ణయించి ధరలకు మాత్రమే ఎరువులను, విత్తనాలను పంపిణి చేయాలని, పక్కా బిల్లులు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ నిబందనలను ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆర్ అండ్ బి శాఖలో పనులు చేపట్టేందుకు కాంట్రాక్లర్లు ముందుకు రావడం లేదని ప్రభుత్వం పనులను నిర్వహిస్తున్నటువంటి ధర కాంట్రాక్టర్లకు గిట్టుబాటు కానందులనే ఒక్కొక్క పనికి మూడుసార్లు టెండర్లు వేసిన పనులు మాత్రం జరగడం లేదని అన్నారు. వర్షాలు కురుస్తున్నందున వైద్య ఆరోగ్య శాఖకు సంబందించినటువంటి సీహెచ్‌సీ వైద్యులు మందుల కొరత లేకుండా ముందస్తుగా జాగ్రత్త పడాలని సూచించారు. విద్యాశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి రిజిస్ట్రేషన్ లేనటువంటి పాఠశాలలపై చర్యలు చేపట్టాలని సూచించారు. గత ఐదు సంవత్సరాలుగా సహకరించినటువంటి వారందరికి అన్ని శాఖల అదికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. జడ్పీటీసీ కాన్యెటి రాథోడ్ మాట్లాడుతూ తమతో సాధ్యమైనంత వరకు జిల్లా పరిషత్ నుండి నిధులు తీసుకు వచ్చి అభివృద్ధికి కేటాయించడం జరిగిందన్నారు. ఎంపీడిఓ మహేందర్ రెడ్డి ,ఎంపిఓ మహేష్, ఎసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి తహసీల్దార్ వంశీ, ఎంఈఓ బసవరాజ్ ఏవో ప్రవీణ్, విద్యుత్ శాఖ ఏఈలు సతీష్ నాయుడు పంచాలయతీ రాజ్ కోటేశ్వరరావు ,జానకి రామ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అహర్నిశలు ప్రజల శ్రేయస్సు కోసమే..



**ప్రజాపక్షం/మహబూబాద్ ప్రతినిధి:** పోలీస్ స్టేషన్ కు పుట్టెడు కష్టంతో న్యాయం చేయమని వచ్చిన వారికీ న్యాయంతో పాటు ప్రేమగా అక్కు న చేర్చుకొని మేమున్నామంటూ ధైర్యం నింపి భరోసా కల్పించడం లో మహబూబాబాద్ జిల్లా పోలీసులు ముందుంటారు. అందుకు ఉదాహరణ ఈరోజు నర్సింహుళపేట పోలీస్ స్టేషన్ లో జగిరిన ఈ సంఘటన.. శాంతి భద్రతలు పరిరక్షించి ప్రజలకు సేవ చేయడమే కాదు ప్రేమగా అక్కున చేర్చుకొని గాయపడిన శరీరానికి ప్రధమ చికిత్స చేయడం కూడా తెలుసు అని నిరూపించిన మహబూబాబాద్ జిల్లా నర్సింహుళపేట పోలీసు స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ కృష్ణ, జాటోత్ పూల్ సింగ్ తండ్రి బగ్న, 60 సంవత్సరాలు r/o వస్రం తండా గ్రామం, నర్సింహులపేట మండలం అనే వ్యక్తి తన పొలం హద్దు విషయం లో ఒక వ్యక్తితో గొడవ జరిగి కాలు కి గాయమై నర్సింహులపేట పోలీస్ స్టేషన్ కు న్యాయం చేయమని ఫిర్యాదు ఇవ్వడానికి రాగ కాలుకి గాయం అయ్యి రక్తస్రవం అవుతున్నది. గమనించిన హెడ్ కాన్స్టేబుల్ కృష్ణ పోలీస్ స్టేషన్ లో అందుబాటులో ఉన్న మెడికల్ కిట్ నుండి గయానికి కావాల్సినవి తీసి బాధితునికి వెంటనే ప్రధమ చికిత్స చేసి ఫిర్యాదు స్వీకరించి ధైర్యం చెప్పి హాస్పిటల్ కు పంపించడం జరిగింది. కృష్ణ చేసిన పనిని చూసి నర్సింహుళపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు ఎస్.ఐ సత్తిష్ అభినందించారు.

## అక్రమ అరెస్టులకు నిరసనగా బంద్

**ప్రజాపక్షం/నర్సాపూర్:** బక్రీద్ పండుగ సందర్భంగా మెదక్ పట్టణంలో గోవులను తరలిస్తున్న సందర్బంలో బీజేపీ, బీజేవైఎం, హిందూ వాహిని, గోరక్షక్ నాయకులు గోవులు ఉన్న వాహనాన్ని అడ్డుకోవడం జరిగింది. అందుకు గాను కొందరు వ్యక్తులు బిజెపి, గోరక్షక్ నాయకులపై కత్తులతో దాడి చేయడం జరిగింది. దీంతో ఇరు వర్గాల మధ్యన ఘర్షణ జరగగా పోలీసులు ఇరు వర్గాల వారిని చదరగొట్టారు ఆదివారం నాడు నర్సాపూర్ పట్టణం స్వచ్ఛందంగా బంద్ చేయడం జరిగింది. పోలీసులు ఒక వర్గం వారికి వత్తాసు పలుకుతూ మరొక వర్గం వారిని అరెస్టు చేయడం జరిగింది. ఈ విషయమై బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు మరియు ఇతర నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది. ఈ అక్రమ అరెస్టులకు నిరసనగా ఈరోజు నర్సాపూర్ పట్టణంలో బంద్ ప్రకటించడం జరిగింది. ఇందులో భాగంగా నర్సాపూర్ మండలంలో కూడా స్వచ్ఛందంగా వ్యాపార వాణిజ్య సంస్థలు బంద్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బుచ్చేసి యాదవ్, పాప గారి రమేష్ గౌడ్, రాజేందర్, రమణారావు, ఆంజనేయులు గౌడ్, సత్యం, ప్రేమ్ కుమార్, సతీష్ యాదవ్, సంఘసాని సురేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐగా తాజుద్దీన్ బాధ్యతలు స్వీకరణ

**ప్రజాపక్షం/ఏటూరు నాగారం:** ఏటూరు నాగారం నూతన ఎస్సైగా తాజుద్దీన్ నియమిస్తూ ఐజి ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు.మల్టీ జోన్ బదిలీలలో భాగంగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్సై గుర్రం కృష్ణం ప్రసాద్ ను వాజేడు మండలం పేరూరు ఎస్సైగా బదిలీ చేశారు. కాగా తాజుద్దీన్ ములుగు విఆర్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ ఉండడంతో ఆయనను ఏటూరు నాగారం ఎస్ఐగా నియమించారు. ఆయన ఎస్సై కృష్ణ ప్రసాద్ నుండి బాధ్యతలు స్వీకరించారు. స్టేషన్ సిబ్బంది పలువురు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# డబుల్ ఇళ్ల కేటాయింపు కోసం లబ్ధిదారుల ధర్నా



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించాలని కోరుతూ స్థానిక అంబేద్కర్ సెంటర్లో లబ్ధిదారులు ధర్నా రాస్తా రోకో నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి జయశంకర్ భూపాలపల్లి టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను కేటాయించి దాదాపు 8 నెలలు కావస్తున్నా ఇంకా హక్కు పత్రాలను లబ్ధిదారులకు ఇవ్వలేదని అన్నారు. గత వారం రోజులుగా చేస్తున్న నిరసన కార్యక్రమాలను కనీసం ఏ అధికారి పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. కేసీఆర్ పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చే లక్ష్యంతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రంలోని వేశాల పల్లి, బాస్కర గడ్డ లో దాదాపు 996 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను నిర్మించడం జరిగిందని, గత ప్రభుత్వంలోని,మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి,జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు ఇల్లందు క్లబ్ నందు మొదటి విడతగా దాదాపు 540 మంది లబ్ధిదారులను డ్రా పద్ధతిలో అర్హులైన వారందరికి ఎంపిక చేసి వారికి హక్కు పత్రాలను అందించడం జరిగిందని, అదే విధంగా రెండవ విడతలో 393 మంది లబ్ధిదారులను డ్రా పద్ధతిలో ఎంపిక చేసి, వారికి ఇళ్ళను కేటాయించడం జరిగిందని, లబ్ధిదారులను ఎంపిక చేసి దాదాపు 8 నెలల గడుస్తున్నా ఇప్పటి వరకు ఇంటి హక్కు పత్రాలను ఇవ్వకుండా, పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, కౌన్సిలర్లు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై..ఉద్యోగి ఆత్మహత్య

**ప్రజా పక్షం/ ఇచ్చోడ :** మద్యానికి బానిసై ప్రభుత్వ ఉద్యోగి ఉరి వేసు కుని సోమవారం తెల్లవారు జామున ఆత్మహత్య చేసుకున్నారని స్థానిక ఎస్ఐ గూగ్లోత్ నరేశ్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.. జిల్లా కేంద్రమైన ఆదిలాబాద్‌లోని బృందావన్ కాలనీకి చెందిన కుమ్ర నాందేవ్ (56) ఇచ్చోడ లోని ప్రభుత్వ గిరిజన గురుకుల బాలుర పాఠ శాలలో మల్టీ పర్పస్ వర్కర్ ఉద్యగిగా విధులు నిర్వహిస్తున్నా డు. గత ఆరు నెలల నుంచి అతిగా మద్యం సేవిస్తూ వింతగా ప్రవర్తి స్తున్నాడు. అతి గా మద్యం సేవించి జీవితంపై విరక్తి చెంది గురుకులం లోని డైనింగ్ హాల్‌లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోస్టు మార్టం కోసం మృత దేహాన్ని బోథ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య కుమ్ర చంద్రకళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకన్నట్లు ఎస్ఐ వివరించారు.

## పారదర్శకంగా ప్రాక్టికల్ పరీక్షలు



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** అత్యంత పారదర్శకంగా, కట్టుదిట్టమైన ఏర్పాట్లతో ఇపి ఆపరేటర్ల ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించబడతాయని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి. సంజీవరెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఏరియాలోని ప్రగతి మైదానంలో ఈనెల18 నుండి 21వ తేదీ వరకు నిర్వహించబోవు ఇపి ఆపరేటర్ల ప్రాక్టికల్ పరీక్షల ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇపి ఆపరేటర్ ప్రాక్టికల్ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అభ్యర్థుల హాల్ టికెట్లతో పాటు ఐడి కార్డులను తనిఖీ చేసిన తర్వాతనే ప్రాక్టికల్ పరీక్షలకు అనుమతిస్తారని తెలిపారు. ఎండలను దృష్టిలో ఉంచుకొని నీటి వసతులను, ఒఆర్ఎస్ ప్యాకెట్ల తోపాటు అభ్యర్థుల వైద్య సౌకర్యార్థం అంబులెన్స్ ను అందుబాటులో ఉంచుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఒటు జిఎం వి పురుషోత్తమ రెడ్డి, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, డిజిఎం ఏరియా వర్క్ షాప్ రవీందర్, ఏరియా సర్వే అధికారి వెంకటేశం, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ మురళీ మోహన్, డివై పిఎం వి. దేవేందర్ రెడ్డి, సీనియర్ పిఒ పి. కాంతారావు, ఆటో వర్క్ షాప్ ఇంజనీర్ రవికుమార్ పాల్గొన్నారు.

## 19న డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ :**కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 19, 20 తేదీలలో వివిధ ప్రైవేటు కంపెనీలలో ఉద్యోగాల భర్తీ నిమిత్తం డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగ అభ్యర్థులకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. లక్ష్మి నరసింహం తెలిపారు. ఈ నెల 19న ఐసిఐసిఐ, ఎస్ బ్యాంక్ లలో రిలేషన్షిప్ మేనేజర్లుగా పని చేయడానికి ఆసక్తి కలిగిన ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులైన లేదా ప్రస్తుతం తృతీయ సంవత్సరం పరీక్షలు రాసిన అభ్యర్థులు ఈ నెల 19న ఉదయం 10 గంటలకు తమ విద్యార్హతలకు సంబంధించిన ఒరిజినల్ ధృవ పత్రాలతో కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హాజరుకావాలని సూచించారు. అదే విధంగా ఈ నెల 20 న కెమిస్ట్రీ తో డిగ్రీ పూర్తిచేసిన బిఎస్‌సి అభ్యర్థుల కొరకు శ్రీకృష్ణ ఫార్మా కంపెనీ వారు కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. కాబట్టి బిఎస్‌సి కెమిస్ట్రీ చదివిన పురుష అభ్యర్థులు ఈనెల 19 లోపు 7013607011 కి తమ వివరాలు వాట్సప్ ద్వారా పంపి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 7013607011 ను సంప్రదించగలరని కోరారు.

## కోరుట్ల రామకృష్ణ విద్యార్థి ప్రతిభ




**ప్రజాపక్షం / కోరుట్ల :** తెలంగాణ ఐసెట్ 2024 ఫలితాలలో కోరుట్ల రామకృష్ణ డిగ్రీ, పీజి కళాశాలకు చెందిన విద్యార్థిని వల్లెం మాధురి రాష్ట్ర స్థాయిలో 740 ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం మాధురిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, డైరెక్టర్లు గాడిపెల్లి హరిప్రియ, అంజయ్య గౌడ్, ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## జిఒ ప్రకారం వేతనాలు చెల్లించాలి




**ప్రజాపక్షం/రామగిరి :** రామగుండం అర్జీ 3 డివిజన్ లోని సెంటినరి కాలనీ సమీపంలో గల 50 మెగావాట్ల సోలార్ ప్లాంట్ లో పనిచేస్తున్న కార్మికులకు జీ వో ప్రకారం వేతనాలు చెల్లించాలని రామగిరి మండల ఐఎన్టియుసి అధ్యక్షుడు ఉడుత శంకర్ యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం సోలార్‌ప్లాంట్ లో పనిచేస్తున్న కార్మికులు తమకు జీవో ప్రకారం వేతనాలు,సమయానికి సరైన జీతాలు ఇవ్వాలని సోలార్ గేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. కార్మికులకుమద్దతుగా ఆయన పాల్గొని మాట్లాడాతూ కార్మికులకు వేతనాలు సకాలంలో ఇవ్వడం లేదని,వెంటనే జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని లేనిపక్షంలో ఆందోళన ఉదృతం చేస్తామన్నారు.

## భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు



**ప్రజాపక్షం/వరంగల్ :** త్యాగాలకు ప్రతీకగా భావించే ఈద్ అల్ అధా బక్రీద్ పండుగ పర్వదిన వేడుకలు సోమవారం జిల్లా వ్యాప్తంగా ముస్లీం సోదరులు జరుపుకున్నారు. వరంగల్ జిల్లా కేంద్రంలోని పలు ఈద్గాల్లో ఉదయం వేళల్లోనే ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాల్లో భాగస్వాములు అయ్యారు. త్యాగనిరతి, భక్తి విశ్వాసానికి ప్రతీగగా జరుపుకునే ఈ పండుగ ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకున్నారు. ప్రతిఒక్కరిలో సోదర భావం, ఐక్యత పెరగాలని ఆకాంక్షిస్తూ పండుగ సంతోషంగా జరుపు కున్నారు. నగరంలోని పలు ప్రాంతాలలో మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు గావించి పండుగ ప్రాశస్త్యాన్ని వివరించారు. మత పెద్దలు,మంత్రి కొండా సురేఖ, వరంగల్ ఎంపి కడియం కావ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివితేనే ఉన్నతస్థితి

### విద్యార్థినీలకు సీతక్క సూచన



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** నాణ్యమైన ఉత్తమ విద్యాబోధనతోపాటు అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పించడంలో ప్రభుత్వబాద్యతాయుతంగా వ్యవహరిస్తోందని రాష్ట్ర పంచాయితీ రాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారంజిల్లాలోనిమరిపెడగిరిజన సంక్షేమ గురుకుల, కురవిలోని ఏకలవ్య పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచంద్రు నాయక్, ఎంపీ పోరిక బలరాం నాయక్, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,ఇతర అధికారులతో కలసి పర్యటించారు. పాఠశాలకు మంత్రిగా తొలిసారి పాఠశాలకు వచ్చిన సీతక్కతో పాటు వారికి విద్యార్థినీలు స్వాగతం పలికారు. పాఠశాల చదువుకుంటున్న ఇరువురు విద్యార్థినీలకు ఐఐటీ ర్యాంకులు సాధించగా మంత్రి వారివురిని ఘనంగా సత్కరించి అభినందించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఇప్పటి వరకు గిరిజనులుగా అంతగా చదువుకునే అవకాశాలు లేక తమ తల్లితండ్రులు నిరక్షరాస్యులుగా మిగిలారని మనల్ని కష్టపడి చదివించాలని వారు కలలు కంటున్నారని తెలిపారు. గిరిజనులు అక్షరాస్యులుగా ఎదిగి ఏ వర్గానికి తాము తీసిపోమనే విధంగా కష్టపడి చదువుకుని ఇటు కన్నవారితో పాటు చదువులు బోధించిన వారి ఆశయాలను నిలుపాలని మంత్రి ఆకాంక్షించారు. కష్టపడి ఉన్నత విద్యావంతులుగా ఎదిగి కలెక్టర్లు, ఎస్పీలు, డాక్టర్లు, ఇంజనీర్లు కావాలని మంత్రి విద్యార్థినీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలను అందజేశారు. అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో అలివేలు, కురవి జడ్పీటీసీ బండి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## కొత్తకొండ మండలం కోసం వినతి



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కొత్తకొండ మండలంఏర్పాటు చేస్తాని ఇచ్చిన హామీని నెరవేర్చాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు గ్రామానికి చెందిన నాయకులు వినతి పత్రం అందజేసారు. హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో మంత్రిని కలిసి మండల ఏర్పాటుపై మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి రాష్ట్రంలో మండలాల పునర్విభజన, కొత్త మండలాల ఏర్పాటు మొదలు కాగానే కొత్తకొండ మండలం ఏర్పాటు తప్పకుండ చేస్తామని చెప్పినట్లు నాయకులు తెలిపారు. కొత్తకొండలోని ప్రముఖ పుణ్యక్షేత్రం వీరభద్ర స్వామి ఆలయ భూములు కబ్జాకు గురవుతున్నాయని మంత్రి దృష్టికి తీసుకువెళ్లాగా గుడి భూములు ఎవరు కబ్జాచేసిన వదలిపెట్టమని చెప్పారని అన్నారు. త్వరలో ఆలయ భూముల సర్వే చేపట్టి కబ్జాకు గురైతే ఎవరి చేతుల్లో దేవుని భూములు ఉన్న వెనక్కి తీసుకుంటామని అన్నారని తెలిపారు. శ్రావణ మాసంలో వీరభద్ర స్వామి నక్షత్ర దీక్ష తీసుకొని కొత్తకొండ నుండి పాలన కొనసాగిస్తామని చెప్పారని అన్నారు. కొత్తకొండకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం



**ప్రజా పక్షం/ముత్తారం :** పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు పాటించాలని కళాకారుడు కొంద్ర వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో కళారూపంలో అవగాహన కల్పించారు. సోమవారం ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యుల ఆధ్వర్యంలో బడి బాట ప్రతి విద్యార్థి తల్లి తండ్రులు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పాఠ్యపుస్తకాలు యూనిఫామ్స్, ఇంగ్లీష్ మీడియం విద్యాబోధన, మధ్యాహ్నం భోజనం లాంటి అన్ని సౌకర్యములు కల్పించడం జరుగుతుందని అందుకే ప్రతి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలల్లోన్నే చదువుకునేలా ప్రతి తల్లి తండ్రి చొరవ తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని , యువత పెడుతూవ పట్టకుండా మంచి మార్గంలో నడవాలని నేటి యువత 30 సంవత్సరాలు నిండకుండానే యాక్సిడెంట్లలో అనారోగ్యాలతో చాలామంది యువత మరణాలపాలవుతున్నారు. తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగులుస్తున్నారని నేటి యువత రేపటి దేశ భవిత అని యువతరం గ్రహించాలని తల్లిదండ్రులు కన్న కలలు నిజం చేయాలని పాటల రూపంలో అవగాహన కల్పించడం జరిగింది. అలాగే వడదెబ్బ తగలకుండ తగు జగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు వివరించారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డి పి ఆర్ ఓ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు.సాంస్కృతిక సారధి కళాకారులు కోంద్ర వెంకన్న గౌడ్,ఇల్లందుల మల్లేష్ గౌడ్,జనగామ రాజనర్సు,ఈ దునూరి పద్మ,బుర్ర శంకర్ గౌడ్, సలేంద్ర రాజన్న,జిన్న రమ, కన్నూరి రేణుక, కట్కూరి శ్రీవల్లి పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు



**ప్రజాపక్షం/నేరడిగొండః** మండల కేంద్రంలో గత ఐదు సంవత్సరాల నుండి (నేరడిగొండ ప్రీమియర్ లీగ్) క్రికెట మ్యాచ్ పోటీలు జరుగుతున్న విషయం అందరికి విధితమే,యధావిధిగా ఈ సంవత్సరం కూడా పోటీలకు నిర్వహించిన ఎన్.పి.ఎల్ క్లబ్ సభ్యుల బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలోముఖ్యఅతిథులుగా పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్,కాంగ్రెస్ పార్టీ బోథ్ ఇంచార్జ్ ఆడే గజేందర్,తెలంగాణ రాష్ట్ర అద్యాపకుల సంఘం ప్రధానకార్యదర్శి బలిరాం జాదవ్,లు పాల్గొని గెలుపొందిన జట్లకు బహుమతులు ప్రధానం చేశారుని ఎన్.పి.ఎల్ క్లబ్ సభ్యులు పేర్కొన్నారు.క్రికెట్ పోటీలలో పాల్గొన్న వందల మంది క్రీడాకరులను,వారి ప్రతిభను ప్రోత్సహిస్తునటువంటి నాయకులందరికీ క్రీడాకారులు అభినందనలు తెలిపారు.వక్తలు మాట్లాడుతూ క్రీడాకారులంతా తమదైన శైలిలో ఆటలాడి ప్రతిభను చాటి జిల్లా స్థాయి,రాష్ట్రస్థాయి,దేశావళి క్రికెట్లో ఆడాలని అన్నారు.గ్రామీణప్రాంత క్రీడాకారులకు ఇది ఒక వరమని,దీనివల్ల తమ ప్రతిభ చూపించుకోవచ్చని అన్నారు.క్రీడాకారులంతా ఇటువంటి మంచి స్ఫూర్తిదాయకమైన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఆటలవల్ల ఉల్లాసం,స్నేహభావం,దేహదారుఢ్యం,మానసిక ప్రశాంతతలు లభిస్తాయన్నారు.ఎంపీపీ రాథోడ్ సజన్,బోథ్ ఏఎంసీ చైర్మన్,నేరడిగొండ విడిసి చైర్మన్ రవీందర్ రెడ్డి,దేవేందర్ రెడ్డి,సాబ్లే సంతోసింగ్ ఉన్నారు.

## మెదక్‌జిల్లా వ్యాప్తంగా బంద్ ప్రశాంతం





**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన ఇరువర్గాల మధ్య ఘర్షణ, పరస్పర దాడులు, ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పోలీసుల అక్రమ అరెస్టులకు నిరసనగా బిజెపి, విశ్వహిందూ పరిషత్, హిందూ వాహిని, భజరంగ్ దళ్, బీజేవైయంలు సోమవారం మెదక్ జిల్లా బంద్‌కు పిలుపునిచ్చాయి. సోమవారం మెదక్ జిల్లా వ్యాప్తంగా బంద్ ప్రశాంతంగా జరిగింది. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు,అల్లర్లు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లాలోని శివ్వంపేట, నర్సాపూర్, చిన్న శంకరంపేట్ గవ్వలపల్లి, నిజాంపేట్, చేగుంట, రామయంపేట్, కౌడిపల్లి, కొల్చారం, పాపన్నపేట్, అల్లాదుర్గం, రెగోడు, వెల్దుర్తి మండలాల్లో బందు సంపూర్ణంగా జరిగింది. ఈ మేరకు వ్యాపార, వాణిజ్య సంస్థలు, పెట్రోల్ బంక్‌లు, హోటళ్లు, దుకాణాలు స్వచ్ఛందంగా మూసివేశారు. ఆర్టీసీ బస్సులు యదావిధిగా నడిచాయి. బస్టాండ్ లు, చౌరస్తాల వద్ద పోలీస్ పికెట్‌లు ఏర్పాటు చేయడంతో పాటు, మెదక్ జిల్లా కేంద్రం,జిల్లాలోని మండల కేంద్రాల్లో పెట్రోలింగ్ నిర్వహించారు.

## భద్రతతో కూడిన ఉత్పత్తి సాధించాలి




**ప్రజాపక్షం /రామగిరి :** రామగుండం ఆర్ జి త్రీ ఏరియాలోని గనులకు సంబంధించి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రత తో కూడిన బొగ్గు ఉత్పత్తి, సాధించాలని ఆర్జీ3 జీఎం సుధాకర్ రావు అన్నారు.బొగ్గు రవాణాపై ఆయన సోమవారం జి.ఎం కార్యాలయం నందు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఓసిపి 1, ఓసిపి 2 ఉపరితల గనుల ఉత్పతి, ఉత్పాదకత, రవాణా, ఓ.బీ(మట్టి వెలికితీత) లక్ష్యాల అంశాల పై చర్చించారు. ఆర్జీ 3 ఏరియా వివిధ విభాగాల పనితీరును విశ్లేషించారు.ఈ సందర్భంగా వివిధ గనుల, విభాగాల అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, లక్ష్యాలను భద్రతతో సాధించాలని, అందుకు కావలసిన ప్రణాళికలను రూపొందించుకొని తగిన చర్యలను చేపట్టాలని అన్నారు. ఆర్.జీ 3 ఏరియా జనరల్ మేనేజర్ గా భాద్యతలను చేపట్టి ఒక సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా సహాయ, సహకారాలు అందించిన వివిధ గనుల, విభాగాల అధిపతులకు, అధికారులకు, కార్మిక సంఘాల నాయకులకు, ఉద్యోగులకు, ప్రభుత్వ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, పరిసర ప్రాంతాల ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ ఏ.జీ.ఎం పి.శ్రీనివాసులు, ఎస్.వో.టు. జీ.ఎం.జీ.రఘుపతిప్రాజెక్ట్ అధికారులు ఎన్. రాధాకృష్ణ, ఎన్.రమేష్, కె.రాజేందర్, ప్రాజెక్ట్ ఇంజనీర్‌లు ఆర్. శ్రీనివాస్, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమికుల ఆత్మహత్యాయత్నం... ఒకరు మృతి

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:**ప్రేమికుల ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనలో ప్రేమికురాలు మృతి చెందగా, గొంతుకోసుకుని ఆత్మహత్యాయత్నం ఒడిగట్టినప్రేమికుడి ఆరోగ్య పరిస్థితి విషమంగా మారిన సంఘటన మహబూబాబాద్ జిల్లా పరిధిలో బయ్యారం మండలం కొటగడ్డలో సోమవారం చోటుచేసుకుంది.వివరాలిలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన ప్రవళిక మూడేళ్ల క్రితం వేరే వ్యక్తితో వివాహం జరిపించారు. కొన్ని రోజులకేభార్యభర్తల మధ్య మనస్పర్థలు కారణంగా వారివురు వేర్వేరుగా ఉంటున్నారు. గ్రామానికే చెందిన రవీందర్‌తో చనువుగా ఉంటుంది. ఇదే వారిద్దరి మధ్య ప్రేమకు దారితీసింది. రెండు నెలల క్రితం వారిద్దరు ఇంటినుంచి వెళ్లి శ్రీకాకుళం జిల్లాలో కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.తమ పిల్లలు కనిపించకుండా పోయారంటూ ప్రవళిక, రవీందర్ తల్లితండ్రులు బయ్యారం పోలీసులకు వేర్వేరుగా ఫిర్యాదు చేశారు. వారం రోజుల క్రితం బయ్యారం పోలీసులు శ్రీకాకుళంలో ఉంటున్న వారి సమాచారం తెలుసుకుని అక్కడికి వెళ్లి వారిద్దరిని తెచ్చి తల్లితండ్రులకు అప్పగించారు. వారిద్దరు రవీందర్ ఇంట్లోనే ఉంటున్నారు. అయితే వారిద్దరిపై కుల కట్టుబాట్ల ఆచారంగా గ్రామపెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టుకుందామని ఇరువురి కుటుంబ సభ్యులు నిర్ణయించారు. పెద్దమనుషుల పంచాయితీతో ప్రేమికుల ఇరువురికి అనుకూలంగా తీర్పు వస్తుందా.. రాదా అనే అనుమానంతో అందోళనకు గురైన ప్రవళిక, రవీందర్‌ఇంట్లోనేఉరేసుకునిఆత్మహత్యకుపాల్పడ్డారు. అయితే ఉరేసుకున్న ప్రవళిక అక్కడికక్కడే మృతి చెందగా, రవీందర్ ప్రాణాపాయ స్థితి నుండి బయటపడ్డారు. అయితే ప్రవళిక మరణించడంతో రవీందర్ మళ్లీ కత్తితో మెడ కోసుకునిఆత్మహత్యకుపూనుకున్నాడు.గమనించిన కుటుంబసభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. బయ్యారం సీఐ రవీందర్, ఎస్ఐ ఉపేందర్ తమ సిబ్బందితో హుటాహుటిన ఘటనస్థలికి చేరుకుని విచారణ చేపట్టారు. ప్రేమికుడు రవీందర్ పరిస్థితి ఆందోళనకరంగా ఉంటడంతో 108 వాహనం ద్వారా వరంగల్ ఎంజిఎం ఆస్పత్రికి తరలించారు. కాగా ప్రవళిక మృతదేహాన్ని మహబూబాబాద్ జనరల్ ఆస్పత్రికి పోస్టుమార్టమ్ కోసం పంపారు.పోలీసులు కేసు దర్యాప్తు సాగిస్తున్నారు.

# రైతుల ధాన్యం నుండి రూ.100కోట్ల మేర దోపిడీ!

### నిబంధనలకు మించి తరగు తీస్తున్న మిల్లర్లు...



**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధిః** ప్రతిసారీ ధాన్యం కొనుగోళ్లసమయంలో రైతునిలువు దోపిడీకి గురువుతున్నారు. రైతుల నుండి వడ్లు కొనుగోలు చేసి మిల్లర్ల వద్దకు వెళ్లిన తర్వాత కటింగ్ జరిగిందని,మిల్లర్ల చేతిలో అన్నదాతల నిలువుదోపిడీ ఈ ఏడాది కూడా కొనసాగుతోంది.రైతుల ఖాతాలలో డబ్బులు పడ్డాకే ఎంత కటింగ్ జరిగిందనేది తెలిసి రైతు లబోదిబో అంటూ కొట్టుకుంటున్నాడు. నిర్మల్‌జిల్లావ్యాప్తంగాసొసైటీలు,రైస్ మిల్లర్లుతో కుమ్మకై ఈ వ్యవహారం చేస్తున్నారు. ప్రభుత్వం పేరుకే ఇలాంటి కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తున్నారని రైతు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటివరకు రైతుల నుండి అక్రమంగా కడ్త పేరుతో 100 కోట్ల వరకు దోపిడీ జరిగిందని తెలుస్తుంది.దీనికి సూత్రధారులుగా సొసైటీ చైర్మన్లు,రైస్ మిల్లు యజమానులు కలిసి కుట్ర చేస్తున్నారని విమర్శలు లేకపోలేదు.తేమ,తాలు శాతం ఎక్కువగా ఉందన్న సాకుతో క్వింటాకు 3నుంచి 8కిలోలదాకాతరుగు(కడ్తా) తీస్తున్నట్లు రైతులు వాపోతున్నారు.ప్రతి పంట సీజన్ కొనుగోళ సమయంలోఈ దోపిడీ కొనసాగుతూనే ఉంది. రైతులు ఫిర్యాదు చేస్తూనే ఉన్నా పౌరసరఫరాల శాఖ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని విమర్శలు వినిపిస్తున్నాయి.వాస్తవానికి వ్యాపారులు దళారుల మోసాల నుంచి విముక్తి కలిగించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల ను ఏర్పాటు చేసింది.కమిషన్లు,తరుగు,తాలు,తక్కువ ధర తదితర వ్యాపారుల దోపిడీల నుంచి రైతులను కాపాడి మద్దతుధరకు ధాన్యం కొనుగోలు చేసి రైతులను అప్పుల ఊబి నుంచి బయపడేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వమే ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించింది.అయితే ప్రభుత్వ సదాశయం అమలులో పౌరసరఫరాల శాఖ అధికారులు చిత్తశుద్ధి చూపకపోవడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనూ మిల్లర్ల దోపిడీ యథేచ్ఛగా కొనసాగుతూనే ఉంది.తరుగు పేరిట దోపిడీ చేస్తున్నారు.క్వింటా బస్తాపై రెండుసార్లు తరుగు తీస్తూ రైతులను అందినకాడికి దోచుకుంటున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తూకం వేసేటప్పుడు క్వింటాకు 3కిలోల మేర, తూకం అయ్యాక ధాన్యం లారీ లోడ్ మిల్లుకు చేరాక మరోసారి లారీపైన గుత్తా తరుగుకు మిల్లర్లు పాల్పడుతుండడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు.దీంతో క్వింటాకు తరుగు 8కిలోలకు చేరుతోంది.ఫలితంగా 20 క్వింటాళ్ల ధాన్యం అమ్మిన రైతు క్వింటన్నర నష్టపోవాల్సి వస్తోంది. డబ్బులు రూపంలో లేక్కేస్తే 20 క్వింటాళ్లు అమ్మిన రైతు రూ.3 వేలకు పైగా ఒక్క తరుగు కారణంగానే నష్టపోవాలిస వస్తోందన్న ఆవేదన రైతులు నుంచి వ్యక్తమవుతోంది. కొనుగోలు కేంద్రాల్లోను నిర్దేశించింది.తేమ శాతం గరిష్టంగా 17శాతాన్ని మించరాదని,చెత్త తాలూకు1శాతం చెడిపోయినా,రంగుమారిన, మొలకెత్తిన, పురుగు పట్టిన ధాన్యం ఉంటే 5 శాతం, ముడుచుకుపోయిన ధాన్యానికి 3శాతం వరకు మినహాయింపు ఇచ్చింది. అయితే ఈ మినహాయింపుల ప్రకారం పౌరసరఫరాల శాఖ మిల్లర్లకు అనుకూలంగా క్వింటాకు 3కిల్లోల ధాన్యాన్ని తరుగుగా నిర్దేశిసే వాస్తవంగా క్షేత్రస్తాయిలో మాత్రం క్వింటాకు 8 కిలోల దాకా తరుగుతీస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.లోడ్ అయిన లారీ మిల్లుల వద్దకు వెళ్లాక బస్తాకు 2కిలోల చొప్పున దాదాపు లారీకి రూ.50 వేల చొప్పునమిగుల్చుకుంటున్నారన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.కొనుగోలు కేంద్రాల్లో రైతులు తూకం వేసినప్పుడు ఉన్న బరువు ధాన్యం తాలూకు వివరాలతో నమోదైన ట్రక్షీట్ కు చివరకు మిల్లర్లు ధాన్యాన్ని తీసుకునేటప్పుటు ఇచ్చేనోట్కు తేడా ఉదండుకుంటున్నారు. కొనుగోలు కేంద్రాల్లో 40 కిలోల చొప్పున ఒక్కొ బస్తాలో ధాన్యాన్ని లోడ్ చేస్తుంటారు.అయితే 40 కిలోల కుబదులు మిల్లర్ల ఆదేశాల మేరకు హమాలీలు ఒక్కోబస్తాలో 43కిలోలదాకా తూకం వేస్తున్నా పౌరసరఫరాల శాఖతో పాటు ఆయా జిల్లాల్లోని సంబంధిత యంత్రాంగాలు చూసిచూడనట్లుగానిలువుదోపిడీకి గురువుతూనే ఉన్నారు.సగటున క్వింటాల్ ధాన్యానికి ఏడున్నర కిలోల చొప్పున తరుగుతీస్తున్న మిల్లర్లు 20 క్వింటాళ్లు పండించిన రైతు నుంచి తరుగు పేరిట ఏకంగా ధాన్యాన్ని దోచుకుంటున్నారు.సాధారణంగా ఎకరాలకు 20 క్వింటాళ్ల దిగుబడి వస్తోంది.ఇలా తరుగు పేరిట రైతుల ను మిల్లర్లు చేస్తున్న నిలువుదోపిడీ అక్రమాలు లెక్కలేస్తే కోట్లలోనే ఉంటున్నాయని,అయినప్పటికీ పౌరసరఫరాల శాఖగాని,సంబంధిత జిల్లా యంత్రాంగాలు గాని పట్టించుకోవడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.లీడర్లు,సొసైటీ చైర్మన్లతో మిల్లర్ల కుమ్మక్కు కొన్ని చోట్ల సేకరించిన ధాన్యాన్ని రైసు మిల్లులకు కేటాయింపు సమయంలో ప్రజాప్రతినిధులు,సొసైటీల చైర్మన్లు మిల్లర్లతో కుమ్మక్కై తరుగు పేరుతో ధాన్యాన్ని దోచుకుంటున్నారన్న విమర్శలూ,వ్యక్తమవుతున్నాయి.మిల్లర్లు యధేచ్ఛగా తరుగుపేరుతో దిగుతుండడంతో పలుచోట్ల రైతులుధర్నాలకుదిగుతున్నారు.నిర్మల్,ఖానాపూర్, ముధోల్ నియోజకవర్గాలల వ్యాప్తంగా పలుచోట్ల నిత్యం కడ్తాను నిరసిస్తూ రైతులు మిల్లుల ఎదుట,జాతీయ రహదారులపైబైఠాయించినిరసనలువ్యక్తం చేశారు. ప్రభుత్వం అసలు దోపిడీకి హెచ్చరిస్తున్నా మిల్లర్లు మాత్రం ఇబ్బందులుపెడుతున్నారని,తరుగు తీయనివ్వకుంటే లోడ్లు అన్లోడ్ చేసుకోవడం లేదని మండిపడుతున్నారు.


**హమాలి పేరుతో రైతు నుండి 10 నుండి 20 రూపాయల వరకు వసూలు..**

రైతు కలలో వడ్లు పోసుకున్న వారి నుండి ఒక్కొక్క సంచికి హమాలీ పేరుతో పది రూపాయల నుండి దాదాపు 20 రూపాయల వరకు వసూలు చేస్తున్నారని రైతులు వాపోతున్నారు.ఎన్నడు లేని విధంగా రైతుల నుండి ఈ రకమైన దోపిడీ చేస్తూ సొసైటీ అధికారులకు తెలిపిన ఎవరు కూడా పట్టించుకోవడంలేదని గతంలో రైతులు ఆందోళన చేసిన సందర్భాలు కూడా లేకపోలేదు. ఇప్పుడు కడ్తా పేరుతో 7కిలోల వరకు రైస్ మిల్లు కటింగ్ చేశాయని,తిరిగి రైతు ఖాతాలలో ఆ డబ్బులు వేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

















































Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president Palla Venkat Reddy, Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Plot No 302, Venkata Sai Towers, Nehrunagar, KHAMMAM - 507 002 Telangana State. RNI TELTEL /2018/76759, Editor : Makkena Subbarao, E-mail : editorprajapaksham@gmail.com

## ఉచితంగా ఫొటోగ్రఫీ డిప్లొమా కోర్సు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** భాషా, సాంస్కృతిక శాఖ, తెలంగాణ ప్రభుత్వం, సిగ్మా అకాడమీ అఫ్ ఫోటోగ్రఫీ సంయక్త ఆధ్వర్యంలో 'ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, సినిమాటోగ్రఫీ' రంగాల్లో ఆరు నెలల (ఆఫ్‌లైన్/ఆన్‌లైన్ ) డిప్లొమా కోర్సును ఉచితంగా నిర్వహిస్తున్నామని సిగ్మా అకాడమీ అఫ్ ఫోటోగ్రఫీ చైర్మన్ ఎంసి శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫోటోగ్రఫీ పట్ల ఆసక్తి గలవారు లేదా వృత్తిగా స్వీకరించాలను కోరుకునే వారికి వృత్తి నైపుణ్య అధ్యాపకులచే శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆరు నెలలపాటు ఈ డిప్లొమా కోర్సు శిక్షణ తరగతులు హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహిస్తారని, ఆసక్తి కల అభ్యర్థులు 8008021075, 7095692175 ఫోన్‌నెంబర్లలలో సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునే వారు https://sapindia.org/freeworkshops/ లింక్ ద్వారా చేసుకోగలరని, నమోదుకు చివరి తేదీ జూన్ 30 అని ఎంసి శేఖర్ తెలిపారు.

## మహాగణపతి విగ్రహ తయారీకి అంకురార్పణ

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** వినాయకచవితి సందర్భంగా హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌లో ప్రతిష్ఠించే మహాగణపతి విగ్రహానికి సోమవారం ఘనంగా కర్ర పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎంఎల్‌ఏ దానం నాగేందర్, గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈసారి ఖైరతాబాద్‌లో ప్రతిష్ఠించబోమే మహాగణపతి విగ్రహం ఎత్తును 70 అడుగులుగా ఖరారు చేశారు. దీనిపై దానం నాగేందర్ స్పందిస్తూ గణేశ్ చతుర్థి ఉత్సవాలను ఈసారి ఘనంగా నిర్వహిస్తామని, భక్తులకు ఎలాంటి లోటు రానివ్వబోమని స్పష్టం చేశారు. సంప్రదాయం ప్రకారం కర్రపూజ చేసి, విగ్రహం ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించామని తెలిపారు. గతంలో కంటే మెరుగ్గా ఉత్సవాలు నిర్వహించాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారన్నారు. రాబోయే రెండు మూడు రోజులలో ఉత్సవ కమిటీలతో సమావేశమై చర్చిస్తామని, వచ్చిన ప్రతి భక్తుడికి ప్రసాదం అందించేలా చర్యలు తీసుకుంటామని దానం చెప్పారు.

## అల్లర్ల సృష్టికి బిజెపి కుట్ర

### మాజీ మంత్రి కొండ్రు పుష్పలీల ఆరోపణ

**ప్రజాపక్షం /హైదరాబాద్ :** హైదరాబాద్‌ను వేదిక చేసుకొని అల్లర్లు సృష్టించడానికి బిజెపి కుట్ర చేస్తోందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ మంత్రి, టి పిసిసి ఉపాధ్యక్షురాలు కొండ్రు పుష్పలీల అన్నారు. ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ అక్రమాలు చేసిన నాయకులను బిఆర్‌ఎస్ నేత కెసిఆర్ విదేశాల లో పెట్టి ఇక్కడికి రానివ్వకుండా అడ్డుకుంటున్నారన్నారు. ఈ మేరకు గాంధీ భవన్‌లో ఆమె సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. విద్యుత్ కొనుగోళ్ల స్కామ్‌లో తనను కూడా అరెస్ట్ చేస్తారని కెసిఆర్‌కు భయం పట్టుకుందన్నారు. కూతురు కల్వకుంట్ల కవిత కూడా నాకు భయం అవుతుందని జైల్లో ఏడ్చిందని వాళ్ళ నాయకులే చెప్తున్నారన్నారు. నన్ను ప్రధానమంత్రిని చెయ్యండంటూ కాళ్ళు మొక్కి మోడీ అధికారంలోకి వచ్చారన్నారు. దమ్ముంటే ఈవీఎంలను తీసేసి ఎన్నికలకు వెళ్ళమని రాహుల్‌గాంధీ చెప్పారని, కానీ మోడీకి ఆ ధైర్యం లేదన్నారు. ఈవీఎంలను నమ్ముకొని గెలిచిండన్నారు. ఈవీఎంలతో అత్యంత ప్రమాదం అని ఉక్రెయిన్ ప్రధాని చెప్పారని గుర్తుచేశారు. చత్తీస్‌గడ్ ముఖ్యమంత్రి ఓడిపోవడానికి ఈవీఎం కారణమని చెప్పి మరీ నిరూపించారన్నారు. తెలంగాణలో బిఆర్‌ఎస్, బిజెపి పార్టీలు కలిసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధి కొరకు పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు సహకరించాలని పుష్పలీల అన్నారు.

## మండల అభివృద్ధికి కృషి చేస్తాం..

**ప్రజాపక్షం/యాచారం :** యాచారం మండలాభివృద్ధి కి అన్ని విధాలుగా కృషి చేస్తానని యాచారం ఎంపిపి కొప్పు సుకన్యభాష అన్నారు. బుధవారం యాచారం మండల పరిధిలోని నూతన గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు గ్రామ బిజెపి నాయకులు శాంతికుమార్ కోరిక మేరకు రంగులు వేయించారు. ఈ సంధర్బంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలల్లో పేద విద్యార్థులు చదువుకుంటారు. వారికి ప్రభుత్వం అన్ని సదుపాయలు కల్పిస్తుందని అన్నారు. పాఠశాల శిథిలావస్థకు చేరింది. రంగులు వేసి పాఠశాల అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తున్నామని అన్నారు. చిన్నారులను ప్రభుత్వ పాఠశాలకు పంపాలని అన్నారు. ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తుంది. అందరు సద్వినియోగం చేసుకొవాలని కొరారు. ఎంపిపికి గ్రామ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## వృద్ధురాలిని వెంబడించి గొలుసు దొంగతనం చేసిన మహిళలు



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** వృద్ధురాలిని వెంబడించి బంగారు గొలుసు దొంగతనం చేసిన సంఘటన షాద్‌నగర్‌లో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం షాద్‌నగర్ పట్టణంలోని వెంకట రమణ బంగారం దుకాణంలో తన మనవరాలి పంక్షన్ కోసం తులం బంగారు గోలుసును కొనుగోలు చేసిందని తెలిపారు. బంగారు గొలుసు కొన్న షాపు నుండి వృద్దురాలు భారతమ్మను గుర్తు తెలియని ఇద్దరు మహిళలు వెంబడించారు. వృద్దురాలు భారతమ్మ మరో షాపు మహదేవ్ లేడిస్ కార్నర్ షాపులోకి వెళ్ళి షాపింగ్ చేస్తుంగా వెనుక నుండి ఇద్దరు గుర్తు తెలియని మహిళలు వచ్చి భారతమ్మ హ్యాండ్ బ్యాగులో ఉన్న బంగారు గొలుసును దొంగతనం చేసి తీసుకువెళ్ళినట్లు తెలిపారు. షాపింగ్ చేసిన తరువాత డబ్బుల కోసం హ్యాండ్ బ్యాగు తీయగా అప్పటికే బంగారు గొలుసు లేకుండా పోయిందని, దాంతో వృద్దురాలు రోధించడంతోపాటు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిందని తెలిపారు. షాపు వద్ద ఉన్న సిసి కెమెరాలను పరిశీలించగా ఇద్దరు గుర్తు తెలియని మహిళలు వెళ్తున్నట్లు గుర్తించారని వివరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. నింధితులను త్వరలో పట్టుకునేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

## ఇబ్రహీంపట్నం కుమ్మరిసంఘం అధ్యక్షుడిగా శ్రావణ్‌కుమార్



**ప్రజాపక్షం/యాచారం :** ఇబ్రహీంపట్నం నియోజక వర్గం కుమ్మరి సంఘం అధ్యక్షులుగా యాచారం మండల కేంద్రానికి చెందిన కొండాపురం శ్రావణ్‌కుమార్ ఎకగ్రీవంగా ఎన్నికైనాను. ఈ పంధర్బంగా శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ కుమ్మరుల సమస్యలను పరిష్కరించేందుకుదు తమ వంతుగా కృషి చేస్తున్నామని అన్నారు. నాపై ఎంతో నమ్మకంతో ఈ పదవి కట్టబెట్టిన కుమ్మరి సంఘం నాయకులకు అయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కుమ్మరుల సమస్యమలపై అనునిత్యం పోరాడుతానని అన్నారు.ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం రాష్ట్ర ప్రచారం కార్యదర్శి ఎగిరి శెట్టి విరన్న, రాష్ట్ర ప్రచార కార్యదర్శి శంకరన్న, జిల్లా యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు అడాల గణేశ్, కాసుల పాండు , ఎరుకోండ రాములు,సంఘం కృష్ణ, డాక్టర్ జయ ప్రకాశ్,డాక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తాళ్ళపాక అన్నమాచార్య అరాధనోత్సావాలు



**ప్రజాపక్షం/శేరిలింగంపల్లి :** బిహెచ్ఇఎల్ , ఎల్ఐజిలోని పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో తాళ్ళపాక అన్నమాచార్య అరాధనోత్సావాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అధిత్య విచ్చేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చిన్నారులతో సాంస్కృతిక కార్యక్రమాలు, కూచిపూడీ నృత్యాలు నిర్వహించారు. చిన్నారులతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. కూచిపూడీ నృత్యంలో ఎంతో వైవిధ్య భరితంగా నాట్యం చేసి మొదటి బహుమతి అందుకున్నారు. చిన్నారి సాయి సహస్ర రెడ్డికి ముఖ్య అతిధిగా విచ్చేసిన అదిత్య బహుమతి అందజేశారు.

# ఉరుములు, మెరుపులతో భారీవర్షం

### ఈదురుగాలుల ధాటికి పలుచోట్ల విరిగిపడిన చెట్లు
### రోడ్‌లపైకి భారీగా వచ్చిచేరిన వరదనీరు
### సహాయ చర్యలు చేపట్టిన జిహెచ్ఎంసి డిఆర్ఎఫ్ బృందాలు







**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న నగరవాసులకు కాస్త ఉపశమనం కలిగింది. హైదరాబాద్‌లో కురిసిన భారీ వర్షానికి వాతావరణం చల్లబడింది. సోమవారం సాయంత్రం ఒక్కసారిగా అకాశం మేఘావృతమైంది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షం కురిసింది. ఈదురుగాలులకు నగరవ్యాప్తంగా చెట్లు నెలకొరిగాయి. అప్రమత్తంగా ఉన్న జిహెచ్ఎంసి ఈవిడిఎం యంత్రాంగం యుద్ధప్రతిపాదికన కూలిపోయిన చెట్లను తొలగించాయి. టోలిచౌక్ గోల్కొండ ఎండి లైన్స్‌లోని ఈదురు గాలులతో 200 సంత్సరాల నాటి చెట్టు నేలకొరిగింది. ఈ ఘటనలో ఓ వ్యక్తి తలకు గాయాలు కాగా, 4 బైక్స్ ధ్వంసమయ్యాయి. మరోవైపు అత్యవసర బృందాలు రోడ్‌లపై వరదనీరు ప్రవాహనికి అడ్డంకులు తొలగించారు. ఒక్కసారిగా కురిసిన వర్షంతో పలు ప్రాంతాల్లో రోడ్‌లపై వరద నీరు వచ్చి చేరింది. దీనితో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కున్నారు. లోతట్టు ప్రాంతాల్లో సైతం నీరు చేరింది. నగరంలోని కూకట్‌పల్లి, మాదాపూర్, గచ్చిబౌలి, హైటెక్ సిటీ, కొండాపూర్, మియాపూర్, బిహెచ్ఈఎల్, శేరిలింగంపల్లి, రాజేంద్ర నగర్, అత్తాపూర్, కిస్మాత్‌పుర, లంగర్‌హౌస్, గండిపేట్, శివరాంపల్లి, ఎస్.ఆర్.నగర్, ఎర్రగడ్డ, యూసుఫ్‌గూడ, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట్, ఖైరతాబాద్, నాంపల్లి, బషీర్ బాగ్, లిబర్టీ, హిమాయత్ నగర్, లక్డికాపుల్, మలక్‌పేట, చాదర్‌ఘాట్, సైదాబాద్, సంతోశ్‌నగర్, చంపాపేట్, సరూర్‌నగర్, చైతన్యపురి, ఎల్.బి.నగర్, దిల్ సుఖ్ నగర్, సంతోష్ నగర్, ఐస్ సదన్, నాగోల్, ఉప్పల్, కాప్రా, మేడ్చల్, బేగంపేట్, సికింద్రాబాద్, తార్నాక, విద్యానగర్, అంబర్‌పేట్, నారాయణగూడ, ఆర్‌టిసి క్రాస్ రోడ్స్, ముషీరాబాద్‌లలో భారీ వర్షం కురిసింది. కొద్దిపాటి వర్షానికే నీరంతా రోడ్లపైకి వచ్చి చేరడంతో పలుచోట్ల వాహనదారులు ఇబ్బందిపడ్డారు. వర్షానికి ఎక్కడా జనం ఇబ్బంది పడకుండా జిహెచ్ఎంసి సిబ్బంది అప్రమత్తమయ్యారు. ఎక్కడా నీళ్లు నిలిచిపోకుండా, డ్రైనేజ్ పొంగిపొర్లిన చోట ప్రజలకు ఇబ్బంది లేకుండా బల్దియా సిబ్బంది చర్యలు చేపట్టారు. ఈ వరద నీటిని తొలగించేందుకు డిఆర్ఎఫ్, అత్యవసర బృందాలు కృషి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అత్యవసర పరిస్థితులలో నగరవాసులు 04021 11 11 11, 9000113667 ఫోన్ నెంబర్‌లకు ఫోన్ చేయాలని అధికారులు సూచించారు.

## అధికార యంత్రాంగం అప్రమత్తం

### టెలికాన్ఫరెన్స్‌లో హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం

హైదరాబాద్‌లో కురుస్తున్న భారీ వర్షం నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. భారీవర్షం నేపథ్యంలో జిహెచ్ఎంసి, పోలీస్, వాటర్ బోర్డు, విద్యుత్, డిఆర్ఎఫ్ తదితర శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. డిఆర్ఎఫ్, అత్యవసర బృందాలు అప్రమత్తంగా ఉండాలని అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. లోతట్టు కాలనీల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముంపు ప్రాంతంలో జిహెచ్ఎంసి, డిఆర్ఎఫ్ సిబ్బంది ఎప్పటికప్పుడు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. చెట్లు పడిన ప్రాంతాల్లో వెంటనే వాటిని తొలగించాలని సూచించారు. వాతావరణ శాఖ సూచనలతో కమాండ్ కంట్రోల్ నుండి పరిస్థితులను పర్యవేక్షించాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. మ్యాన్ హోల్‌ల వద్ద ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ స్తంభాలు, చెట్ల వద్ద ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు. భారీ వర్షాలు కారణంగా అవసరమైతే తప్ప ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు రావద్దన్నారు. 141 నీరు నిలిచే ప్రాంతాల్లో ప్రత్యేక సిబ్బందిని ఉంచి నీళ్ళు నిల్వ ఉండకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కువగా ట్రాఫిక్ ఉండే ప్రాంతాల్లో నామ మాత్రపు వర్షం పడిందని, పెద్దగా ఇబ్బందులు లేవని మంత్రికి అధికారులు తెలిపారు. తక్కువ సమయంలో ఒకేసారి భారీ వర్షం నమోదైందన్నారు. శేరిలింగంపల్లి, చార్మినార్, ఎల్.బి.నరగ్, గోల్కొండ, ఆసిఫ్ నగర్, షేక్ పెట్ ప్రాంతాల్లో వర్షం నమోదైందని అధికారులు తెలిపారు. టెలి కాన్ఫరెన్స్‌లో జిహెచ్ఎంసి ఇన్‌చార్జ్ కమిషనర్ అమ్రపాలి కాట, ఈవిడిఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, జోనల్ కమిషనర్లు, హైదరాబాద్ కలెక్టర్, నగర పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికంగా ఎదగడానికి 'యోగా' ఒక మంచి మార్గం

### అపోలో క్రెడిల్ చిల్డ్రన్స్ హాస్పిటల్ యోగా ప్రాక్టీషనర్ డాక్టర్ దీప్తి తర్లపల్లి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఆధ్యాత్మికంగా ఎదగడానికి యోగా ఒక మంచి మార్గమని అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ (జూబ్లీ హిల్స్) యోగా ప్రాక్టీషనర్ డాక్టర్ దీప్తి తర్లపల్లి తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21వ తేదీన పురస్కరించుకొని ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి మిలియన్ల మందిని యోగా చేయడానికి ఒకచోట చేర్చే క్రేజీ డే గా ఈరోజు మారిందన్నారు. ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ని తగ్గించడంలో యోగా ఉపయోగపడుతుందన్నారు. అయితే, ధ్యానం, ఇతర ఆధ్యాత్మిక అభ్యాసాలు వ్యక్తుల ఉన్నత స్వభావానికి, విశ్వానికి దగ్గరగా తీసుకురావడానికి ఉద్దేశించినదేనని, ఇది శారీరక భంగిమలను (ఆసనాలు), శ్వాస నియంత్రణ (ప్రాణాయామం), ధ్యానం, నైతిక సూత్రాలు సమీకృతం చేయడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఇది ఒకరి శరీరం, మనస్సులో సమతుల్యత, సామరస్యాన్ని ప్రోత్సహిస్తుందని డాక్టర్ దీప్తి తర్లపల్లి వెల్లడించారు. ఇటీవల కాలంలో యోగా అనేది సాధారణంగా ఫిట్నెస్, స్ట్రెస్ మేనేజ్మెంట్ తో పాటు స్పష్టమైన ఆలోచనతో ముడిపడి ఉందన్నారు. చాలా మంది శరీర సౌలభ్యం, శక్తి, సాధారణ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రారంభిస్తున్నారని తెలిపారు. యోగా స్టూడియోలు, ఆన్లైన్ తరగతులు, యాప్‌లు ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మందికి ప్రాక్టీసును అందుబాటులోకి తెచ్చాయన్నారు. ఈ క్రమంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున ఈ యోగా ప్రపంచ వ్యాప్తంగా ఎంతగా అభివృద్ధి చెందినదో చూడవచ్చన్నారు.

## ఇంజనీరింగ్ పనుల నాణ్యతపై బల్దియా దృష్టి

### రూ.5 లక్షల పైబడిన పనులపై ప్రమాణాల తనిఖీలు
### థర్డ్ పార్టీ ఏజెన్సీలకు బాధ్యతలు
### టెండర్‌లు ఆహ్వానించిన జిహెచ్ఎంసి




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఇంజనీరింగ్ పనులపై మహానగర పాలక సంస్థ(జిహెచ్ఎంసి) దృష్టి సారించింది. పనులలో నాణ్యత ప్రమాణాలను మెరుగుపర్చేందుకు పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించింది. జిహెచ్ఎంసి పనులలో ఏ మేర నాణ్యత ఉందో నిగ్గు తేల్చేందుకు ఏజెన్సీలతో తనిఖీలు నిర్వహించాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఈ మేరకు థర్డ్ పార్టీలుగా ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీలు, యూనివర్సిటీలు, రీసెర్చి అండ్ డెవలప్‌మెంట్ ( ఆర్ అండ్ డి) సంస్థల నుంచి తాజాగా జిహెచ్ఎంసి టెండర్‌లను ఆహ్వానించింది. సిఆర్ఎంపి, ఎస్ఎన్‌డిపి, హౌసింగ్, పిఎంసి పనులు మినహా సివిల్ ఇంజనీరింగ్ పనులను ఎంపికయ్యే ఏజెన్సీలు తనిఖీలు చేయనున్నాయి. పనులను నిర్ణీత వ్యవధిలో తనిఖీ చేయాల్సి ఉంటుంది. సిమెంట్, కాంక్రీట్ ఫుట్‌పాత్‌లు, బిటి రోడ్లు, భూగర్భ డ్రైనేజీలు, వరద నీటి డ్రైయిన్‌లు, ఆర్‌సిసి భవనాలు, కల్వర్టులు, బ్రిడ్జిలు తదితర పనులను పర్యవేక్షించనున్నారు. ఇంజనీరింగ్ విభాగం పనులను 12 ఏజెన్సీలుగా థర్డ్‌పార్టీ నిపుణులు ఎంపిక చేస్తారు. 30 సర్కిళ్లను 12 విభాగాలుగా చేసి, ఒక్కో ఏజెన్సీకి ఒక్కో విభాగం బాధ్యతలు అప్పగిస్తారు. 10 కిలోమీటర్ల పరిధిలోని ఇంజనీరింగ్ సంస్థల నిపుణులే ఏజెన్సీలుగా టెండర్‌లలో పాల్గొనాల్సి ఉంటుంది. ఏఐసిటిఈ గుర్తింపు కలిగి ఉండటంతో పాటు ప్రభుత్వ యూనివర్సిటీల్లో సివిల్ ఇంజనీరింగ్ బ్రాంచ్‌కు అనుబంధంగా ఉండాలి. ఈ ఆర్థిక సంవత్సరం(202425)లో చేపట్టిన, చేపట్టబోయే రూ. 5 లక్షల కంటే ఎక్కువ విలువైన పనులను టెండర్‌ల ద్వారా ఎంపికయ్యే థర్డ్‌పార్టీలు (ఏజెన్సీలు) తనిఖీలు చేయాల్సి ఉంటుంది. ఇంజనీరింగ్ ప్రమాణాల కనుగుణంగా తగిన నాణ్యతతో పనులు జరిగిందీ లేనిదీ పరిశీలించాలి. ఎక్కడైనా లోటుపాట్లు గుర్తిస్తే వాటిని పనులు చేస్తున్న కాంట్రాక్టు సంస్థలకు, ఇంజనీర్లకు తెలియజేయడంతో పాటు వాటిని సరిదిద్దేలా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. తనిఖీల్లో భాగంగా పనుల్లో వినియోగించే మెటీరియల్ నాణ్యత, తదితరమైనవి కూడా తనిఖీ చేయాలి. ఏటా చేస్తున్న కోట్ల రూపాయల పనులు నాణ్యతగా జరిగేందుకు జిహెచ్ఎంసిలోని క్వాలిటీ కంట్రోల్ అధికారులతో పాటు థర్డ్ పార్టీగా నిపుణులతోనూ తనిఖీలు చేసేందుకు ఈ టెండర్‌లను ఆహ్వానించారు. పనులను నిర్ణీత దశల్లో తనిఖీలు చేయాల్సి ఉంటుంది. క్షేత్రస్థాయి తనిఖీలతోపాటు మెటీరియల్‌ను లేబరేటరీల్లో పరీక్షించాల్సి ఉంటుంది.

**12 విభాగాలలో సర్కిళ్లు..**

కాప్రా, ఉప్పల్, హయత్ నగర్, ఎల్.బి.నగర్, సరూర్ నగర్, మలక్‌పేట్, సంతోష్ నగర్, చాంద్రాయణగుట్ట, చార్మినార్, ఫలక్‌నుమా, రాజేంద్రనగర్, మెహదీపట్నం, కార్వాన్, గోషామహల్, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, యూసుఫ్‌గూడ, చందానగర్, శేరిలింగంపల్లి, రామచంద్రాపురం, పటాన్ చెరు, మూసాపేట, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, గాజులరామారం,అల్వాల్, ముషీరాబాద్, అంబర్‌పేట, సికింద్రాబాద్, బేగంపేట.

**మూడేళ్లలో జిహెచ్ఎంసిలో మంజూరైన ఇంజనీరింగ్ పనులు – వాటి విలువ**

| సంవత్సరం | పనులు | విలువ (రూ.కోట్లు) |
|---|---|---|
| 2021–22 | 6456 | 1835 |
| 2022–23 | 7235 | 3246 |
| 2023–24 | 6386 | 1951 |

## తారతమ్యం లేకుండా ప్రత్యేక ప్రార్థనలు





**ప్రజాపక్షం/షాద్‌నగర్:** త్యాగానికి ప్రతీకే బక్రీద్ వేడుకలను నిర్వహిస్తారని ఉమ్మడి మహబూబ్‌నగర్ ఎంఎల్‌సి నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం షాద్‌నగర్ ఈద్గా వద్ద ముస్లింలకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి నవీన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలో దైవభక్తి ఒక్కటే ప్రశాంతతను కలిస్తుందని, మిగతా ఏ విషయాలు ఆధ్యాత్మికత ముందు చిన్నవేనన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ నరేందర్, బిఆర్‌ఎస్ నేతలు మహ్మద్ ఎజాజ్, పల్లె శ్రీనివాస్‌రెడ్డి, సుదీర్, చీపిరి రవి యాదవ్‌తో పాటు ముస్లిం మతపెద్దలు ఉన్నారు.

### భక్తి శ్రద్దలతో బక్రీద్ : వీర్లపల్లి శంకర్

త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పర్వదిన వేడుకలను ముస్లింలు నిర్వహించారు. సోమవారం బక్రీద్‌ను పురస్కరించుకొని ఫరూఖ్‌నగర్‌లోని ఈద్గా వద్దకు ముస్లిలు చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈద్గా వద్ద ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముస్లింలకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ (జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా దైవుడిపై విశ్వాసంతో సన్మార్గాంలో జీవనం సాగించాలని సూచించారు. ముస్లిం మత పెద్దలతోపాటు టిపిసిసి సభ్యుడు బాబర్‌ఖాన్‌కు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కొందూటి నరేందర్, కాంగ్రెస్ నేత రఘు, చెంది తిరుపతిరెడ్డి, మైనార్టీ నేత జమ్మీంద్‌ఖాన్‌లు ఉన్నారు.

**కేశంపేట:** కేశంపేట మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ముస్లింలు బక్రీద్ వేడుకలను నిర్వహించారు. బక్రీద్ పర్వదినం సందర్బంగా ముస్లింలు గ్రామాల్లోని ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం ముస్లింలు ఒకరికొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ వీరేష్, నాయకులు జగదీశ్వర్, భాస్కర్‌గౌడ్, జంగయ్య, కృష్ణయ్య, ఆమేర్, బీఆర్‌ఎస్ నాయకులు లక్ష్మి నారాయణగౌడ్, మధుసూధన్‌గౌడ్, నవీన్‌కుమార్‌లు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

**యాచారం :** యాచారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బక్రీద్ వేడుకలు జరిగాయి. ముస్లిం సోదరులు మసీదులు, దర్గాల వద్దకు వెళ్ళి ప్రత్యేక నమాజ్ చేశారు. త్యాగానికి, సత్యానికి ప్రతీక బక్రీద్ పర్వదినమని కొనియాడారు. మహ్మద్ ప్రవక్త బోధించిన సమైక్యతను సహోదర బావాన్ని అందరు అనుసరించాలని పేర్కోన్నారు. ముస్లిం సోదరులందరు ప్రార్థన అనంతరం ఒకరికి ఒకరు అలింగనం చేసుకొని సోదర బావాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు నాయకులు పాల్గొన్నారు.





## గంజాయి చాకెట్లపై నజర్

### జనాన్ని ఏమరుస్తున్న స్మగ్లర్లు
### చిన్న తరహా చాక్లెట్ కంపెనీలలో ఎక్సైజ్ సోదాలు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** తనిఖీలలో పోలీసులక చిక్కకుండా ఉండేందుకు గంజా యి రూపాని మార్చుకుంది. గంజాయిని నేరుగా తరలిస్తే పట్టుబడుతున్నామని భావించిన స్మగ్లర్లు గంజాయిని చక్లెట్ల రూపంలో తయారు చేసే కొత్త వరవడికి శ్రీకారం చుట్టారు. ఎవరికి అనుమానం రాకుండా ఉండేందుకు గంజాయితో చాక్లెట్లను తయారు చేసి, వాటిని చాక్లెట్ల కవర్లతో ప్యాక్ చేసి సరఫరా చేస్తున్నారు. శేరిలింగంపల్లి ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్‌గౌడ్ ఆదివారం జరిపిన ఆకస్మిక తనిఖీల్లో ఈ విషయం వెలుగు చూసింది. ఈ తరహా చాక్లెట్ల రూపంలో గంజాయిని నెహ్రూ నగర్ ప్రాంతానికి చెందిన బియాస్‌గుప్త తరలిస్తుండగా పట్టుబడ్డాడు. ఈ భాగోతం బయటపడడంతో ఎక్సైజ్ అధికారులు అప్రమత్తమయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి చాక్లెట్లపై దృష్టి సారించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌ను డ్రగ్స్ రహిత నగరంగా మార్చాలని సిఎం రేవంత్‌రెడ్డి పట్టుదలతో ఉండడంతో ఎక్సైజ్ పోలీసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు డ్రగ్స్, గంజాయి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించి విస్తృత సోదాలు నిర్వహిస్తున్నారు.ఈక్రమంలోనే శేరిలింగంపల్లిలో తనిఖీలు నిర్వహిస్తుండగా గంజాయి చాక్లెట్ల బియాస్ గుప్తా పట్టుబడ్డాడు. ఇతని నుంచి రూ.7లక్షల విలువ చేసే 1.65 కేజీల గంజాయి చాక్లెట్ల ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు.

### చాక్లెట్ తయారీ కంపెనీలపై దృష్టి డిప్యూటీ కమిషనర్

ఈ తరహా చాక్లెట్ల తయారీపై ప్రత్యేక దృష్టి సారించాం. చిన్న తరహాపరిశ్రమల ముసుగులో వీటిని తయారు చేస్తున్నారు. కాటేదాన్, శివరాంపల్లి, బాలనగర్, ఉప్పల్ తదితరపారిశ్రామిక ప్రాంతాలలో రహస్యంగా తయారు చేస్తున్న చాక్లెట్ కంపెనీలపై నిఘాపెంచాం. ఒపిఎంనుంచి వచ్చే పువ్వును పొడి చేసి ఒక గ్రాము చొప్పున చాక్లెట్‌లో కలుపుతున్నారు. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, హర్యాన రాష్ట్రాల నుంచి గంజాయి ముడిసరుకు తెలంగాణకు వస్తుంది. గంజాయి పొడిని గుట్కా తయారీ కంపెనీలు కూడా ఉపయోగిస్తున్నాయి.

## ముదిరాజ్ విద్యార్థులకు సన్మానం



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్‌ప్రతినిధి :** మహబూబ్‌నగర్ జిల్లా ముదిరాజ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ విద్యార్థుల సన్మాన సన్మాన కార్య క్రమం నిర్వహించారు. సోమవారం స్థానిక గంజి లింగయ్య ఫంక్షన్ హాల్‌లో 2023–24 సంవత్సరాల 10వ తరగతిలో 9.0 నుండి ఆపై ఎక్కువ గ్రేడింగ్ వచ్చిన ముదిరాజ్ విద్యార్థులను సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యు లు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, పట్టణ ప్రముఖ న్యాయవాది, రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు యన్‌పి వెంకటేశ్ ముదిరాజ్, ప్రముఖ వైద్యులు శ్రీనివాస్ రాజు ముదిరాజ్, గంజి ఆంజనేయులు, మెట్టకాడి శ్యామ్ సుందర్ ముది రాజ్, భయ్య వెంకట్ స్వామి ముదిరాజ్, యంఆర్‌ఓ శ్రీనివాసులు ముదిరాజ్, పట్ట ణ ముది రాజు ప్రముఖులు, సంఘ ప్రచార కార్యదర్శి, కార్యదర్శులు పాల్గొన్నారు.

## దొడ్డలోనిపల్లికి ఎమ్మెల్యే నిధులు



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి:** దొడ్డలోని పల్లి 17వ వార్డులో గల ముస్లిం స్మశాన వాటికకు రహదారి ఏర్పాటు నిమిత్తం తన నియోజకవర్గ నిధుల నుంచి రూ.2,00,000 (రెండు లక్షల రూపాయల) చెక్‌ను సోమవారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి వారి క్యాంపు కార్యాలయంలో వార్డు ఇంచార్జీ అశ్వక్, హాకీంలకు అందజేశారు. ఈకార్యక్రమంలో నాసర్‌మౌలానా, బిలాల్, జహంగీర్, ముతార్, మ న్నూద్, నిరంజన్, ఖాదర్, ఫరీద్, ముస్తాక్ ఇమామ్ పాల్గొన్నారు.

## నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దహనం



**ప్రజాపక్షం/అచ్చంపేట :** జాతీయ వైద్యపరీక్ష నీట్ పరీక్షలో అవకతవకలు జరి గాయని మళ్లీ నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో సోమ వారం అచ్చంపేటలో ప్రధాన మంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు సంతోష్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ పరీక్షలో నష్టపోయిన విద్యార్థులందరికి మళ్లీ నీట్‌పరీక్ష నిర్వహించాలని ఎన్‌సిఎ సంస్థను బ్యాన్ చేయాలని డిమాండ్ చేశారు. నీట్‌పరీక్షలో జరిగిన తప్పులవలన ఎంతోమంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని, అవకతవకలకు కారణమైన వారిని శిక్షించాలని దీనిపై ప్రభుత్వం మొండి వైఖరి మానుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను, తాలుకాప్రధాన కార్యదర్శి సోహెల్, తాలుకా ఉపాధ్యక్షుడు రాజేందర్ పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/అచ్చంపేట :** నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం లింగోటం గ్రామ పంచాయతిపరిధిలో రహదారిపక్కన అనుమానస్పదంగా సమీప గ్రామమైన కట్లబండ తండాకు చెందిన గణేష్(30) అనేవ్యక్తి శవమై కనిపించినట్లుగా ఉప్పు నుంతల పోలీసులు తెలిపారు. వివరాల ప్రకారం గణేష్ అచ్చంపేట పట్టణంలోని కూరగాయల మార్కెట్లో వ్యాపారం చేస్తాడని అతనిభార్య , ఇద్దరు పిల్లలున్నట్లు తెలిపారు. డిండి చెరువు సమీపంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న గ్రామ ట్రాక్టర్ కు తగిలినట్లు అనుమానం వ్యక్తం చేశారు. సమీప బంధువులను వివరాలు కోరగా మృతుడు కొంతకాలంగా అచ్చంపేట పట్టణంలో వ్యాపారం నిర్వహిస్తూ ఓవివాహితతో అక్రమసంబంధం పెట్టుకున్నట్లు తెలిసిందని అతనిని ఆవివాహిత కుటుంబ సభ్యులే చంపి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. ఈఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాములు తెలిపారు.

## కన్నుల పండుగగా స్వామివారి కల్యాణం



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** నాగర్‌కర్నూల్ జిల్లాకే కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తా వద్దగల శ్రీభక్తలక్ష్మి నరసింహస్వామి 6వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. దీనిలోభాగంగా సోమవారం స్వామివారి కల్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఉదయం పంచామృత అభిషేకం, పూర్ణమంగళహారతి, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలతో మూడోరోజు కార్యక్రమాలు కన్నులపండుగగా ఘనంగా నిర్వహించారు. వ్యవస్థాపకధర్మకర్త కాశింశెట్టి విజయలక్ష్మి స్వామివారి ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలలో భా గంగా ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. బ్రహ్మోత్సవాలలో భక్తులు పాల్గొని స్వామివారి రోజువారి కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేసినట్లు తెలిపారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తు లకు అన్నదాన కార్యక్రమాలతో పాటు తీర్థప్రసాద వితరణ చేశారు.



కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదినం సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , పద్మావతి దంపతులు సోమవారం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న దృశ్యం.

# అన్ని కేటగిరీల్లో ఆరోగ్యశాఖ బదిలీలు చేపట్టాలి

పిఆర్సి, ప్రమోషన్ తక్షణమే అమలు చేయాలి

తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (టీజీఎంఈయు) రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణరెడ్డి

ఘనంగా తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య శాఖలో అన్ని కేటగిరీల వైద్య రంగ ఉద్యోగులకు బదిలీలు వెంటనే చేపట్టాలని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ టీజీఎంఈయూ పదవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పుస్క రించుకొని మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో టీజీఎంఈయూ జెం డాను సత్యనారాయణ రెడ్డి ఆవిష్కరించి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య శాఖలో పని చేస్తున్న వైద్య ఉద్యోగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేయాలని విజ్ఞప్తి చేశారు. పిఆర్సి, ప్రమేషన్స్‌ను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని, వైద్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను తక్షణమే క్రమబద్ధీక రిం చాలని, కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగ భద్రతతో పాటు కనీస వేతనం 26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైద్యరంగం అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని, ప్రభుత్వం ఏకకాలంలో వైద్యరంగంలో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, వైద్య ఉద్యోగులు సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకోని కృషి చేయాలని కోరారు. హక్కుల సాధనకై వైద్య ఉద్యోగులు రాజీలేని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడి కల్ ఎంప్లాయిస్ యూనియన్ ఉమ్మడి జిల్లా అధక్షులు మధుసూదన్ రెడ్డి మహ బూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి బ్రాంచ్ అధ్యక్షులు కోటేశ్వర్ రెడ్డి, యూని యన్ సీనియర్ నాయకులు రాం ప్రసాద్, మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్ యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుల పి. సురేష్, యూనియన్ నాయకులు భాస్కర్, అరుణ్, సత్యం, గోపాల్ నాయక్, వెంకటేష్, శాంత కుమారి, బ్రాంచ్ అధ్యక్షులు అనిత, శ్రావణి, నిర్మల, రాజశ్రీ, రుక్మిణి, వరలక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.

# మంచిగా చదివితే మీకే మంచి భవిష్యత్తు

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి




**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి:** చదువుకుంటే భవిష్యత్తు మీదే అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గంజి లింగయ్య కన్వె న్షన్ సెంటర్‌లో సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా ముదిరాజ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రతిభా పురస్కారాలను అందించేందుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అం దించడం ఆనందంగా ఉంది అని, విద్య మీద తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన చెప్పారు. ఇక విద్య కోసం దూరప్రాంతాలకు పోవాల్సిన అవసరం లేదని, భవిష్యత్తులో ఇంజనీరింగ్, లా కళాశాలతో పాటుగా సాంకేతిక శిక్షణ ఇప్పించే కేంద్రాలు కూడా మన ప్రాంతానికి వస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఆర్థికంగా వెనుకబడిన పిల్లలను మంచి స్థితిలో ఉన్న ఉద్యోగులు, విద్యా ర్థులను దత్తత (మెంటర్) తీసుకుని ప్రోత్సహించడం ఎంతైనా అవసరమని ఆయ న కోరారు. అనంతరం విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పి వెంకటేష్, లక్ష్మ ణ్ యాదవ్, మైత్రి యాదయ్య, డాక్టర్ శ్రీనివాస్ రాజు, శ్రీనివాసులు, మెట్టుకాడి శ్యాక సుం దరి పాల్గొన్నారు.

# బిసి కులగణన వెంటనే చేపట్టాలి

ఓటర్ల జాబితా ఆధారంగా చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తాం

బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీనివాస్ సాగర్




**ప్రజాపక్షం/మహబూబ్ నగర్ ప్రతినిధి :** బీసీ కుల గణనను వెంటనే చేపట్టాలి బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీనివాస్ సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా సోమావారం బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. శ్రీనివాస్‌సాగర్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కులగణన చేపట్టి బీసీల లెక్కలు తేల్చిన తర్వాత వాటి కనుగుణంగా రిజర్వేషన్లు అమలు చేసి ఎన్నికలు వెళ్తామని కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించిందన్నారు. నేడు రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు, బీసీ రిజరేషన్లను ఖరారు చేసేందుకు ఓటర్ల జాబితా ఆధారంగా సర్వే చేసి రిజర్వేషన్లు అమలు చేస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. సమయం లేదని, కుల గణనను చేయటానికి ఎక్కువ సమయం పడుతుందని తద్వారా ఎన్నికలకు ఆలస్యం జరు గుతుందని ఉద్దేశంతో, కులగణనను కాస్త ఓటర్ల జాబితా ఆధారంగా రిజర్వేషన్లను అమలు చేసి ఎన్నికలకు వెళ్లాలని ఆలోచించడం మానుకోవాలన్నారు. లేనిపక్షంలో బీసీ సమాజ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని కుల సంఘాలు, ప్రజాసంఘాలతో కలిపి ఉద్యమాలు చేసేందుకు వెనకడుగు వేసేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీ కాంత్, జాంద్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు డీకే నాయి, బీసీ సమాజ్ కో కన్వీనర్ బి. శేఖర్, బీసీ సమాజ్ నాయకులు జంగం విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్దల మధ్య ఘనంగా బక్రీద్







ఈద్గాల వద్ద ముస్లింల ఈద్‌ఉల్ అజహా ప్రత్యేక నమాజ్

ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** ముస్లింలు బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలమధ్య సోమవారం ఘనంగా జరుపుకున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీపురంరోడ్డునగల ఈద్గావద్ద ప్రత్యేక నమాజ్‌నుగావించారు. ఈసందర్భంగా జామియా నిజామియాకు చెందిన ఆలీం, జామియామస్జిద్ ఖాతీబ్ హాఫీజ్‌షాకిర్ సిద్దిఖీ, హాఫిజ్ మహబూబ్‌ఆలీలు బక్రీద్ ప్రాముఖ్యతను వివరించారు. బక్రిద్‌పండుగఅంటే త్యాగానికి ప్రతిక అని సూచించారు. ముస్లింలకు అల్లా భక్తులకు ప్రసాదించిన ఐదు అంశాలలో హాజ్‌కూడా ప్రధానమైనది అన్నారు. బక్రీద్ ప్రాముఖ్యతను గుర్తించుకొని ఆర్థిక స్తోమతకలిగిన ప్రతి ఒక్కరు కుర్బానీ ఇవ్వాలని ఖురాన్ చెబుతుందన్నారు. ఈద్గాకు వచ్చిన ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు, వివిధ రాజకీయపార్టీల నాయకులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతోపాటు కాంగ్రెస్‌పార్టీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**మహబూబ్‌నగర్‌ప్రతినిధి :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం లోని మార్కెట్ యార్డు దగ్గర గల ఈద్గా వద్ద బక్రీద్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముస్లిం సోదరులను కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొ రేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ఎఐసిసి కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మహే శ్వర్‌రెడ్డి, మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ , కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**పెద్దకొత్తపల్లిలో :** మండలంతోపాటు మండలకేంద్రంలోని యాపట్ల, కల్వకోల్, చిన్నకొత్తపల్లి, వెన్నచర్ల తదితర గ్రామాలలో బక్రీద్ పండుగ వేడుకలను ముస్లిం సోదరులు ఎంతోభక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఎంపిపి సూర్యప్రతాప్‌గౌడ్, జడ్పిటిసి మేకలగౌరమ్మ మండల ముస్లింలందరికి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈబక్రీద్ పండుగ వేడుకలలో ఎండి జహంగీర్, నిరంజన్, సాదిక్, ఖాసీం,ఖదీర్, సలీం,మునిర్, మజీద్, పరహాన్ పాల్గొన్నారు.

**అచ్చంపేటలో :** పట్టణంలో ముస్లింలు బక్రీద్ పండుగను ఘనంగా జరు పుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ వంశీకృష్ణ, మాజీ ఎంఎల్‌ఎ గువ్వల బాల్‌రాజు ఈద్గావద్దకువచ్చి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

**కల్వకుర్తిలో :** త్యాగానికిగుర్తు బక్రీద్ వేడుకలని ఎంఎల్‌ఎ కసిరెడ్డినారాయణరెడ్డి అన్నారు.






సోమవారం బక్రీద్ పండుగను పురస్కరించుకొని పట్టణంతోపాటు మండలపరిధిలోని వివిధ గ్రామాలలో ముస్లిం సోదరులు త్యాగానికి గుర్తుగా బక్రీద్‌ను భక్తిశ్రద్దలతో నిర్వహించు కున్నారు. పలు ఈద్గాలవద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పలు ఈద్గాలవద్ద ఎంఎల్‌ఎ కసిరెడ్డినారా యణ రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆలింగనం చేసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి ఉన్నారు.





## వడగాలి ప్రభావం తగ్గిన డీజిల్ వాడకం




**న్యూఢిల్లీ :** విపరీతమైన వేడిగాలుల ప్రభావం వల్ల జూన్‌నెలలో డీజిల్ వాడకం తగ్గింది. ఈ వేడిగాలులమధ్య ప్రయాణికులు ప్రయాణాలు వాయిదా వేసుకోవడంతో ఈ నెలలో డీజిల్‌కు డిమాండ్ తగ్గిపోయింది. వాడకం తగ్గడంతో ఇప్పటివరకూ అందిన ప్రాథమిక సమాచారం మేరకు నాలుగూశాతం మేరకు విక్రయాలు క్షీణించాయి. దేశంలోని పలు ప్రాంతాలలో తీవ్రమైన వేడిగాలులు ప్రభావం చూపిస్తూ ఉండటంతో ప్రయాణికులు ప్రయాణాలు వాయిదా వేసుకుంటున్నారు. ఎన్నికల సమయంలో సాధారణంగా ఇంధనం వాడకం, అమ్మకం గణనీయంగా పెరుగుతుంది. ఐతే ఈ ఏడాది మాత్రం అందుకు భిన్నంగా జరిగింది. నెల తర్వాత నెలలో తగ్గింది. సార్వత్రిక ఎన్నికలు ముగిసిన తర్వాత కూడా ఈ ఇంధనం విక్రయాల్లో క్షీణత కొనసాగుతున్నది. 90 శాతం విక్రయాలతో ఇంధన మార్కెట్‌ను నియంత్రిస్తున్న మూడు ప్రభుత్వం రంగ సంస్థల్లోనూ పెట్రోలు విక్రయాలు జూన్ మొదటి అర్థ భాగంలో 10.41 లక్షల టన్నుల ఇంధన విక్రయాలు మాత్రమే జరిగాయి. గత ఏడాది జూన్ మొదటి 15 రోజుల్లోనూ ఈ మూడు ప్రభుత్వ రంగ సంస్థల విక్రయాలు 10.42 లక్షల టన్నులుగా నమోదయ్యాయి. నెల నెలకూ ఈ వినియోగం 4.6 శాతం మేరకు క్షీణించింది. డీజిలు విక్రయాలు 3.9 శాతం, తగ్గాయి.

# మిషన్ భగీరథ పనులన్నీ అస్తవ్యస్తం!



సమత్సరాలు గడిచిన పట్టించుకోని అధికారులు!!

**ప్రజాపక్షం/నవాబుపేట్ :** ప్రజల సమస్యలను సంబంధిత అధికారులు గాలికి వదిలారని చెప్పవచ్చు. నవాబుపేట్ మండలంలోని అక్నాపూర్ గ్రామంలో రోడ్లన్నీ అధ్వానంగా మారాయి. నాలుగున్నర ఏళ్ల క్రింద మిషన్ భగీరథ పైపులైన్ల కోసం రోడ్లన్నీ తవ్వి అలాగే వదిలేశారు. గ్రామంలో ఏ రోడ్డు చూసినా గుంతలతో దర్శ నమిస్తోంది. వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో రోడ్లన్నీ బురదమయంగా మారాయి. గుంతలలో నీరు నిండి ప్రమాదకరంగా తయారయ్యాయి. చిన్నారులు, వృద్ధులు, బురద రోడ్లపై జారిపడి గాయాల పాలవుతున్నారు. ఏటా అభివృద్ధి పేరిట రూ.లక్షల నిధులు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం, రోడ్లు మాత్రం బాగు చేయ ట్లేదంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ పైపులు వేసేం దుకు తవ్విన కందకాలు సక్రమంగా పూడ్చక పలుచోట్ల గుంతలు ఏర్పడ్డాయి. మరోవైపు సీసీ రోడ్లు తవ్విన చోట మళ్లీ కాంక్రీట్ సక్రమంగా వేయలేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు. పైప్ లైన్ కోసం సీసీ రోడ్డు తవ్వి సంవత్సరాల తరబడి అలాగే వదిలేయడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ల ముందు కంకర రాళ్లు ప్రమాదకరంగా మారాయి. ప్రజల సమస్యలు అధికారులు గాలికి వదిలారనే పలువురు ఆరోపిస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదలకు గురవుతున్నారు. అంతే కాకుండా అందులో పిచ్చిమొక్కలు, గడ్డి మొలవడం వలన వాటిలో పాములు,తేలు ఉండి బాటసారులకు ప్రమాదం పొంచి ఉందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోని గ్రామ ప్రజల సమస్యలు పరిష్క రించాలని కోరుతున్నారు.

## ఇవిఎంల వినియోగ విధానంపై స్పష్టత ఇవ్వాలి

**న్యూఢిల్లీ :** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్(ఇవిఎం)లు సంపూర్ణ పారదర్శకత, వినియోగ విధానంపై స్పష్టత ఇవ్వాలని లేదా వాటిని రద్దు చేయాలని భారత్ ఎన్నికల సంఘాన్ని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలు బందీ అయినప్పుడు, ఎన్నికల ప్రక్రియను ప్రజలకు పారదర్శకంగా ఉంచడమే రక్షణ కల్పిస్తుందని అన్నారు. ఈమేరకు సోమవారం నాడు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఇవిఎంలలో తప్పులు లేవని చెప్పే ముందు దేశవ్యాప్తంగా జరిగిన ఎన్నికల్లో ఎన్ని ఇవిఎంలలో లోపాలు తలెత్తాయనే వివరాలను ఎన్నికల సంఘం ప్రకటించాలని కాంగ్రెస్ నాయకుడు గౌరవ్ గొగొయ్ డిమాండ్ చేశారు. ఎన్ని ఇవిఎంలలో తప్పుడు సమయం, తేదీ, ఓట్లు నమోద య్యాయి? ఎన్ని ఇవిఎంలలో భాగాలు మార్చారు? మాక్ పోల్ సందర్భంగా ఎన్ని ఇవిఎంలలో లోపాలు తలెత్తాయి? అని ఆయన ప్రశ్నించారు. ఎన్నో ఎన్నికల్లో పోటీ చేసిన తనకు ఇవిఎంలు తప్పుడు ఫలితాలు వచ్చాయో తెలుసనని అనానరు. ఈ వివరాలన్నీ ప్రజల ముందు ఎన్నికల కమిషన్ పెడుతుందని ఆశిస్తున్నట్లు తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. ఇదిలా ఉండగా, వాయువ్య ముంబై లోక్‌సభ నియోజకవర్గంలో గెలిచిన శివసేన అభ్యర్థి బంధువు కౌంటింగ్ సమయంలో ఇవిఎంను మొబైల్‌తో అనుసంధానం చేశారని ఒక పత్రికలో వచ్చిన వార్తను ఆ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వందనా సూర్యవంశీ ఖండించారు.

## ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధంగా పనిచేస్తున్న ఎన్‌సిఇఆర్‌టి

**న్యూఢిల్లీ :** 2014 నుండి ఎన్‌సిఇఆర్‌టి ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధంగా పని చేస్తోందని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ ఆరోపించారు. నీట్‌లో గ్రేస్ మార్కులు గందరగోళానికి ఎన్‌సిఇఆర్‌టినే కారణమని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తెలిపిందని, తన వైఫల్యాల నుండి దృష్టి మళ్ళించేందుకే అలా చెబుతోందన్నారు. ఈ మేరకు తన 'ఎక్స్' ఖాతాలో జైరామ్ రమేశ్ పోస్ట్ చేశారు. 'ఎన్‌సిఇఆర్‌టి వృత్తిపరమైన సంస్థగా ఏ మాత్రం కొనసాగడం లేదనేది వాస్తవం. అది 2014 నుండి ఆర్‌ఎస్‌ఎస్‌కు అనుబంధంగా పని చేస్తుంది. ఇటీవల పదకొండవ తరగతి పొలిటికల్ సైన్స్ పాఠ్య పుస్తకం సవరణ సందర్భంగా ఇది బట్టబయలైంద'ని జై రామ్ రమేశ్ అన్నారు. లౌకికవాదమనే భావనను విమర్శిస్తూ, దానిపై రాజకీయ పార్టీల విధానాల గురించి ఎన్‌సిఇఆర్‌టి పుస్తకాలలో మార్పులు చేశారని తెలిపారు. ఎన్‌సిఇఆర్‌టి లక్ష్యం పాఠపుస్తకాలను తయారు చేయడమే తప్ప రాజకీయ కరపత్రాలు, ప్రచారం చేయడం కాదని అన్నారు. పీఠికలో భారత గణతంత్ర మూల స్థంభం లౌకికవాదమని స్పష్టం చెబుతున్న భారత రాజ్యాంగంపైనే ఎన్‌సిఇఆర్‌టి దాడి చేస్తోందని విమర్శించారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలలో లౌకికవాదం తప్పనిసరి భాగమని అనేక తీర్పులలో సుప్రీం కోర్టు స్పష్టం చేసిందన్నారు. ఎన్‌సిఇఆర్‌టి అంటే నేషనల్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రెయినింగ్ అని, నాగ్‌పూర్ లేదా నరేంద్ర కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రెయినింగ్ కాదనేది ఎన్‌సిఆర్‌టి గుర్తుంచుకోవాలని జైరామ్ రమేశ్ అన్నారు. పాఠ్యపుస్తకాలను కాషాయీకరణ చేస్తున్నారనే వార్తలపై ఇటీవల ఎన్‌సిఇఆర్‌టి డైరెక్టర్ దినేశ్ ప్రసాద్ సక్లానీ స్పందించారు. పాఠశాల పుస్తకాలలో గుజరాత్ అల్లర్లు, బాబ్రీ మసీదు కూల్చివేత అంశాలలో మార్పులు చేవామని, ఎందుకుంటే అల్లర్ల గురించి బోధిస్తే హింసాయుత, నిస్పృహ పౌరులను సృష్టించినట్లు అవుతుందని అన్నారు. అలాగే, ఎన్‌సిఇఆర్‌టి పుస్తకాలలో 'ఇండియా' అనే పేరు ఉన్న చోట 'భారత్' అని మార్చాలని సోషల్ సైన్స్ కరిక్యులమ్‌పై ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి ప్యానల్ సిఫార్సు చేసింది. దీనిపై ఎన్‌సిఇఆర్‌టి డైరెక్టర్ స్పందిస్తూ భారత్, ఇండియా పరస్పరమార్చుకోవచ్చన్నారు

## నూతన భవనానికి చైర్మన్ శంకుస్థాపన



**పజాపక్షం/నాగారం:** కాలనీల అభివృద్ధికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీలో నూతన భవన నిర్మాణానికి చైర్మన్ ముఖ్య అతిథిగా విచ్చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ దేవస్థాన కమిటీ చైర్మన్ అన్నంరాజు శ్రీనివాస్, కాలనీ ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి, రెడ్యానాయక్, శ్రీనివాస్‌రెడ్డి, పుండరీకం, సాయిలు, బద్రునాయక్, నరేందర్‌రెడ్డి, వెంకట్, మల్లారెడ్డి,సత్యనారాయణ కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ సిఎం కెసిఆర్‌ను కలిసిన వంగ వెంకట్‌రెడ్డి



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** తెలంగాణ రాష్ట్ర మాజి సిఎం కేసిఆర్‌ను శామీర్‌పేట మండలానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు వంగ వెంకట్‌రెడ్డి సోమవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే అలియాబాద్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నందుగౌడ్ మాజి సిఎంను కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. మల్కాజ్‌గిరి ఎంఎల్ఎ మర్రి రాజశేఖర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శామీర్‌పేట మండలానికి చెందిన పలువురు నాయకులు మర్రి రాజశేఖర్‌రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పూలబొకేతో ఘనంగా సన్మానించారు.

# పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అనుమతిలేని షెడ్లు

### అధికారపార్టీ నాయకుల అడుగులకు మడుగులొత్తుతున్న మున్సిపల్ అధికారులు



**ప్రజాపక్షం/దుండిగల్ :** ప్రభుత్వాలు మారినా అధికారుల తీరు మారడం లేదు అధికారపార్టీ నాయకులు ఎవరైనా వారికి అండగా నిలవడమే విధులు అన్నట్లుగా దుండిగల్ మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తుండడంతో అక్రమనిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. బాధ్యతలు విస్మరించి అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తున్న అధికారాలు ఉద్యోగాలు కాపాడుకోవడానికి లేక దీపం ఉన్నపుడే ఇల్లు చక్కదిద్దికోవడానికా అన్నట్లుగా వ్యవహరిస్తుండడంతో అక్రమనిర్మాణాలు అడ్డు అదుపులేకుండా సాగుతున్నాయి. గండిమైసమ్మ ఫంక్షన్ హాల్ ఎదురుగా అధికార పార్టీ బడా నేత సిఫారసులకు తలొగ్గుతున్న మున్సిపల్ అధికారాలు అక్రనిర్మాణాల జోలికి వెళ్లడంలేదు. మల్లంపేటలో జరుగుతున్న భారీ షెడ్డు నిర్మాణానికి స్థానిక కౌన్సిలర్ అడ్డు తగులుతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. సదరు నిర్మాణదారుడు అనుమతి లేని భారీ షెడ్డు నిర్మిస్తున్న అధికారులు నోటీస్ లతో సరిపెడుతూ చర్యలకు వెనకడుగు వేస్తున్నారు. బౌరంపేట లో అధికార. పార్టీ నాయకుని అండదండలతో భారీ షెడ్డు నిర్మిస్తూ మున్సిపల్ ఆదాయానికి గండికొడుతున్నా మున్సిపల్ అధికారులు కన్నెత్తి చూడడం లేదంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. బౌరంపేట గ్రామం శంభిపూర్ వెళ్లే దారిలో అనుమతిలేని భారీ షెడ్డు నిర్మిస్తున్న అధికారులు కన్నెత్తి చూడడం లేదు అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు అడ్డుపడుతున్నట్లు సమాచారం, గండిమైసమ్మ ఫంక్షన్ హాల్ ఎదురుగా అనుమతులు లేకుండా షెట్టర్లు నిర్మిస్తున్నారు అధికార పార్టీ ఓ బడా నాయకుని సిఫారసు తో మున్సిపల్ అధికారులు అక్రమనిర్మాణాల జోలికి వెళ్లడం లేదంటూ విమర్శలు వినిపిస్తున్నాయి టెక్ మహీంద్రా ఎదురుగా ఎటువంటి అనుమతులు లేకుండా రెండు అంతస్తులలో భారీ షెడ్డు నిర్మిస్తున్న అధికారులు కన్నెత్తి చూడడం లేదు. మున్సిపల్ అధికారుల తీరుతో మున్సిపల్ ఆదాయానికి భారీగా గండి పడుతుంది పూర్తి స్థాయి టౌన్ ప్లానింగ్ అధికారి ఉన్నా అక్రమనిర్మాణాలు ఆగడంలేదు. మున్సిపాలిటీ ఏర్పడినప్పటి నుండి పూర్తి స్థాయి అధికారి లేకపోడంతో చైన్ మెన్ లు చెప్పిందే వేదం అన్నట్లుగా అక్రమనిర్మాణాలు సాగాయి. పూర్తి స్థాయి టౌన్ ప్లానింగ్ అధికారి ఉన్నా అక్రమనిర్మాణాలు ఆగడంలేదంటూ మున్సిపల్ అధికారుల తీరుపై స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కాసులకు కక్కుర్తి పడుతున్న మున్సిపల్ అధికారులు చైన్ మెన్ లకు పెద్దపీట వేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమనిర్మాణంపై సీడీఎంఏ అధికారులకు ఫిర్యాదులు అందడంతో అక్రమనిర్మాణాలను గురించి చర్యలు తీసుకోవాలని సీడీఎంఏ అధికారులు మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. నెల రోజుల గడచిన మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణాల పై కన్నెత్తి చూడమలేదు. స్థానిక అధికార పార్టీ నాయకుని సిఫార్సు తోనే అక్రమనిర్మాణాల జోలికి వెళ్లడం లేదంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లా అధికారులు చొరవ చూపాలంటూ స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఎఆర్ కిషన్‌కు ఎస్‌పి కోటిరెడ్డి పరామర్శ

**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ శిక్షణ కేంద్రంలో విధులు నిర్వహిస్తూ గత రాత్రి భోజనానికి వచ్చి తిరిగి విధులకు వేళ్లే క్రమం ద్వి చక్ర వాహనంపై నుండి క్రింద పడి వికారాబాద్ పట్టణంలోని ఓ ప్రవేట్ అసుపత్రిలో చికిత్స పొందుతున్న కిషన్‌ను జిల్లా ఎస్ కోటిరెడ్డి పరామర్శించి కుటుంబ సభ్యులతో మాట్లాడి పోలీస్ డిపార్టమెంటు తరపున ఎల్లప్పుడు తోడుంటాం అని భరోసా కల్పించరు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్‌పి వీరేశం ,ఆర్ఐ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## డిబిఎస్ యు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమావేశం



**ప్రజాపక్షం/కొడంగల్:**కొడంగల్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో దళిత బహుజన శ్రమిక యూనియ్ సమావేశం ఏర్పాటే చేశారు. ఈ సమవేశానికి రాష్ట అధ్యక్షులు సి .అనంద్ ,రాష్ట ప్రధాన కార్యదర్శి గందుప నరసింహ హజరై మాట్లాడుతూ రైతుల భూ సమస్యల ,భావన నిర్మాణ కార్మికుల సమస్యలు ఎమైనా గ్రామాలలో ఉంటే యూనియ్ దృష్టికి తీసుకోని రావాలని అందరు కలిసి యూనియన్ తరపున ముందుకు వెళ్తే ఎలాంటి సమస్యలు అయినా పరిష్కారం జరుగుతాయన్నారు. ఎస్సీ ఎస్టి అట్రాసిటి కేసుల గురించి ముఖ్యంగా చట్టం ,మానవ హక్కుల గురించి అవగాహన ఉండలని అన్నారు. రైతుల భూములు ఫార్మా కంపీనీలకు ,మెడికల్ కాళశాలకు రైతుల అంగీకరం ఉంటే ప్రభుత్వం తీసుకోవాలి ,అక్రమంగా తీసుకుంటే డిబిఎస్‌యు యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని యూనియన్ తరపున హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్వి లింగం సాయిలు . నర్సింలు , రామేష్ , చిన్నయ్య, వీరేష్ , శేఖర్ ,వేంకటేష్ , వెంకటయ్య, ఎంకటమ్మ ,ఆశాప్ప తదితరులు పాల్గోన్నారు.

## మానసిక వికలాంగ పిల్లలకు న్యూట్రిషన్ కిట్‌లు అందజేత



**ప్రజాపక్షం / కొడంగల్ :**మానసిక వికలాంగ పిల్లలకు న్యూట్రిషన్ కిట్‌లు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు ఫౌండేషన్ సభ్యులు. సోమవారం మండల పరిధిలోని అంగడిరాయిచూర్ గ్రామానికి నవ్యశ్రీ, శశంక్‌లకు పుట్టినప్పటి నుంచి మానసిక వికలాంగులతో పాటు చర్మవ్యాధులు సంక్రమించడంతో వారి తల్లీదండ్రులు లక్షల రూపాయలు ఖర్చు చేస్తు వారి కొసం ఎకర భూమిని కూడా అమ్ముకోవడం జరిగిందన్నారు. పేద కుటుంబం కావడంతో పిల్లలకు అదుకునే ప్రయత్నంలో బాగంగా అమ్మ నాన్న ఫౌండేషన్ సమక్షంలో ప్రతి నెల న్యూట్రిషన్ కిట్‌లను అందించడం జరుగుతుందన్నారు. అందులో బాగంగానే గ్రామ పెద్దల సమక్షంలో పిల్లలకు కిట్‌లను అందజేయడం జరిగినట్లు పేర్కొన్నారు. అమ్మనాన్న పౌండేషన్ ఆద్వర్యంలో అనాధ పిల్లలకు చేయుత నివ్వడంతో ఎంతో సంతృప్తినిస్తుందని ఫౌండేషన్ నిర్వహకులు ప్రవీణ్‌కుమార్ తెలిపారు. వీరితో పాటు ఫౌండేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులున్నారు.

## దౌల్తాబాద్ మండల ఎస్సైగా రవిగౌడ్



**ప్రజాపక్షం/దౌల్తాబాద్:** దౌల్తాబాద్ మం డల పోలీసుస్టేషన్ ఎస్సైగా రవి గౌడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అయన గగంలో కొడంగల్ మండల ఎస్‌ఐగా పనిచేసి,దోమ మండలానికి బదిలీ అయ్యారు. ప్రస్తుతం దోమ మండలం నుంచి దౌల్తాబాద్ మండలానికి బదిలీగా రావడం జరిగింది. ఇక్కడ విదులు నిర్వహించిన శ్రీశై లం యాదవ్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో రవిగౌడ్ బాధ్యతలు చేపట్టినారు. ఈ సందర్భంగా అయాన మాట్లాడుతూ దౌల్తాబాద్ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ ,అసాంఘిక కార్యక్రమంలో జుదం ,అక్రమ మధ్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. సిబ్బంది నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీశైలం యదవ్ వికారాబాద్ జిల్లా ఎస్పి ఆఫీస్ కు అటాచ్ కావడం జరిగింది అన్నారు.

## ఆర్థిక సాయాన్ని తిరిగి ఇచ్చేసిన సాయి కుటుంబీకులు

**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** ఉదార స్వభావంతో తమ కుటుంబానికి అందించిన ఆర్థిక సహాయాన్ని అవసరంలో ఉన్న తెలంగాణా పోరాట ఉద్యమకారులకు వినియోగించాలని ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన ఉద్యమ కారుడు సాయి ముదిరాజ్ కుటుంబీకులు కోరారు. మల్కాజిగిరి నియోజక వర్గానికి చెందిన సహచర ఉద్యమకారులు శేఖర్‌గౌడ్, గుండా నిరంజన్, కృష్ణమూర్తి గౌడ్, సాయియాదవ్‌లు కల్సి నాలుగు రోజుల క్రితం అందించిన రూ. 22 వేలు తీసుకొని తిరిగి ఉద్యమకారులకే వినియోగించాలని కోరుతూ తిరిగి ఇచ్చేసారు.

## 20,21 తేదీల్లో గౌతమ్‌నగర్‌లో ఆయుష్మాన్ భారత్ నమోదు కేంద్రం

**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఆయుష్మాన్ భారత్ పథకానికి సంబంధించి నమోదు కేంద్రాన్ని గౌతమ్‌నగర్ సామాజిక భవనంలో నిర్వహిస్తున్నారు. ఈ నెల 20,21 తేదీల్లో ప్రతి రోజు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ నమోదు కార్యక్రమం కొనసాగుతుందని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని గౌతంనగర్ కాలనీ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు కిరణ్ పట్నాయక్, కందిబండ నర్సింహారావులు తెలిపారు.

## ‘మల్కాజిగిరి’లో ఎంపి ఈటల విస్తృత పర్యటన



**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** మల్కాజిగిరి ఎంపిగా ఎన్నికైన బిజెపికి చెందిన ఈటెల రాజేందర్ సోమవారం మల్కాజిగిరి శాసనసభా సెగ్మెంట్‌లోని పలు డివిజన్లలలో విస్తృతంగా పర్యటించారు. ఎంపి హోదాలో ఆయన తొలిసారిగా రావటంతో కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతించారు. ముందుగా ఆయన సైనిక్‌పురిలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయాన్నికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి తనపై, తమ ప్రాంత ప్రజలపై స్వామి వారి కరుణాకటాక్షాలు ఎల్లప్పుడు ఉండాలని ఆంకాక్షించారు. తెల్లవారు జామున సఫిల్‌గూడ మినీ ట్యాంక్‌బండ్ చేరుకొని అక్కడి మార్నింగ్ వాకర్స్‌ను కల్సుకోవటంతో ప్రారంభమైన ఆయన పర్యటన ఇటీవలి పార్లమెంటు ఎన్నికల్లో మల్కాజిగిరి, వినాయకనగర్, మౌలాలి డివిజన్‌లకు చెందిన ఆయా కార్పొరేటర్లతో కల్సి పలు ప్రాంతాలకు వెళ్లి స్థానిక కాలనీలు, అపార్ట్‌మెంటు సంఘాలు, కులపెద్దలతో మమేకమవుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. కార్పొరేటర్లు తమ తమ డివిజన్ల పరిధిలో అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపిగా తన విజయం వెనుక నీడలా ఉండి ఓటు ఆయుధంతో పార్లమెంటుకు పంపించారని, ఇటీవలి ఎన్నికల్లో తనతో పాటు కేంద్రంలో మూడో సారి అధికారం చేపట్టిన నరేంద్రమోడి ప్రభుత్వానికి మరో సారి మద్దతు పలికారన్నారు. తాను ఎంపిగా అన్ని వేళలా నియోజకవర్గంలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్ల ప్రాంత వాసులకు అందుబాటులో ఉంటూ ప్రజల పక్షాన వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం చేయటంతో పాటు నియోజక వర్గాన్ని గతానికి భిన్నంగా ఆదర్శంగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తూ ప్రగతిని చూపిస్తానన్నారు. వినాయక్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో మున్నూరు కాపు కళ్యాణ మండపంలో పలు కాలనీ సంఘాల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపి ఈటెల పాల్గొన్నారు. ఈటెలను శాలువాతో సత్కరించిన కార్పొరేటర్ రాజ్యలక్ష్మి తన డివిజన్‌లో రైల్వే వంతెనలు, కలుషిత చెరువులు, నాళాల అభివృద్ధి సమస్యలను ఆయన దృష్టికి తీసుకొని వచ్చారు. మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీతా శేఖర్ యాదవ్‌తో కల్సి డివిజన్‌లోని సంతోష్‌నగర్‌లో పార్కు అభివృద్ధి పనులతో పాటు పార్కులో నూతనంగా వేసిన బోర్‌వెల్ మోటారును ఎంపి ఈటల ప్రారంభించారు. స్థానిక తెలుగుదేశం పార్టీకి చెందిన నేతలు, కార్యకర్తలు, కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులు ఈటెలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపి ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ప్రజల నుండే కాకుండా ప్రజా ప్రతినిధులైన కార్పొరేటర్ల ద్వారా వచ్చిన ప్రజాసమస్యలను పరిష్కరించటం తన బాధ్యత అని భావించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి సహకరిస్తానన్నారు. జిహెచ్‌ఎంసి ఇంజనీరింగ్ అధికారులు మహేష్, దీపక్, వాటర్ వర్క్స్ అధికారులు భాస్కర్, నవీన్, టిఎస్‌సిపిడిఎల్ అధికారులు యాదగిరి, ఎంతోమాలజీ సిబ్బంది రాంబాబు, దుర్గాప్రసాద్, శానిటైజేషన్ సిబ్బంది వెంట ఉన్నారు. వీరితో పాటు బిజెపి నాయకులు గున్నాల చంద్రశేఖర్‌యాదవ్, శంకర్, లింగారావు, నరసింహాచారి, ఒగ్గ మురళి, రాంబాబు, రాజ్యలక్ష్మి , ఎన్ వెంకటేష్, మహేష్, పాల్గొన్నారు.

## నీట్ అవకవతవకలపై నేడు స్టూడెంట్ మార్చ్:ఎఐవైఎఫ్



**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** అవకవతవకలతో నిర్వహించిన నీట్ పోటీ పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్యప్రసాద్ డిమాండ్ చేసారు. మంగళవారం హైదరాబాద్ నగరంలోని హిమాయత్‌నగర్ నుండి లిబర్టీ అంబేడ్కర్ కూడలి వరకు పలు యువజన, విద్యార్థుల సంఘాల ఆధ్వర్యంలో జరుగున్న స్టూడెంట్ మార్చ్‌కు సంబంధించిన గోడపత్రికను సోమవారం ఈసిఐఎల్‌లోని నీలం రాజశేఖరరెడ్డి భవన్‌లో ఏఐవైఎఫ్‌కు చెందిన గిరిబాబు, శేఖర్, మధులతో కల్సి ఆయన విడుదల చేసారు.. ఈ సందర్భంగా సత్యప్రసాద్ మాట్లాడుతూ స్టూడెంట్ మార్చ్‌కు మేడ్చల్ జిల్లా నుండి భారీ సంఖ్యలో యువకులు, విద్యార్థులు పాల్గొనాలని కోరారు. నీట్ పరీక్ష లీకేజి వ్యవహారంపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని, దీనికంతా దే శ ప్రధాని నరేంద్రమోడీ బాధ్యత వహిస్తూ విద్యార్థి లోకానికి క్షమాపణ చెప్పాలని, ఎన్‌టిఎను రద్దు చేయాలని, నీట్ పరీక్ష నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని డిమాండ్ చేసారు.

## బైండ్ల సంఘం మేడ్చల్‌జిల్లా అధ్యక్షుడిగా రాంచందర్



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షుడుగా బైండ్ల రాంచందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏవూరి రాంచందర్ తెలిపారు. సోమవారం శామీర్‌పేట మండలం అలియాబాద్‌లోని సంగీత్ ఫంక్షన్ హాల్‌లో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా బైండ్ల కుల సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బైండ్ల సంఘం ఉపాధ్యక్షుడుగా బైండ్ల శంకర్, ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్, సహాయ కార్యదర్శిగా ప్రశాంత్, కోశాధికారిగా నర్సింలును రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకుని నియామక పత్రాలను అందజేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు ఏవూరి రాంచందర్ మాట్లాడుతూ ఎస్సిల్లో మాల, మాదిగ ఉప కులాలతో పాటు బైండ్ల కులాన్ని మూడవ కులంగా ప్రత్యేకంగా గుర్తించాలని అన్నారు. షెడ్యూల్డ్ (ఎస్సి) కులాలను మాల, మాదిగ ఉపకులాలుగా ఏవిదంగా పిలువబడుతున్నాయో అదే విధంగా ఉపకులంగా బైండ్లను గుర్తించాలని కోరారు. ఎస్సి కులాల్లో ప్రస్తుత రిజర్వేషన్ 15 నుంచి 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాములు, ప్రధాన కార్యదర్శి యాదగిరి, కోశాదికారి రామకృష్ణ, సలహాదారులు బైండ్ల కుమార్, సంజీవరావు, నర్సింహా, శ్రీను, సునిల్, రమేష్, బాల్‌నర్సింహా, వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గ్రంథాలయ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ఆహ్వానం



**ప్రజాపక్షం/ జగద్గిరి గుట్ట:** అంబేద్కర్ గ్రంథాలయం ప్రారంభోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే కే పీ వివేకానందని ఆహ్వానించిన డిహెచ్‌పిఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కె. యేసు రత్నం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని షిరిడి హిల్స్ లో నెలకొల్పిన అంబేద్కర్ గ్రంథాలయాన్ని జులై మొదటి వా రంలో ప్రారంభించడానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద ని.ముఖ్య అతిథులుగా హాజరవ్వాలని ఆయన నివాసంలో మర్యాదపూర్వాగా కలిసిన డిహెచ్‌పిఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కె.ఏసురత్నం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చర్లపల్లి రాములు ఆనంద్ కలిశారు. ఎమ్మెల్యే కె.పి. వివేకానంద సానుకూలంగా స్పందించి తప్పకుండా పాల్గొంటానని హామీ ఇచ్చారు. ఎస్ఎస్ఎల్ జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షుడు సిహెచ్ దాసు, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చర్లపల్లి రాములు, ఆనంద్, ఎమ్మెల్యే కేపీ వివేకానందను కలిశారు.ఎమ్మెల్యే వివేకానంద మా ట్లాడుతూ, నన్ను ఆహ్వానించినందుకు దళిత సంఘాలకు ధన్యవాదాలు తెలిపారు.

## ప్లాట్ స్థలం కబ్జా చేసిన వారిపై కేసు నమోదు

**ప్రజాపక్షం/పోచారం :** ప్లాట్ స్థలాన్ని కబ్జా చేసి ఇంటి నిర్మాణం చేపట్టిన ఓ వ్యక్తిపై పోచారం ఐటి కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ రాజు వర్మ తెలిపిన వివరాల ప్రకారం పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ సత్యసాయి నగర్‌లోని సర్వేనెంబర్ 44 ప్లాట్ నెంబర్ 241ని బోడుప్పల్ కార్పోరేషన్ దేవేందర్ నగర్ కాలనీకి చెందిన బండ శ్యామల అనే మహిళ 2013లో 100 గజాలు కొనుగోలు చేసి చుట్టు హద్దురాలను ఏర్పాటు చేసుకున్నారు. శ్యామలకు చెందిన 100గజాల ప్లాటులో ప్రక్క ప్లాటు యజమాని సురేష్ అనే వ్యక్తి 60గజాల స్థలాన్ని కబ్జా చేసి ఇంటి నిర్మాణం చేపట్టాడు, అదేమిటి అని అడిగితే దిక్కున్న చోటు చెప్పుకో అంటూ బెదిరింపులకు పాల్పడి నాపై దుర్భాషలాడినట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు.పోలీసులు కేసునమోదుచేసిదర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# ఐకమత్యానికి ప్రతీక బక్రీద్



**ప్రజాపక్షం/తాండూరు:** తాండూరులో బక్రీద్ పండగను ముస్లీం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. బక్రీద్ పండగను పురష్కరించుకుని సోమవారం ముస్లీం సోదరురులు ఈద్గాలు, మసీదులలో ప్రత్యేక ప్రార్థన చేసిన అనంతరం పరస్పరం ఈద్ ముబారక్ అంటూ ఆలింగం చేసుకున్నారు. తాండూరు పట్టణ శివారు చేనిగేష్‌పూర్ రోడ్డు మార్గం, ఖాంజాపూర్ గేటు సమీపంలో ఉన్న ఈద్గాలకు ముస్లీం సోదరులు భారిగా తరలివచ్చి సామూహిక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా తాండూరు మున్సిపల్ ఆద్వర్యాన చేనిగేష్‌పూర్ రోడ్డు మార్గంలోని ఈద్గ వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈద్గ వద్ద జరిగిన బక్రీద్ వేడుకలకు స్థానిక ఎంఎల్ఎ బుయ్యని మనోహర్‌రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎంఎల్‌సి పట్నం మహేందర్‌రెడ్డి, బీసి కమీషన్ మెంబర్ శుభప్రద్ పటేల్‌తో పాటు పలువురు నాయకులు హాజరై ముస్లీం సోదరులకు ఈద్ ముబారక్ అంటు పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎంఎల్ఎ మనోహర్‌రెడి, ఎంఎల్‌సి పట్నం మహేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ బక్రీద్ త్యాగానికి ప్రతీక కోనియాడారు. అందరు సామూహికంగా కలసి మెలసి పండగను జరుపుకోవడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కరణం పురుషోత్తమ్‌రావు, డిసిసిబి మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, డాక్టర్ సంపత్‌కుమార్, కౌన్సిలర్ ప్రభాకర్‌గౌడ్, రాము, ప్రవీణ్‌గౌడ్,పట్లోళ్ళ బాల్‌రెడ్డి, మసూద్, బంటు మల్లప్ప, రవిందర్, ఈద్గా కమిటి చైర్మన్ యూసుఫ్,, పలు పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖులు, ముస్లీం సోదరులు తదితరులు పాల్గొన్నారు. బక్రీద్ పండగ సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తాండూరు డిఎస్పీ బాలకృష్ణారెడ్డి ఆద్వర్యాన పోలీసులు భారి బందో బస్తును నిర్వహించారు.

**చర్లపల్లిలో...**

త్యాగం, సహనం, ఐక్య మత్యానికి ప్రతికగా బక్రీద్ నిలుస్తోందని ఉప్పల్ ఎంఎల్ఎ బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం బక్రీద్ పండగను పురస్కరించుకుని కాప్రా మసీదులో ఎంఎల్ఎ లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు నిత్యం,న్యాయం, ధర్మం, త్యాగం, సహనం,పరోపకారం, బాధ్యతాభావం అలవర్చుకోవాలని ఆయన కోరారు. ప్రజలందరికీ అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాలని ఆయన ఆకాంక్షించారు. బక్రీద్ పండుగను పురస్కరించుకుని ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బిఆర్ఎస్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ బద్రుద్దీన్, నాయకులు బైరి నవీన్‌గౌడ్, రహీం, ముస్లీం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

**నాగారంలో..**



నాగారం మున్సిపాలిటీ పరిధిలోని నాగారం జామా మసీదులో బక్రీదును పురస్కరించుకుని ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లీం నాయకులు మాట్లాడుతూ త్యాగం,భక్తి విశ్వాసాలకు ప్రతికైన బక్రీద్ పర్వదినాన ప్రవక్త బోధనలను ప్రతి ఒక్కరూ అనుసరించి ఐక్యత,సోదర భావాలను అలవర్చుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లీం సోదరులు పాషా బాయ్,జలీల్,అంజాద్,మహమూద్, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.


**కొడంగల్ లో..**



త్యాగానికి ప్రతీకగా ఈద్‌ఉల్‌జుహా(బక్రీద్)ను ముస్లీం సోదరులు నిర్వహిస్తారు. బక్రీద్ పండుగ పురస్కరించుకుని కొడంగల్ నియోజకవర్గంలో బోంరాస్‌పేట, దౌల్తాబాద్, కొడంగల్ మండల కేంద్రాలతో పాటు పలు గ్రామాలలో ముస్లీం సోదరులు ఆయా ఈద్గాలు, మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత గురువులు ముస్లీంలకు బక్రీద్ సందేశాన్ని వివరించారు. కొడంగల్ పట్టణంలోని జామే మసీద్ నుంచి ముస్లీం సోదరులు భారీ ర్యాలీగా ఈద్గాకు చేరుకుని అక్కడ సాముహిక ప్రార్థనలు చేశారు. పండుగ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్టీసి సేవలు సద్వినియోగం చేసుకోవాలి

### కొత్తూర్‌కు బస్సు సర్వీసును ప్రారంభించిన ఎంఎల్ఎ



**ప్రజాపక్షం/తాండూరు:** రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత బస్సు సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తాండూరు ఎంఎల్ఎ బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. సోమవారం తాండూరు ఆర్టీసి డిపోలలో కొత్తూర్ వయా దేవనూర్ బస్సు సర్వీసును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ బస్సు ప్రయాణమే క్షేమమని, ఆర్టీసి ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చుట్టు పక్కల గ్రామాల ప్రజలు బస్సు సర్వీసును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో తాండూరు డిపో మేనేజర్ సమంత, మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న పరిమళ్, డిసిసిబి మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, డైరక్టర్ రవిగౌడ్, కౌన్సిలర్‌లు రాము, వెంకట్రాంగౌడ్,ప్రభాకర్‌గౌడ్, నాయకులు పట్లోళ్ళ బాల్‌రెడ్డి, ఎ బ్లాక్ అధ్యక్షులు లొంక నర్సిములు తదితరులు పాల్గోన్నారు.

# క్రీడ

## సూపర్-8కు చేరుకున్న జట్లు ఇవే



ప్రస్తుత టీ20 ప్రపంచ కప్ లో సూపర్8 చేరుకున్న జట్లు ఏవో తెలిసిపోయాయి. ఈసారి పొట్టి వరల్ కప్‌లో మొత్తంగా 20 జట్లు పాల్గొంటే లీగ్ దశలోనే 12 ఇంటిదారి పట్టాయి. మరో 8 జట్లు తదుపరి రౌండ్ సూపర్ 8కు అర్హత సాధించాయి. ఇవి కూడా రెండు గ్రూప్‌గా విడిపోయి తలపడనున్నాయి. సూపర్8కు చేరిన జట్లు ఇవే ప్రతీ గ్రూపులో టాప్2లో నిలిచిన జట్లు సూపర్8లో చోటు దక్కించుకున్నాయి. గ్రూపు 'ఎ' నుంచి భారత్, యుఎస్ఎ, గ్రూప్ బి నుంచి ఆస్ట్రేలియా, ఇంగ్లండ గ్రూప్ సి నుంచి వెస్టిండీస్, అఫ్గానిస్థాన్, గ్రూప్ డి నుంచి దక్షిణాఫ్రికా, బంగ్లాదేశ్ సూపర్8కు అర్హత సాధించాయి. ఒక్కో గ్రూపులో నాలుగు జట్లు టీ20 ప్రపంచ కప్‌లో లీగ్ దశలో ఎ1, బి2, సి1, డి2గా ఉన్న టీమ్ లు సూపర్8లో గ్రూప్ 1గా ఉంటాయి. అంటే భారత్, ఆస్ట్రేలియా, అఫ్గానిస్థాన్, బంగ్లాదేశ్ గ్రూప్1 లో ఉంటాయి. ఇక గ్రూప్ 2లో ఎ2, బి1, సి2, డి1 అయిన యూఎస్ఏ, ఇంగ్లాండ దక్షిణాఫ్రికా, వెస్టిండీస్, యుఎస్ఎ తలపడనున్నాయి. ఇందులో ఒక్కో జట్టు ప్రత్యర్థితో ఒక్కో మ్యాచ్ ఆడాల్సి ఉంటుంది. ఆయా గ్రూపుల్లో మొదటి, రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీస్ బాట పడతాయి.

**ప్రత్యర్థులతో భారత్ ఆడే మ్యాచ్ లు ఇవే**

బార్బడోస్ వేదికగా జూన్ 20న అఫ్గానిస్థాన్ తో భారత్ తలపడనుంది.

అంటిగ్వా వేదికగా జూన్ 22న బంగ్లాదేశ్ తో టీమ్ ఇండియా పోరాడనుంది.

జూన్ 24న ఆస్ట్రేలియాతో సెయింట్ లూసియా వేదికగా భారత్ తలపడనుంది.

ఇతర జట్లు ఆడే సెమీస్ మ్యాచులు

జూన్ 19: యుఎస్ఎ – దక్షిణాఫ్రికా
జూన్ 19: ఇంగ్లాండ్ – వెస్టిండీస్
జూన్ 20: ఆస్ట్రేలియా – బంగ్లాదేశ్
జూన్ 21: ఇంగ్లాండ్ – దక్షిణాఫ్రికా
జూన్ 21: యుఎస్ఎ – వెస్టిండీస్
జూన్ 22: అఫ్గానిస్థాన్ –ఆస్ట్రేలియా
జూన్ 23: యుఎస్ఎ – ఇంగ్లాండ్
జూన్ 23: వెస్టిండీస్ – దక్షిణాఫ్రికా
జూన్ 24: అఫ్గానిస్థాన్ – బంగ్లాదేశ్

## రిలాక్స్ మోడ్‌లో టీమ్ ఇండియా



**న్యూఢిల్లీ :** 2024 టీ20 వరల్డ్‌కప్ టోర్నీలో బిజీగా ఉన్న టీమ్ఇండియా ప్లేయర్లు సరదాగా వాలీబాల్ గేమ్ ఆడారు. సూపర్ 8 మ్యాచ్‌ల కోసం ఇప్పటికే వెస్టిండీస్ చేరుకున్న టీమ్ఇండియా ప్లేయర్లు, సోమవారం బర్బ డోస్ బీచ్‌లో వాలీబాల్ ఆడుతూ కాస్త చిల్ అయ్యారు. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, రింకూ సింగ్, హార్దిక్ పాండ్య ఫ్యాన్స్‌ను ఆకర్షించారు. హుషారుగా ఆడుతూ గేమ్‌ను బాగా ఎంజాయ్ చేశారు.. ప్లేయర్లంతా రెండు జట్లుగా విడిపోయి సరదాగా మ్యాచ్ ఆడారు. వీరితోపాటు టీమ్ ఇండియా ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్ కూడా వాలీబాల్ గేమ్‌లో పాల్గొన్నాడు. ఇక ప్లేయర్లలో కొంతమంది చొక్కా లేకుండా ఆడుతూ కనిపించారు. ఈ క్రమంలో విరాట్ చాలా ఫిట్‌గా కనిపించడం నెటిజన్లను ఆకట్టుకుంటుంది. యంగ్ బ్యాటర్లు రింకూ సింగ్, యశస్వీ జైశ్వాల్ జట్టులో అద్భుతంగా ఆడతారని పేసర్ ఖలీల్ అహ్మద్ చెప్పాడు. ఈ వీడియోను బీసీసీఐ అఫీషియల్ ట్విట్టర్ అకౌంట్‌లో షేర్ చేసింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. గ్రూప్ స్టేజ్‌లో ఆడిన 3 విజయాలతో ఇప్పటికే సూపర్ 8కి దూసుకెళ్లిన భారత్, కీలక మ్యాచ్‌లకు సన్నద్ధమవుతోంది. గ్రూప్ 'ఎ' నుంచి భారత్‌తోపాటు ఆతిథ్య దేశం అమెరికా కూడా సూపర్ 8కు అర్హత సాధించింది. ఇక సూపర్ 8లో టీమ్ఇండియా మూడు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఇందులో తొలి మ్యాచ్‌లో భారత్ జూన్ 20న అఫ్గానిస్థాన్‌తో తలపడనుంది. అయితే సూపర్ 8 మ్యాచ్‌లన్నింటికీ వర్షం అంతరాయం కలిగించే ప్రమాదం ఉన్నట్లు తెలుస్తోంది. జూన్ 20న జరిగే భారత్ అఫ్గానిస్థాన్ మ్యాచ్ మినహా మిలిగిన గేమ్‌లన్నింటికీ వర్షం ముప్పు పొంచి ఉందని విండీస్ వాతావరణ శాఖ పేర్కొంది. ఇప్పటికే లీగ్ స్టేజ్‌లో పలు మ్యాచ్‌లు వర్షం కారణంగానే రద్దయ్యాయి. ఇక సూపర్ 8లోనూ ఇలాంటి పరిస్థితి ఎదురైతే ఇరు జట్లకు చెరో పాయింట్ ఇస్తారు. కానీ, అది ఆయా జట్ల అవకాశాలపై తీవ్ర ప్రభావం చూపించే ఛాన్స్ ఉంది..

## ఫెర్గ్యూసన్ వరల్డ్‌రికార్డ్

### 4 ఓవర్లూ మెయిడెన్లే – 3 వికెట్లు కూడా

**న్యూఢిల్లీ :** న్యూజిలాండ్ స్టార్ పేసర్ లాకీ ఫెర్గ్యూసన్ ప్రపంచరికార్డు నెలకొల్పాడు. టీ20 వరల్డ్‌కప్‌లో పపువా న్యూ గినియాతో సోమవారం జరిగిన మ్యాచ్‌లో ఫెర్గ్యూసన్ తన 4 ఓవర్ల కోటా పూర్తి చేసి ఒక్క పరుగు కూడా ఇవ్వలేదు. ఓవర్లన్నింటిని మెయిడెన్లుగా మలిచి 3 వికెట్లు పడగొట్టి ఔరా అనిపించాడు. అంటే అతడి ఎకనమీ 'సున్నా' (0). ఈ క్రమంలో టీ20 ప్రపంచకప్‌లో 4 ఓవర్ల స్పెల్‌లో అతి తక్కువ ఎకనమీ (0)తో బౌలింగ్ చేసిన ప్లేయర్‌గా రికార్డు కొట్టాడు. అటు అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లోనూ



ఇదే అత్యుత్తమం. ఇప్పటివరకు కెనడా బౌలర్ సాద్ బిన్ (2/0) స్పెల్ తక్కువ ఎకనమీగా ఉంది.ఫెర్గ్యూసన్ (3/0) తాజా మ్యాచ్‌తో రికార్డు బద్దలుకొట్టాడు.

పొట్టికప్‌లో అత్యుత్తమ స్పెల్స్ (4 ఓవర్ల కోటా)

- ఫెర్గ్యూసన్ 3/0 2024
- టిమ్ సౌథీ 3/4 2024
- నసుబుగా 2/4 2024
- నోకియా 4/7 2024
- బౌల్ట్ 2/7 2024



తన చిత్రాలపై

## కీలక నిర్ణయం తీసుకున్న పవర్‌స్టార్

పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక కొత్త శక్తిగా అవతరించాడు. డిప్యూటీ సిఎంగా రాష్ట్ర ప్రజలకు తన సేవ అందించనున్నారు. అయితే పెండింగ్ లో ఉన్న సినిమాలపై కూడా ఒక కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఉస్తాద్ భగత్ సింగ్, ఓజి, హరిహర వీరమల్లు చిత్రాలు పవన్ కళ్యాణ్ చేయాల్సి ఉంది. పవన్ కళ్యాణ్ నటించాల్సిన పార్ట్ కొద్దిగానే ఉన్నప్పటికీ, షూటింగ్ వాయిదా పడుతూ వస్తున్నాయి. మూడు చిత్రాల కోసం పవన్ కళ్యాణ్ తన డేట్స్‌ను సర్దుబాటు చేసుకోనున్నారు. త్వరలో తన చిత్ర నిర్మాతలను కలిసి, తన కాల్షీట్ల గురించి చర్చించే అవకాశం ఉందని సమాచారం. తన మూడు చిత్రాల కోసం రెండు నెలల సమయం కేటాయించి, తదుపరి పూర్తి స్థాయి రాజకీయాల్లో ఉండనున్నారు. అభిమానులు ఒక పక్క పవన్ కళ్యాణ్ చిత్రాల కోసం ఎదురు చూస్తున్నారు. పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో సాధించిన విజయం పట్ల ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.


# రీల్

## 'సీకర్ల బ్లాస్ట్'కు రెడీ అవుతున్న థమన్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, యంగ్ డైరెక్టర్ సుజీత్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న 'ఓజి' మూవీపై ఎలాంటి అంచనాలు నెలకొన్నాయో అందరికీ తెలిసిందే. ఈ సినిమాలో పవన్ ఓ గ్యాంగ్ స్టార్ పాత్రలో నటిస్తుండటంతో ఈ సినిమాను ఎప్పుడెప్పుడు చూద్దామా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే శరవేగంగా జరుగుతుండటంతో ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందా అనే ఆసక్తి అందరిలో నెలకొంది. కాగా, ఈ సినిమాకు థమన్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఓ అప్డేట్‌ను మేకర్స్ రివీల్ చేశారు. ఈ సినిమాకు సంబంధించిన మ్యూజిక్ వర్క్‌లో థమన్ జాయిన్ అయ్యాడని.. త్వరలోనే ఓ సాలిడ్ బ్లాస్ట్ రానుందని మేకర్స్ తెలిపారు. కాగా, థమన్ ప్రస్తుతం ఓ సాంగ్ ను కంపోజ్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. త్వరలోనే ఈ సినిమా నుండి ఓ సాంగ్ ట్రీట్ రానుందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అభిమానులు కోరే విధంగా ఈ సాంగ్ ఉండనుందని తెలుస్తోంది. మరి థమన్ 'ఓజి' కోసం ఎలాంటి సాంగ్స్ కంపోజ్ చేస్తున్నాడో తెలియాలంటే మరికొన్ని రోజులు వెయిట్ చేయాల్సిందే. ఇక 'ఓజి' మూవీలో ప్రియాంక ఆరుల్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తోండగా, బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మి విలన్ పాత్రలో నటిస్తున్నాడు. ప్రకాష్ రాజ్, అర్జున్ దాస్, శ్రియా రెడ్డి ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాను డివివి దానయ్య ప్రొడ్యూస్ చేస్తున్నారు.

## కునాల్‌ను స్వాగతించిన 'విశ్వంభర' టీం



మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ మాగ్నమ్ ఓపస్ 'విశ్వంభర' మేకర్స్ ఒక్కో అనౌన్స్‌మెంట్‌తో ప్రేక్షకులను సర్ ప్రైజ్ చేస్తున్నారు. వశిష్ట దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ యువి క్రియేషన్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. విశ్వంభరతో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించడానికి దర్శకుడు వశిష్ట అన్నీ క్రాఫ్ట్స్‌లో చాలా కేర్ తీసుకుంటున్నారు. విశ్వంభర టీమ్ ఇప్పుడు కమాండింగ్ పర్సనాలిటీ కునాల్ కపూర్‌ను ఈ మ్యాజిస్టిక్ వరల్‌కి స్వాగతించింది. రంగ్ దే బసంతి, డాన్ 2, డియర్ జిందగీ మొదలైన అనేక బాలీవుడ్ ప్రాజెక్ట్లలో నటించిన కునాల్ కపూర్ విశ్వంభరలో పవర్‌ఫుల్ పాత్రకోసం ఎంపికయ్యారు. మెగాస్టార్ చిరంజీవితో స్క్రీన్ షేర్ చేసుకునేందుకు కునాల్‌కు ఇది గొప్ప అవకాశం. విశ్వంభరలో త్రిష కృష్ణన్, ఆషికా రంగనాథ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. విక్రమ్, వంశీ, ప్రమోద్ ఈ ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్ని నిర్మిస్తున్నారు. ఆస్కార్ అవార్డు విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందించగా, ప్రముఖ డీవోపీ చోటా కె నాయుడు సినిమాటోగ్రాఫర్‌గా పని చేస్తున్నారు.

## నేను రిజెక్ట్ చేయలేదు: సేతుపతి

కోలీవుడ్ స్టార్ యాక్టర్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ మూవీ మహారాజ. తన 50వ చిత్రంగా తెరకెక్కిన మహారాజ, బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లతో దూసుకు పోతుంది. ఈ చిత్రంకి వస్తున్న రెస్పాన్స్ పట్ల, సక్సెస్ ఈవెంట్ ను నిర్వహించడం జరిగింది. ఈ ఈవెంట్‌లో విజయ్ సేతుపతి పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. పుష్ప చిత్రంలో విజయ్ సేతుపతి నటించాల్సి ఉంది. కానీ, కొన్ని కారణాల అందులో నటించలేదు. అయితే ఇదే ప్రశ్నను ఒక విలేఖరి అడిగారు. తెలుగులో వరుసగా సినిమాలు చేస్తున్నారు. సైరా తర్వాత ఉప్పెన వరకూ గ్యాప్ తీసుకున్నారు. అందుకు విజయ్ సేతుపతి సమాధానం ఇస్తూ, సీరియస్‌గా ట్రై చేశాను, కానీ ఎవ్వరూ నాకు ఇవ్వలేదు అని అన్నారు. పుష్ప చిత్రం గురించి విలేఖరి మాట్లాడుతూ, అప్పట్లో ఒక టాక్ నడిచింది. పుష్పలో రోల్ రిజెక్ట్ చేశారని, నిజమేనా? అని అడగగా, నేను రోల్ రిజెక్ట్ చేయలేదు. అన్ని చోట్ల, అన్ని టైమ్‌లలో నిజాలు చెప్పొద్దు. కొన్ని అబద్ధాలు చెప్పడం మంచిది అని విజయ్ సేతుపతి వెల్లడించారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బన్నీ హీరోగా, సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న పుష్ప 2 ది రూల్ చిత్రం పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



## హిందీ కీలకప్రాంతానికి రాహుల్ అవసరం ఉంది

### వాయనాడ్‌కు రాజీనామాపై అన్నీ రాజా వ్యాఖ్య

**తిరువనంతపురం :** కేరళలోని వాయనాడ్ లోక్‌సభ స్థానానికి రాజీనామా చేయాలని రాహుల్‌గాంధీ తీసుకున్న నిర్ణయంపై సిపిఐ సీనియర్ నాయకురాలు అన్నీ రాజా హర్షం ప్రకటించారు. హిందీభాష మాట్లాడే కీలకప్రాంతంలో ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితుల్లో రాహుల్‌గాంధీ వంటి ప్రముఖ నాయకుడి అవసరం ఎంతో ఉందని, అందువల్ల ఆయన సరైన నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఆయన నిర్ణయంలో ఎలాంటి తప్పిదం లేదని ఆమె సోమవార ఒక టీవీ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. రాయ్‌బరేలీ, వాయనాడ్ రెండు ప్రాంతాల నుండి రాహుల్‌గాంధీ 18వ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి రెండుచోట్లా గెలిచారు. రాయ్‌బరేలీ నియోజకవర్గానికే ప్రాతినిధ్యం వహించాలనీ, వాయనాడ్‌కు రాజీనామా చేయాలని తీసుకున్న నిర్ణయం సరైనదేనని, ఆయనది తప్పుడు నిర్ణయం కాదని అన్నీ రాజా అన్నారు. ఐతే వాయనాడ్ నుండి ప్రియాంకాగాంధీ 'ఇండియా' కూటమి తరపున ఏకాభిప్రాయ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం ఉందా? అని ప్రశ్నించగా, ఇది 'ఇండియా' కూటమి, సంబంధిత పార్టీలలోని సభ్యులు తీసుకోవాల్సిన సమష్టి నిర్ణయమని, ఐతే కేరళలో ఎల్‌డిఎఫ్, యుడిఎఫ్‌లు రాష్ట్రంలో నెలకున్న రాజకీయ పరిస్థితులదృష్ట్యా ఎవరికివారే స్వతంత్రంగా పోటీ చేస్తాయని ఆమె అన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో మాత్రం రాహుల్‌గాంధీ అనివార్యంగా హిందీ కీలక ప్రాంతంలో ప్రముఖ పాత్ర నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ''ఇప్పుడు ఇక జరగబోయే వాయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికలలో ఒక మహిళను కాంగ్రెస్‌పార్టీ పోటీకి దించాలని నిర్ణయించుకోవడం ఎంతో సంతోషకరమైన పరిణామని అన్నీ రాజా అన్నారు. గత లోక్‌సభతో పోలిస్తే, ఈసారి లోక్‌సభలో మహిళా ప్రాతినిధ్యం తగ్గిపోయిందని అందువల్ల మరింతమంది మహిళలు లోక్‌సభలో ప్రవేశించాలని తాను కోరుకుంటున్నానని అన్నారు. రాయ్‌బరేలీ నియోజకవర్గానికే రాహుల్‌గాంధీ ప్రాతినిధ్యం వహిస్తారని, వాయనాడ్‌కు రాజీనామా చేస్తారనీ ఆ స్థానం నుండి ప్రియాంకాగాంధీ వాద్రా ఉప ఎన్నికల్లో పోటీ చేస్తారని కాంగ్రెస్‌పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఢిల్లీలో సోమవారంనాడు ఒక ప్రకటన చేశారు. ఐతే ఎన్నికల సమయంలో రాహుల్‌గాంధీ తనకు రెండు నియోజకవర్గాలూ సమానమేననీ, రెండు నియోజకవర్గాలో ప్రజలకూ సమాన్య ప్రాతినిధ్యం ఇచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాననీ చెప్పారు.

## సిఐడి ఎదుట హాజరైన యడ్యూరప్ప

**బెంగళూరు :** మైనర్ బాలికపై లైంగికదాడి కేసులో కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి బి.ఎస్. యడ్యూరప్ప సోమవారంనాడు సిఐడి అధికారుల ఎదుట హాజరయ్యారు. ఆయనపై పోక్సో కేసు నమోదు చేయడంతో సిఐడి (క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్) అధికారులు విచారణ జరిపారు. మార్చి 14న ఆయనపై కేసు నమోదు కాగా, కర్ణాటక హైకోర్టు మాత్రం ఆయనను అరెస్టు చేయనీయకుండా సంయమనం పాటించాలని గడచిన శుక్రవారంనాడు సిఐడికి ఆదేశించింది. 2012 లైంగిక దాడులకు వ్యతిరేకంగా బాలలకు రక్షణ చట్టం (పోక్సో), ఐపిసిలోని సెక్షన్ 354 (లైంగిక వేధింపులు) కింద యడ్యూరప్పపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి 2వ తేదీన డాలర్స్ కాలనీలోని ఆయన నివాసంలో 17ఏళ్ళ వయసుగల తన కుమార్తెపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని యడ్యూరప్పపై బాలిక తల్లి ఫిర్యాదు చేశారు. ఐతే యడ్యూరప్ప ఈ ఆరోపణలను తిరస్కరించారు. తనపై ఈ విధమైన తప్పుడు ఆరోపణలు చేసేవారికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. గతవారంలో బాధితురాలి సోదరుడు కోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేస్తూ, పోలీసు కేసు నమోదు చేసి మూడు నెలలు గడచినప్పటికీ ఇంతవరకూ ఈ కేసులో పురోగతి లేదని పేర్కొన్నారు. దాంతో ఈ కేలో చలనం వచ్చింది. యడ్యూరప్పను అరెస్టు చేయాలని పిటిషనర్ కోర్టుకు విజ్ఞప్తి చేశారు. మార్చినెలలో సదాశివ నగర్ పోలీసులు కేసు నమోదు చేశాక కర్ణాటక డిజిపపి ఆలోక్ మోహన్ ఈ కేసును సిఐడికి అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఐతే యడ్యూరప్పకు వ్యతిరేకంగా పోలీసులకు ఫిర్యాదు చేసిన 54 ఏళ్ళ వయసుగల బాలిక తల్లి బెంగళూరులోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో ఊపిరి తిత్తుల క్యాన్సర్ కారణంగా మరణించారు. ఏప్రిల్ నెలలో సిఐడి పోలీసులు యడ్యూరప్పను పిలిపించి ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేశారు.

స్వతంత్రదేశ చరిత్రలో తొలిసారి....

# స్పీకర్ పదవికి పోటీ తప్పదా?

### ప్రతిపక్షానికి 'డిప్యూటీ..' ఇవ్వకపోతే జరిగేదదే



**న్యూఢిల్లీ :** వచ్చేవారం 18వ లోక్‌సభ స్పీకర్ పదవికి గనుక ఎన్నికలు జరగాలని ప్రతిపక్షాలు ఒత్తిడి చేసినట్లయితే స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఈ విధంగా ఆ పదవికి పోటీ జరగడం ఇదే మొదటిసారి అవుతుంది. సాధారణంగా లోక్‌సభ స్పీకర్ పదవికి ఎన్నిక ఎప్పుడూ ఏకాభిప్రాయంతోనే జరుగుతుంది. ''లోక్‌సభలో ఉప సభాపతి (డిప్యూటీ స్పీకర్) పదవిని గనుక ప్రతిపక్షాలకు ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించకపోతే స్పీకర్ పదవికి అనివార్యంగా , బలవంతంగా పోటీకి పురిగొల్పినట్టే అవుతుంది'' అని కాంగ్రెస్‌పార్టీలో సీనియర్ నాయకుడు ఒకరు సోమవారంనాడు స్పష్టం చేశారు. స్వాతంత్ర్యానికి పూర్వం ఆనాడు సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ స్పీకర్ పదవికి 1925 ఆగస్టు 24న మొదటిసారి జరిగిన పోటీలో టి.రంగాచారియర్‌కు వ్యతిరేకంగా స్వరాజ్ పార్టీ అభ్యర్థి వల్లభాయ్ పటేల్ స్వల్ప మెజారిటీతో విజయం సాధించారు. ఆనాడు వల్లభాయ్ పటేల్ తొలి ఎన్నికల్లో మొదటి అనధికార సభ్యుడుగా స్పీకర్ పదవికి ఎన్నికయ్యారు. రెండు ఓట్ల తేడాతో ఆనాడు గెలిచారు. పటేల్‌కు 58 ఓట్లు రాగా, రంగాచారియర్‌కు 56 ఓట్లు వచ్చాయి. లోక్‌సభలో బిజెపి ఏకఛత్రాధిపత్యానికి తెరపడినందువల్ల మారిన సమీకరణాల పూర్వరంగంలో నరేంద్రమోదీ గతంకంటే భిన్నంగా విజ్ఞతతో వ్యవహరించకపోతే ఇప్పుడు 18వ లోక్‌సభలో కూడా అలాంటి ఘట్టాలే పునరావృతమయ్యే అవకాశాలు రావచ్చు. ఆ విధంగా మొట్టమొదటిసారిగా పోటీ జరిగేందుకు అధికార కూటమే అవకాశం కల్పించినట్లవుతుంది. ఈనెల 4న వచ్చిన లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో ''ఇండియా'' కూటమికి 233 స్థానాలు వచ్చాయి. మూడవసారి వరుసగా తిరిగి అధికారం నిలబెట్టుకున్న బిజెపి–ఎన్‌డిఎ కూటమికి 293 స్థానాలు వచ్చాయి. తెలుగుదేశంపార్టీకి 16 సీట్లు, జనతాదళ్ (యు) పార్టీకి 12 లోక్‌సభ స్థానాలు వచ్చాయి. 240 స్థానాలు గెలుచుకున్న బిజెపికి ఈ రెండు పార్టీలే అతిపెద్ద భాగస్వాములుగా, కీలకమైన పార్టీలుగా వ్యవహరిస్తున్నారు. లోక్‌సభ స్పీకర్ పదవి తమకే ఇవ్వాలంటూ పట్టుపట్టాలనీ, లేకపోతే స్పీకర్ పదవికి పోటీ తప్పదనీ బిజెపి కీలక భాగస్వామి తెలుగు దేశంపార్టీకి విజ్ఞప్తులమీద విజ్ఞప్తులతో ఒత్తిడి చేస్తున్నది. ''ఎన్నికల్లో గెలిపించి మద్దతు ఇచ్చిన ప్రజలకు బిజెపి ద్రోహం చేస్తుంది, ఈ విషయంలో మాకకు ఎన్నో అనుభవాలు ఉన్నాయి'' అని శివసేన (యుబిటి) నాయకుడు సంజయ్ రౌత్ ముంబయిలో ఆదివారంనాడు వ్యాఖ్యానించారు. బిజెపి అభ్యర్థిని లోక్‌సభ స్పీకర్ చేసేందుకు ఇప్పటికే జెడి(యు) తన మద్దతును ప్రకటించింది. అదే సమయంలో తెలుగుదేశంపార్టీ మాత్రం అత్యంత కీలకమైన ఆ పదవికి ఏకాభిప్రాయం సాధించేందుకు మొగ్గు చూపిస్తున్నట్లు తెలుస్తున్నది. 1925 –1946 మధ్యకాలంలో సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీలో స్పీకర్ పదవి కోసం ఆరు సందర్భాలలో పోటీ జరిగింది. 1927 జనవరి 20వ తేదీన రెండోసారి మాత్రం స్పీకర్ పదవికి వల్లభాయ్ పటేల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఐతే మహాత్మాగాంధీ శాసనోల్లంఘన ఉద్యమానికి పిలుపు ఇవ్వడంతో 1930 ఏప్రిల్ 28న పటేల్ తన స్పీకర్ పదవికి రాజీనామా చేశారు. దీంతో మళ్ళీ 1930 జులై 9వ తేదీన జరిగిన ఎన్నికల్లో నందలాల్‌పై సర్ మహ్మద్ యాకుబ్ స్పీకర్ పదవికి జరిగిన పోటీలో గెలిచారు. యాకుబ్‌కు 78 ఓట్లు వచ్చాయి. నందలాల్‌కు 22 ఓట్లు వచ్చాయి. ఇక ఈ నాలుగో సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీలో మళ్ళీ స్పీకర్ పదవికి పోటీ జరిగినప్పుడు హరి సింగ్ గౌర్‌పై సర ఇబ్రహీం రహితూలా ఆ పదవిని దక్కించుకున్నారు. రహింతూలాకు 76 ఓట్లు, గౌర్‌కు 36 ఓట్లు వచ్చాయి. కానీ 1933 మార్చి 7న రహింతూలా ఆరోగ్య సమస్యలవల్ల ఆ పదవికి రాజీనామా చేయగా, 1933 మార్చి 14న జరిగిన ఎన్నికల్లో షన్ముఖం చెట్టి గెలిచి ఆ పదవి చేపట్టారు. ఐదో సెంట్రల్ లెజిస్టేటివ్ అసెంబ్లీకి 1935 జనవరి 24న సర్ అబుర్ రహీం స్పీకర్‌గా గెలిచారు. టిఎకె షేర్వాణీకి 62 ఓట్లు వస్తే రహీంకు 70 ఓట్లు వచ్చాయి. ఈ విధంగా రహీం ఆ పదవిలో పదేళ్ళు కొనసాగారు. ఈ అసెంబ్లీ పదవీకాలాన్ని రెండో ప్రపంచయుద్ధం కారణంగానూ, రాజ్యాంగంలో మార్పులపై ఆలోచనల కారణంగానూ పొడిగించారు. ఇక స్వాతంత్ర్యం రాకముందు ఈ సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి చిట్టచివరిసారిగా ఆరోసారి స్పీకర్ పదవికి 1946 జనవరి 24న జరిగిన పోటీలో కాంగ్రెస్ నాయకుడు విజ.వి.మవలాంకర్ గెలిచారు. ఆయనకు 66 ఓట్లు వస్తే, కోవస్జీ జహంగీర్‌కు 63 ఓట్లు వచ్చాయి. 1950 జనవరి 26వ తేదీన స్వతంత్ర భారతదేశంలో మన రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ అసెంబ్లీకి, నమూనా పార్లమెంటుకూ కూడా మవలాకర్ స్పీకర్‌గానియమితులయ్యారు. తర్వాత రాజ్యసభ, లోక్‌సభలకు ఎన్నికలు జరిగాక 1952 ఏప్రిల్ 17న పార్లమెంటు స్పీకర్ (ప్రొవిజినల్)గా మవలాంకర్ కొనసాగారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండీ లోక్‌సభ స్పీకర్ పదవిని ఏకాభిప్రాయంతోనే ఎన్నుకుంటున్నారు. కేవలం ఎం.కె.అయ్యంగార్, జి.ఎస్.ధిల్లాన్, బలరామ్ జాకర్, జి.ఎం.సి.బాయోగిలు మాత్రమే రెండోసారి ఆ పదవులను దక్కించుకున్నారు.

## ఎన్‌కౌంటర్‌లో అయిదుగురు మావోయిస్టులు హతం


### మరో ఇద్దరు అరెస్టు, ఆయుధాలు స్వాధీనం

**చైబస:** జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్ జరిగింది. పశ్చిమ సింఘభం జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఘటనలో ఓ మహిళ సహా నలుగురు మావోయిస్టులు హతమైనట్లు అధికారులు చెప్పారు. సోమవారం ఉదయం 5 గంటలకు గౌ పోలీస్‌స్టేషన్ పరిధిలోని లిపుంగా సమీపంలో ఎన్‌కౌంటర్ జరిగిందన్నారు. నలుగురు మావోయిస్టులను మట్టుబెట్టగా, మరో ఇద్దరిని అరెస్టు చేసినట్లు జార్ఖండ్ పోలీస్ అధికార ప్రతినిధి, ఐజి అమల్ వి ఓంకార్ పిటిఐకి చెప్పారు. గాలింపు చర్యల్లో భాగంగా ఒక ఇన్సాస్ రైఫిల్, రెండు ఎస్ఎల్ఆర్ఎస్, మూడు రైఫిల్స్ (303), ఒక (9 ఎంఎం) పిస్టోల్‌లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ప్రాథమిక వర్గాల మేరకు మృతి చెందిన మావోయిస్టులను గుర్తించామన్నారు. చైబసలోని తల్కోబాద్ నివాసి అయిన జోనల్ కమాండర్ కండె హోన్‌హగగా గుర్తించారు. తని తలపై రివార్డు కూడా ఉంది. ఛత్తీస్‌గఢ్‌లోని జైగుర్ పోలీస్ స్టేషన్ పరిధి నివాసి సబ్ జోనల్ కమాండర్ సింగరాయ్ అలియాస్ మనోజ్‌గా, ఏరియా కమాండర్ సూర్య అలియాస్ ముండా దేవ్‌గంగా, మహిళా కేడర్‌కు చెందిన జుంగా పుర్తి అలియాస్ మర్లాగా గుర్తించినట్లు ఓంకార్ మీడియాకు తెలిపారు. సింగరాయ్ తలపై రూ. 10 లక్షలు, కండేపై రూ. 5 లక్షలు, సూర్యపై రూ. 2 లక్షల రివార్డు ఉన్నట్లు పేర్కొన్నారు. సింగరాయ్, కండేలు ఐఇడి నిపుణులు. కాగా, అరెస్టు అయినట్లు ఇద్దరు మావోయిస్టులను ఏరియా కమాండర్ టైగర్ అలియాస్ పాండు హన్స్‌డా, బత్రి దేవగమ్‌గా గుర్తించామని ఓంకార్ చెప్పారు. ఇదిలా ఉండగా, మావోయిస్టులు సంచరిస్తునారన్న నిఘా వర్గాల సమచారం మేరకు చైబస పోలీస్, కోబ్రా 209, జార్ఖండ్ జాగూర్, సిఆర్‌పిఎఫ్ భద్రతా దళాలు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టాయన్నారు. ఈ నేపథ్యంలో బలగాలకు మావోయిస్టులు తారస పడగా, బలగాలపై నక్సల్స్ కాల్పులు జరిపారని, ఆత్మరక్షణ కోసం బలగాలు కూడా కాల్పులు జరిపారన్నారు. కాల్పులు అనంతరం అక్కడ గాలించగా, నలుగురు మావోయిస్టుల మృతదేహాలు, ఆయుధాలు, తదితర పేలుడు పదార్థాలు లభ్యమయ్యాయన్నారు.

## ఇ యు అధ్యక్షురాలుగా మళ్ళీ ఉర్సులా?

**బ్రస్సెల్స్ :** యూరోపియన్ యూనియన్ కమిషన్ అధ్యక్ష పదవికి రెండోసారి కూడా యూరోపియన్ పీపుల్స్ పార్టీ (ఇపిపి)కి చెందిన పచ్ఛిమితవాది ఉర్సులా వోన్ డెర్ లేయన్ పదవీ బాధ్యతలు చేపట్టే అవకాశాలు ఉన్నాయి. ఈనెల రెండోవారంలో జరిగిన ఎన్నికల్లో విజేతల బృందం బ్రస్సెల్స్‌లో సోమవారంనాడు రాత్రి డిన్నర్ సమావేశంలో పదవుల పంపకాలు చేసుకుంటున్నారు. ఈనెల 27,28 తేదీలలో జరిగే శిఖరాగ్ర సదస్సుకు వారు సమాయత్తం కావాల్సి ఉంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో అతిగొప్ప విజయం సాధించి సంచలనం సృష్టించిన వనితామణి వోన్‌డెర్ లేయన్. అధ్యక్ష పదవితోపాటు కీలకమైన చట్టాలు నిర్దేశించే యూరోపియన్ యూనియన్ పార్లమెంటు స్పీకర్ పదవి, యూరోపియన్ యూనియన్‌కు రాబోయే ఐదేళ్ళ కాలం అధికారం చెలాయించే కౌన్సిల్ అధ్యక్షపదవి, విదేశాంగాధిపతి పదవి, ఇయు పార్లమెంటు అధ్యక్ష పదవి, సభ్యుల నియామకాలు జరుగుతాయి. మొత్తం 27 దేశాలు ఈ యూనియన్‌లో ఉన్నాయి. వీరిలో కనీసం 15 దేశాల మద్దతు వాండెన్ లేయన్‌కు కావాలి.

## మణిపూర్ సమస్యపై అమిత్ షా సమీక్ష



**న్యూఢిల్లీ :** మణిపూర్‌లో ఏడాదికాలంపైగా నెలకున్న అశాంతి, హింస, భద్రతా పరిస్థితులపై కేంద్ర హోంశాఖామంత్రి అమిత్ షా సోమవారంనాడు సమీక్షా సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న సీనియర్, ఉన్నత స్థాయీ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఆదివారంనాడు మణిపూర్ గవర్నర్ అనుసూయా ఉయికే అమిత్ షాతో సమావేశం జరిపారు. ఈశాన్యప్రాంతంలో పరిస్థితులపై ఆమె చర్చించినట్లు భావిస్తున్నారు. 2023 మే 3వ తేదీన మణిపూర్‌లో మైతీ–కుకీ జాతులమధ్య హింసాత్మక ఘర్షణలు ప్రారంభమయ్యాయి. అప్పటినుండీ ఇప్పటివరకూ 220 మంది ఈ హింసాకాండలో మరణించారు. అనేకమంది స్త్రీలపై అత్యాచారాలు, గృహదహనాలు జరిగాయి. మణిపూర్‌లోని పర్వత ప్రాంతాలలో 40 శాతంమంది నాగా, కుకీ గిరిజన జాతులవారే ఉండగా, ఇంఫాల్ లోయ ప్రాంతంలో 53 శాతంమంది మైతీలు ఉన్నారు. ఈనెల 10వ తేదీన ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ నాగపూర్‌లో శిక్షణాతరగతుల్లో మాట్లాడుతూ, ఏడాదికాలంగా మణిపూర్ రాష్ట్రం శాంతి కోసం ఎదురు చూస్తున్నదని, పది సంవత్సరాల క్రితం మణిపూర్‌లో శాంతి ఉండేదనీ, ఇప్పుడు తుపాకీ సంస్కృతి అక్కడ అంతమైపోయిందని తాను భావించాననీ, కానీ ఆకస్మికంగా ఆ రాష్ట్రంలో హింస చెలరేగిందనీ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు ఎన్నికల ఫలితాల నేపథ్యంలో రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి. మణిపూర్‌లో సమస్యకుఅత్యంత ప్రాధాన్యం ఇచ్చి పరిష్కరించాలని ఆయన కోరారు. ఆ రాష్ట్రంలో అశాంతి ఏర్పడింది, సృష్టించారోగానీ మణిపూర్ రాష్ట్రం మాత్రం మంటల్లో తగలబడిపోతోందని, ప్రజలు అనే సమస్యలు ఎదుర్కొంటున్నారనీ ఆయన విమర్శించారు.